నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
శనివారం | 22 జూన్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 203
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం పౌర్ణమి ఉ.6.30, మూల రా.6.40, వర్జ్యం సా.5.03 నుంచి 6.40 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.25 వరకు

# విదేశాల్లోనూ యోగా

## 2015 తర్వాతే ఈ మార్పు వచ్చింది : మోడీ

● ఏటా ప్రతి దేశంలోనూ యోగా దినోత్సవాలు ● శ్రీనగర్‌లోని డాల్ సరస్సు సమీపాన 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ● పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ ● ప్రాముఖ్యతను తెలుసుకున్న అనేక దేశాధినేతలు ● ఫ్రాన్స్‌కు చెందిన 101 ఏళ్ల మహిళా యోగా గురు పద్మశ్రీ ఇచ్చాం ● విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో యోగాపై నేడు అధ్యయనాలు


6లో

విదేశాల్లోనూ యోగా చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. పదేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని గుర్తుచేశారు. 2015లో తొలిసారి యోగా గురించి ప్రస్తావించాక మార్పు మొదలైందని తెలిపారు. యోగా నేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయన్నారు.

# అసెంబ్లీలోకి సీఎం చంద్రబాబు

● సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ● జనగణమన గేయంతో సభ ప్రారంభం ● చంద్రబాబును ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న పవన్ కల్యాణ్ ● ముభావంగా ప్రమాణ స్వీకారం చేసిన వైఎస్ జగన్ ● జగన్ తర్వాత ప్రమాణం చేసిన ఎమ్మెల్యేలు

రాజకీయ నేతలు శపథాలు చేయడం, సవాళ్లు విసరడం సాధారణం. దాన్ని నేరవేర్చుకోకుంటే నవ్వుల పాలవుతారు. అది కొందరికి మాత్రమే సాధ్యమవుతుంది. ఎట్టకేలకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శపథం నెరవేరింది.దాదాపు రెండున్నరేళ్ల తర్వాత శుక్రవారం ఆయన ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. అసెంబ్లీ ప్రధాన ద్వారానికి నమస్కరించి, ప్రత్యేక పూజలు చేశారు.


2లో

## సూచీల వరుస లాభాలకు బ్రేక్



● శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో నష్టాలు ● సెన్సెక్స్ 270 పాయింట్లు పతనం నిఫ్టీ 23,550 మార్క్ కిందకు

వివరాలు-2లో

## ప్రధాని మోడీకి మమత లేఖ



● 3 క్రిమినల్ చట్టాలు వాయిదా వేయాలని వినతి ● జులై 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త చట్టాలు

వివరాలు-6లో

## హజ్ యాత్రలో 98 మంది భారతీయులు మృతి


6లో

● మొత్తం 1000కి పైగా మరణాలు ● 98 మంది భారతీయులు ఉన్నట్లు కేంద్రం వెల్లడి ● సహజ కారణాల వల్లనే మరణాలు ● విదేశాంగ మంత్రిత్వశాఖ వెల్లడి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


6లో

## రూ. 2 లక్షల రుణమాఫీకి కేబినెట్ ఆమోదం

● ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతాం ● రుణమాఫీ కోసం ప్రత్యేక కార్పొరేషన్‌పై చర్చ ● నిధులకు అవసరమైన రుణాలపై మంత్రివర్గంలో చర్చ ● లోక్ సభ ఎన్నికల కోడ్ రావడంతోనే రుణమాఫీకి ఆలస్యం ● సీఎం రేవంత్ రెడ్డి

## నీట్ కౌన్సెలింగ్ వాయిదాకు సుప్రీంకోర్టు నో



● జులై మొదటి వారంలో నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలు ● తాజాగా దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలని ఎన్టీఏకు నోటీసులు ● పెండింగ్ పిటిషన్‌లతో కలిపి జులై 8న విచారిస్తామన్న ధర్మాసనం

# పోచారం జంప్

● కాంగ్రెస్ కండువా కప్పుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి ● బీఆర్ఎస్‌కు షాకిచ్చిన పోచారం.. ఇంటిముందు బాల్క సుమన్ ఆందోళన ● రైతుల కష్టాలు తీరాలనే కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు పోచారం ప్రకటన ● తమ నేతలను భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారన్న హరీశ్ రావు

బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు కుమారుడు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోచారం నివాసానికి వెళ్లారు.


6లో

## అంతా ఇంతే!




మాజీ అనిపించుకోకుండా మంత్రి పదవి దక్కించుకోవడానికేమో?

# ఈపురిపాలెంలో దారుణం

● యువతిపై అత్యాచారం, ఆపై హత్య ● సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ● సంఘటన స్థలాన్ని పరిశీలించిన హోమ్ మినిస్టర్, ఎస్పీ, జిల్లా కలెక్టర్ ● బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ● రంగంలో ఐదు ప్రత్యేక బృందాలు

చీరాల మండలం ఈపురుపాలెం యువతి దారుణ హత్య కేసుపై రాష్ట్ర ప్రభుత్వం కదిలింది. బాధితులను పరామర్శించాలని సీఎం చంద్రబాబు ఆదేశించిన కొన్ని గంటల వ్యవధిలోనే హోంమంత్రి వంగలపూడి అనిత నేర స్థలికి చేరుకున్నారు. అప్పటికే జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సైతం ఘటన స్థలికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించారు.


6లో

## జమ్మూకశ్మీర్ సహా 3 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

● ఆగస్టు 20 నాటికి ఓటర్ల సవరణ ప్రక్రియ పూర్తి ● తుది జాబితాను ప్రకటించాలని ఈసీ నిర్ణయం ● ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులతో ఈసీ త్వరలో సమావేశం

జమ్మూకాశ్మీర్‌తోపాటు మరో మూడు రాష్ట్రాలు.. ఝూర్ఖండ్, హరియాణా, మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది.

## అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవం



● ఏపీలో కొలువుదీరిన కూటమి ప్రభుత్వం ● స్పీకర్ పదవికి ఒకే నామినేషన్ ● రేపు స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టనున్న అయ్యన్నపాత్రుడు!

వివరాలు-3లో



## బీసీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సవిత

విజయవాడ : విజయవాడలోని బీసీ సంక్షేమ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత. హాస్టల్‌లోని సదుపాయాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు మంత్రి ఆకస్మికంగా హాస్టల్‌కు వచ్చారు. స్టోర్ రూమ్, విద్యార్థుల వసతి గదులను మంత్రి పరిశీలించారు. వంట ఒకచోట, భోజనం మరో చోట ఏర్పాటు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వంట సరుకులు, కూరగాయలు నాసిరకంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహారం నాణ్యత సరిగా లేకపోవడం, డైనింగ్ హాల్లో సదుపాయాల లేమీపై సిబ్బందిని నిలదీశారు. డైనింగ్ టేబుల్, కుర్చీలు, వసతి గదుల్లో ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల వినతిని స్వీకరించారు. టీడీపీ బీసీ సెల్, సాధికార సమితి నేతలతో కలిసి మంత్రి ఆకస్మికంగా హాస్టల్‌ను పరిశీలించారు. రోజు ఒకేరకమైన మెనూ ఏర్పాటుపై విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో మళ్లీ విద్యార్థుల నుంచి ఫిర్యాదు వస్తే ఉపేక్షించమని మంత్రి హెచ్చరించారు. ఏ క్షణం ఎలాంటి సహాయం కావాలన్నా కాల్ చేయొచ్చని మంత్రి తన పర్సనల్ నెంబర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హాస్టల్ పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. తినే ఆహారం కూడా బాగోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్ పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. అన్ని బీసీ హాస్టల్స్ కి మరమ్మతులు చేస్తామని.. పిల్లలందరికీ మంచి సదుపాయాలు అందజేస్తామని మంత్రి తెలిపారు.

## శపథం నెరవేరిన వేళ సగర్వంగా

# అసెంబ్లీలోకి సీఎం చంద్రబాబు

అమరావతి : రాజకీయ నేతలు శపథాలు చేయడం, సవాళ్లు విసరడం సాధారణం. దాన్ని నేరవేర్చకోకుంటే నవ్వుల పాలవుతారు. అది కొందరికి మాత్రమే సాధ్యమవుతుంది. ఎట్టకేలకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శపథం నెరవేరింది. దాదావు రెండున్నరేళ్ల తర్వాత శుక్రవారం ఆయన ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. అసెంబ్లీ ప్రధాన ద్వారానికి నమస్కరించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లోపలికి వెళ్లారు. రెండున్నరేళ్ల కిందటి ఫ్లాష్‌బ్యాక్ లోకి వెళ్తే.. సరిగ్గా 2021 ఏడాది నవంబర్ 19న అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు, సభలో జరిగిన పరిస్థితుల నేపథ్యంలో ఓ శపథం చేశారు. కౌరవసభను గౌరవ సభగా మార్చిన తర్వాతే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశారు. అక్షరాలా దాన్ని ఆయన నిజం చేస్తూ అసెంబ్లీలో అడుగుపెట్టారు.
అంతకుముందు వెంకటపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీకి వెళ్లారు. టీడీపీ ఎమ్మెల్యేలంతా పసువు చొక్కాల రావడంతో అసెంబ్లీ అంతా పసువుమయంగా మారింది.
అసెంబ్లీ సమావేశాలకు ముందు వైసీపీ అభ్యర్థనను అధికార టీడీపీ ఓకే చేసింది. తొలుత సీఎం చంద్రబాబు, మంత్రులు ప్రమాణ స్వీకారం తర్వాత జగన్‌కు ఛాన్స్ ఇవ్వాలని కోరింది. అంతేకాదు జగన్ కారును లోపలికి అనుమతించాలంటూ వైసీపీ నుంచి వచ్చిన అభ్యర్థనను సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఇదే విషయాన్ని శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యవుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కూడా ఓకే చెప్పడంతో ఈ రోజు మాత్రమే జగన్ కారు అసెంబ్లీ లోపలికి అనుమతించారు.

### తొలి రోజు ఏపీ అసెంబ్లీలో చంద్రబాబు ఇలా

తొలి రోజు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు సీఎం చంద్రబాబు తన నివాసం నుంచి వస్తున్న క్రమంలో దారి పొడవునా ప్రజలకు అభివాదం చేశారు. ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన సీఎం చంద్రబాబు వెంకటపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సీఎం చంద్రబాబు రెండున్నరేళ్ల తర్వాత ఏపీ అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. కౌరవ సభను గౌరవ సభగా మార్చాకే సభలో అడుగు పెడతానని 2021లో ఆయన శపథం చేశారు. తొలుత అసెంబ్లీ మెట్ల వద్ద ప్రణమిల్లారు. అసెంబ్లీ ద్వారం వద్ద కొబ్బరి కాయ కొట్టి లోపలికి అడుగుపెట్టారు.

అసెంబ్లీలోకి అడుగుపెట్టిన సీఎం చంద్రబాబుకు వేద పండితులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.

సీఎం చంద్రబాబుకు శాసనసభాపక్ష నేత కార్యాలయంలో పండితులు వేద ఆశీర్వచనం అందించారు.


సభలో నవ్వుతూ అడుగుపెట్టిన సీఎం సభ్యులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా గౌరవ సభకు స్వాగతం అంటూ సభ్యులు నినాదాలు చేశారు.

అనంతరం ఎమ్మెల్యేగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి ప్రమాణం చేయించారు.

ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సీఎం చంద్రబాబు ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరిని ఆత్మీయంగా పలకరించారు.

సీఎం చంద్రబాబు సభలో అడుగుపెట్టిన సమయంలో 'నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గౌరవ సభకు స్వాగతం అంటూ నినాదాలు చేశారు.

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణం చేయించారు. అనంతరం సభ శనివారానికి వాయిదా పడింది.



# నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది

● మరోసారి సభలో నేతలంతా అదే నినాదం ● టీడీపీ భావోద్వేగ నినాదం వైరల్
● ప్రజలకు భువనేశ్వరి ప్రణామం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా సభలో అడుగుపెట్టారు. దీంతో టీడీపీ ేతలు నిజం గెలిచింది... ప్రజాస్వామ్యం నిలిచిందని నినాదాలు అందుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబును అప్పటి అధికార పార్టీ వైసీపీ తీవ్రంగా దూషించిది. అనేకరకాలుగా అవమానలు పాల్జేసింది. కేసులు పెట్టి జైల్లో కూడా వేసింది. అందుకే వాటిని గుర్తు చేసుకుంటున్న టీడీపీ శ్రేణులు నిజం గెలిచింది-ప్రజాస్వామ్యం నిలించిందని ఎలుగెత్తుతున్నారు. టీడీపీ సభ్యులంతా సభలోకి ఈ నినాదంతో ప్లకార్డులు పట్టుకొని వచ్చి నిజం గెలిచింది-ప్రజాస్వామ్యం నిలిచిందని నినాదాలతోపాటు గౌరవ సభకు స్వాగతమంటూ చంద్రబాబును చిరునవ్వులతో ఆహ్వానించారు. నారా భువనేశ్వరి కూడా తన ట్విట్టర్‌లో నిజం గెలిచిందనే నినాతో పోస్టు పెట్టారు. కౌరవ సభ నుంచి బయటకు వెళ్లిపోయిన చంద్రబాబు నేడు గౌరవ సభకు వచ్చారని భువనేశ్వరి తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను కూడా ఆమె సోషల్ మీడియాలో పోస్టు చేశారు.
2021 నవంబరు 19న తన నిండు సభలో చంద్రబాబును వైసీపీ సభ్యులు ఘోరంగా అవమానించారు. అప్పటి వరకు అన్నింటినీ తట్టుకున్న చంద్రబాబు తన ఫ్యామిలీపై నిందలు వేయడంతో సభకు నమస్కారం పెట్టి ఇది గౌరవ సభ కాదని కౌరవ సభమాదిరి తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై తాను ముఖ్యమంత్రిగానే సభలో అడుగు పెడతాని శపథం చేసి సభ నుంచి వచ్చేశారు. మీడియా సమావేశం పెట్టి తనకు ఇంతంటి అవమానం జరిగిందని వివరిస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. తర్వాత కొన్ని రోజులకు చంద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టు చేసి జైల్లో వేశారు. అప్పటి వరకు రాజకీయ వేదికలపై కనిపించని భువనేశ్వరి తొలిసారిగా నిజం గెలవాలి పేరుతో యాత్ర చేపట్టారు. చంద్రబాబును అరెస్టు చేసిన తర్వాత ఆ విషయాన్ని చూసి తట్టుకోలేక చనిపోయిన వారి ఫ్యామిలీలను పరామర్శించారు. చంద్రబాబు తప్పు చేయలేదని ప్రజల కోసమే ఆయన ఎప్పుడూ ఆలోచిస్తారని చెప్పుకుంటూ వచ్చారు.
కచ్చితంగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రజలకు మేలు చేస్తారని భువనేశ్వరి నమ్మారు. ఆదే విషయాన్ని పరామర్శలో ప్రజలకు చెప్పారు. అన్నట్టుగానే చంద్రబాబు అఖండమైన మెజార్టీతో విజయం సాధించారు. తనను ఘోరంగా అవమానించిన వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే వచ్చాయి. ఆ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. అప్పట్లో చంద్రబాబును సూటిపోటి మాటలతో అవమానించిన నేతలు ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవలేదు. బూతులు తిట్టే నేతలు ఇంటిబాటపట్టారు. వారందర్నీ ప్రజలు ఓటుతో ఓడించారు. వాటన్నింటినీ గుర్తు చేసుకున్న టీడీపీ సభ్యులు, భువనేశ్వరి నిజం గెలిచింది- ప్రజాస్వామ్యం నిలిచిందని గట్టిగా భావోద్వేగంతో నినదిస్తున్నారు.

# ఈపురిపాలెంలో దారుణం

● యువతిపై అత్యాచారం, ఆపై హత్య ● సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ● సంఘటన స్థలాన్ని పరిశీలించిన హోమ్ మినిస్టర్, ఎస్పీ, జిల్లా కలెక్టర్ ● బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ● గంజాయి మూకలా ? లేక..మరే ఏదైనా కారణమా అనే కోణంలో ధర్యాప్తు ● రంగంలో ఐదు ప్రత్యేక బృందాలు



అమరావతి : చీరాల మండలం ఈవురుపాలెం యువతి దారుణ హత్య కేసుపై రాష్ట్ర ప్రభుత్వం కదిలింది. బాధితులను పరామర్శించాలని సీఎం చంద్రబాబు ఆదేశించిన కొన్ని గంటల వ్యవధిలోనే హోంమంత్రి వంగలపూడి అనిత నేర స్థలికి చేరుకున్నారు. అప్పటికే జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సైతం ఘటన స్థలికి వెళ్లి పరిస్థితిని పర్యవేక్షించారు. హంతకులను పట్టుకునేందుకు ఐదు బృాఎందాలను నియమించారు. సుచరిత అత్యాచార, హత్య కేసును సవాలుగా తీసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. శుక్రవారం ఉదయం బాపట్ల జిల్లా చీరాల మండలం ఈవురుపాలెం గ్రామంలోని సీతారాంపురం రైల్వే ట్రాక్ సమీపంలో యువతి మృాఎతదేహాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. సాక్షులతో మాట్లాడారు. నేరం జరిగిన తీరును తెలుసుకున్నారు. కేసు దర్యాప్తు విషయంలో పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. అందిన వివరాల మేరకు.. చీరాల మండలం ఈవిరిపాలెం గ్రామం సీతారామ పేట కు చెందిన వెంకటేశ్వర్లు కామాక్షి దంపతుల కుమార్తె పెద్ద కూతురు (21) అవివాహిత శుక్రవారం ఉదయం సుమారు 5:30 నుంచి 5:45 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె కుటుంబ సభ్యులు గాలించగా రైల్వే ట్రాక్ సమీపంలో ఆమె మృాఎతదేహాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యాచారం చేసి అనంతరం ఆమెను హత్య చేసినట్లుగా ఘటన స్థలికి వెళ్లిన పోలీసు అధికారులు నిర్ధారించారు. కేసు నమోదు చేశారు. నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీం సహాయంతో మహిళ చెప్పులు, బహిర్భూమికి వెళ్ళడానికి తీసుకు వచ్చిన వాటర్ బాటిల్, మృా ఎతురాలి బట్టలు సీజ్ చేశారు. ఈ కేసును సవాలుగా తీసుకొని పోలీసులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు. ఐదు ప్రత్యేక పోలీసు బృాఎందాలను రంగంలోకి దించారు. అనుమానితులను విచారించి త్వరలోనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.

# బీజేపీతో టచ్‌లో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి

● ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కీలక వ్యాఖ్యలు ● తండ్రిని కూడా బీజేపీలో చేరాలని ఒత్తిడి చేస్తున్న మిథున్ రెడ్డి ● పెద్దిరెడ్డి కక్ష సాధింపులపై టీడీపీ తీవ్ర ఆగ్రహం ● ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలపై స్పందించని పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి



అమరావతి : బీజేపీలో చేరేందుకు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మీడియాకు చెప్పారు. ఇప్పటికే మిథున్ రెడ్డి బీజేపీ అగ్ర నాయకత్వంతో టచ్ లోకి వెళ్లారని ప్రకటించారు. వైసీపీ ఖాళీ కావడం ఖాయంగా కన్పిస్తోందని స్వయంగా మిథున్ రెడ్డి కూడా బీజేపీ నాయకత్వంతో మాట్లాడుతున్నారని తెలిపారు. బీజేపీ ఒప్పుకుంటే అవినాష్ రెడ్డి మినహా వైసీపీ ఎంపీలంతా పార్టీ మారడానికి రెడీగా ఉన్నారన్నారు. కానీ వైసీపీ ఎంపీలు అవసరం లేదని బీజేపీ పెద్దలు చెబుతున్నాని అయినప్పటికీ తాము చేరుతామని మిథున్ రెడ్డి ఇంకా లాబీయింగ్ నడువుతున్నారని ఆదినారాయణ రెడ్డి చెబుతున్నారు. తనతో పాటు బీజేపీలో చేరాల్సిందిగా తన తండ్రి పెద్దిరెడ్డి మీద కూడా మిథున్ ఒత్తిడి తెస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ వెల్లడించారు. గత ఐదేళ్ల కాలంలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని సీఎం చంద్రబాబును కోరామన్నారు. మద్యం, ఇసుక మాఫియాల మీదే కాకుండా చాలా శాఖల్లో అవినీతి భారీ ఎత్తున జరిగిందని ఆరోపణలు చేశారు. విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు, పీపీఏల్లో భారీ కుంభకోణాలు జరిగాయని.. జగన్ పై చర్యలు తీసుకోవాలని ఆదినారాయణ రెడ్డి కోరుతున్నారు.
వైసీపీ గెలిచిది నాలుగు ఎంపీ స్థానాలు మాత్రమే. అందులో రాజంపేట , తిరుపతి , అరకు, కడప స్థానాలు ఉన్నాయి. రాజంపేట, తిరుపతి స్థానాలను పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి బలంతో గెలిపించుకున్నారు. పెద్దిరెడ్డి కుటుంబం నుంచి పోటీ చేసిన ముగ్గురూ విజయం సాధించారు. కానీ పెద్దిరెడ్డి టీడీపీని టార్గెట్ చేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టారు. చంద్రబాబుపై రాళ్ల దాడి వెనకు ఆయన ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి.

## సూచీల వరుస లాభాలకు బ్రేక్



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుస లాభాల జోరుకు అడ్డుకట్ట పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నప్పటికీ దేశీయంగా కొనుగోళ్ల అండతో శుక్రవారం ఉదయం సూచీలు ఉత్సాహంగానే ప్రారంభమయ్యాయి. అయితే.. ఆ జోరు ఎంతోసేపు నిలవలేదు. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. ఫలితంగా ఆరంభ లాభాలు ఆవిరై ఈ వారాంతాన్ని మార్కెట్లు నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్ 270 పాయింట్లు పతనమవ్వగా.. నిఫ్టీ () 23,550 మార్క్ కిందకు పడిపోయింది. ఈ ఉదయం 77,729 వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ () ఆరంభంలో 77,800 మార్క్‌ను దాటి ట్రేడ్ అయ్యింది. మధ్యాహ్నం తర్వాత దిగ్గజ రంగ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడంతో నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 76,802 పాయింట్ల ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకిన సూచీ చివరకు 269.03 పాయింట్లు కోల్పోయి 77,209.90 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 23,398–23,667 పాయింట్ల మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 65.90 పాయింట్లు దిగజారి 23,501.10 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 10 పైసలు బలపడి 83.54 వద్ద ముగిసింది. ఐటీ, లోహ, మీడియా, టెలికాం షేర్లు 0.5–1 శాతం మేర పెరిగాయి. ఆటో, ఎఫ్ఎంసీజీ, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, రియల్టీ షేర్లు ఒక శాతం మేర కుంగాయి. నిఫ్టీలో భారతీ ఎయిర్‌టెల్, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ, అదానీ పోర్ట్స్, హిందాల్కో, ఇన్ఫోసిస్ షేర్లు రాణించగా.. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అల్ట్రాటెక్ సిమెంట్, భారత్ పెట్రోలియం, టాటా మెటార్రస్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ షేర్లు నష్టపోయాయి.

## జగన్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి
## సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫైర్



విజయవాడ: వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు సింగిల్ డిజిట్ వస్తుందని వైకాపా నేతల సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. గడిచిన ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని దోపిడీ చేశారని, దీన్ని సహించలేక ప్రజలు తగిన తీర్పు ఇచ్చారన్నారు. జగన్ చేసిన అరాచక పాలనకు ఫలితాన్ని త్వరలో అనుభవించి తీరుతారన్నారు. అక్రమాస్తుల కేసు విచారణలో కోర్టు మెట్లెక్కేందుకు ఆయన సిద్ధంగా ఉండాలన్నారు. లిక్కర్‌లోనే రూ.లక్షల కోట్లు దోపిడీ చేశారని, ల్యాండ్, మైనింగ్ మాఫియాతో వేల కోట్లు అక్రమంగా దోచుకున్నారని ధ్వజమెత్తారు. సర్వేపల్లిలోనే దాదాపు వెయ్యి ఎకరాల భూమి కాజేశారన్నారు. రాష్ట్రాన్ని ప్రైవేటు ఎస్టేట్‌లా మార్చుకోవాలని చూశారని, దీనికోసం గడిచిన ఐదేళ్లలో జగన్ రాష్ట్రానికి చాలా నష్టం చేశారని సోమిరెడ్డి అన్నారు. దుర్మార్గాలు చేసిన వారిని ఎన్నికల్లో ప్రజలు సంహరించారని చెప్పారు. జగన్ వైఫల్యం వల్లే అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్‌కు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రజలు తమకు అవకాశం ఇచ్చారని బాధ్యతగా పాలిస్తామన్నారు.


## సీజనల్ వ్యాధుల కట్టడిపై
## డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

● ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు
● సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎంత మేర నిధులు తరలించారని ఆరా ● పవన్ కల్యాణ్ ప్రశ్నలతో అధికారులు ఉక్కిరిబిక్కిరి



అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల కట్టడిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ఈ సమావేశానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృాఎష్ణబాబు తదితరులు హాజరయ్యారు. 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వ్యవహారంపై అధికారులను పవన్ నిలదీశారు. స్థానిక సంస్థలకు నిధులు ఎందుకు ఇవ్వలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఆ నిధులను సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎంత మేర మళ్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విజయవాడలో డయేరియా కేసులు ఉత్పన్నం కావడానికి తాగునీటి సరఫరాలో లోపాలే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. మలేరియా సహా వివిధ రకాల అంటువ్యాధుల నివారణ, నీటి ద్వారా సంక్రమిత వ్యాధుల నియంత్రణ, సంసిద్ధతపై మంత్రులు, అధికారులతో చర్చించారు.

## రుషికొండ ప్యాలెస్ అమ్మితే కొంటా



విశాఖపట్నం : రుషికొండ ప్యాలెస్.. ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా ఉన్న అంశం. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విలేకర్లతో కలిసి ఈ ప్యాలెస్‌లోకి వెళ్లడం, ప్యాలెస్ లోపలి దృాఎశ్యాలు బయటకు రావటంతో.. ఈ పేరు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. అలాగే ఈ వీడియోలు నెట్టింట వైరల్ కావటంతో రుషికొండ భవనాలు జాతీయ స్థాయిలోనూ చర్చనీయాంశమయ్యాయి. అయితే రుషికొండ భవనాలను కొనేందుకు ఓ కీలక వ్యక్తి ముందుకొచ్చారు. మనీలాండరింగ్ కేసుల్లో జైలులో ఉన్న సుకేష్ చంద్రశేఖర్.. రుషికొండ భవనాలను కొనేందుకు ఆసక్తిని చూపారు. ఇందుకోసం ఏపీ ప్రభుత్వానికి లేఖరాసినట్లు తెలుస్తోంది. రుషికొండ భవనాలను రూ.500 కోట్లు ఖర్చు చేసి నిర్మించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ ధర కంటే 20 శాతం ఎక్కువ చెల్లిస్తానని సుకేష్ చంద్రశేఖర్ ఆఫర్ చేసినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సుకేష్ చంద్రశేఖర్ మనీలాండరింగ్, మోసం కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం ఢిల్లీలోని మండోలి జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. రుషికొండ భవనాలను కొనేందుకు లేదా లీజుకు తీసుకునేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు లేఖరాసినట్లు తెలిసింది. తన లాయర్ ద్వారా ఈ లేఖను పంపినట్లు సమాచారం. అయితే రుషికొండ ప్రాపర్టీని అమ్మేందుకు లేదా లీజుకు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటే తన అభ్యర్థనను పరిశీలించారని సుకేష్ అందులో కోరారు. మార్కెట్ ధర కంటే 20 శాతం ఎక్కువే చెల్లిస్తానని ఆఫర్ చేసినట్లు సమాచారం. అలాగే ఈ లేఖను లెటర్ ఆఫ్ ఇంటెంట్‌గా పరిగణించాలని సుకేష్ చంద్రశేఖర్ కోరినట్లు తెలిసింది. రుషికొండ భపనాలపై తన ఆసక్తికి కారణం.. వైజాగ్‌లో తన కుటుంబానికి ఉన్న మూలాలేనని సుకేష్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. తన చిన్నతనంలో సెలవుల్లో అమ్మమ్మ అక్కడికి తీసుకెళ్లినప్పుడు ఆ ప్రాంతంలో ఆడుకునేవాడినని లేఖలో రాసుకొచ్చారు. ఒకవేళ తన అభ్యర్థనకు అంగీకరిస్తే నగదు చెల్లింపులు వందశాతం లీగల్‌గా చెల్లిస్తానని పేర్కొన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న పరిస్థితుల్లో అప్పటి సీఎం వైఎస్ జగన్ రూ.500 కోట్లు ఖర్చుచేసి రుషికొండపై భవనాలను నిర్మించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శిస్తున్నారు.

సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెంది మానవజాతి మనుగడ కొత్త పుంతలు తొక్కుతున్న నేటి ఆధునాతన టెక్నాలజీ యుగం లో సైతం ఫ్యాక్షనిజం, నక్సలిజం అనే రెండు విష బీజాలు మానవజాతి ఉనికిని కొంతమేర ప్రశ్నార్థకం చేస్తుండటం అత్యంత దురదృష్టకరం. గత అనేక సంవత్సరాలుగా మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఫ్యాక్షనిజం, నక్సలిజం ను ఎందుకనో పూర్తి స్థాయిలో అణిచివేయలేకపోతున్నారు. ముఖ్యంగా ఈ రెండు సమాజం లో తిష్ట వేసుకొని ఉండటానికి, వ్రేళ్లనుకోని పోవడానికి ప్రధాన కారణాలు అధిపత్య, పెత్తందారీ ధోరణి, ద్వేషం, పేదరికం, మానవత్వం లోపించడం, డబ్బు పై వ్యామోహం, రాజకీయంగా, వ్యక్తిగతంగా ఇతరులపై పై చేయి సాధించేందుకు ఎత్తుగడలు, కుట్రలు, కుతంత్రాలు ఇలా అనేక మూలకారణాలు వెరసి ఈ రెండు పెడ ధోరణులు ఈ సమాజం లో ఒక ఊడలమర్రి లా విస్తరించడానికి కారణభూతమయ్యాయి. అంతేగాకుండా ఈ రెండు

## ఫ్యాక్షనిజం, నక్సలిజం హింసను ప్రేరేపించే ధోరణులే!

అనాగరిక ధోరణిలను, పంథాను మానవాళి తమ జీవితంలో ఒక భాగం చేసుకోవడం మూలాన పలు హింసాత్మక ఘటనలు ఈ సమాజం లో తరచుగా చోటు చేసుకుంటూ ప్రతి ఏడాది దేశవ్యాప్తంగా వందలాది మంది వీటి రక్కసికి బలై తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు, అనేక మంది విగతజీవులుగా, అంగవైకల్యం బారినపడి తమ జీవితాలను కడు దుర్భరం చేసుకుంటున్నారు. ఈ వాస్తవ ఘటనలు నిత్యం మన కళ్ళ ముందు కదలాడుతున్న మన ప్రజానీకంలో మార్పు కానరావడం లేదు. ఏదో ఒక సందర్భం లో ఈ రెండు వక్ర మార్గాలలో ఏదో ఒక దానిలో మన ప్రజానీకం అవివేకంతో తల దూర్చి తమ ప్రాణాల మీదకు కొని తెచ్చుకుంటున్నారు, తమ అమూల్యమైన జీవితాలను అధోగతిపాలు చేసుకుంటున్నారు. అంతేగాకుండా ముఖ్యంగా ఈ ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయంలో ప్రజలంతా ఎంతో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొని తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకునే అధికారం వారికి వుంది. అయితే కొంతమంది మానవత్వం లోపించిన రాజకీయనాయకుల దౌర్జన్య వ్యవహారశైలి మూలాన ఆ స్వేచ్ఛ కూడా ప్రజలు కోల్పోతూ కొన్ని ప్రాంతాలలో పోలింగ్ బూత్ లకు వెళ్లాలంటేనే భయభ్రాంతులకు గురిఅయ్యి అప్పనంగా తమ ఓట్లను వాళ్లకు అప్పజెప్పుతున్నారు. ఎలక్షన్ కమీషనర్ వారు ఇలా జరుగకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న కొంతమంది రాజకీయ గూండాల ఆగడాల మూలాన రిగ్గింగ్ అనే పైశాచిక ప్రవృత్తి ఈ సమాజంలో కొన్ని ప్రాంతాలలో ఇప్పటికి కొనసాగుతుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక సిగ్గుచేటైన విషయం. ఒక వేళ వారిని దిక్కరించి వెళ్లే సాహసం ప్రజలు గాని, ప్రభుత్వ అధికారులు కాని చేయలేకపోతున్నారు. మరో వైపు నక్సల్స్ ప్రాబల్యం ఎక్కువగా వున్న ప్రాంతాలలో ప్రజలకు మేము మంచి చేస్తాం, వారిని ఉద్ధరిస్తాము అని చెప్పుకునే మావోయిస్టు అన్నలు సైతం కొన్ని ప్రాంతాలను తమ గుప్పిట్లో ఉంచుకొని అయా ప్రాంత ప్రజలను శాసిస్తూ స్వేచ్ఛగా జీవించాల్సిన ప్రజల హక్కులను కాలరాస్తున్నారు. ఇటు పోలీసులు, అటు నక్సల్స్ మధ్య నిత్యం జరిగే పోరులను భరించలేక అయా ప్రాంతాలలోని తమకు జన్మ నిచ్చిన ఊరును సైతం వదిలిపెట్టి బ్రతుకు జీవుడా అంటూ వీరిరువురి దాటికి తట్టుకోలేక ఎక్కడో సుదూర ప్రాంతాలకు తరలివెళుతు న్నారు. మరికొంత మంది ప్రజలు చేసేదేమిలేక తమ స్వంత ప్రాంతాన్ని వదలిపెట్టడం ఇష్టం లేక అక్కడే వుంటూ నిత్యం తుపాకుల మ్రోతలా మధ్య భయం గుప్పిట్లో కాలం గడపడం ఒక అలవాటుగా చేసుకున్నారు. ఏదిఏమైనా దేశ వ్యాప్తంగా చట్టాలు ఎంతో బలపడినప్పటికి, న్యాయస్థానాలు ప్రజలు స్వేచ్ఛగా జీవించేందుకు అన్ని హక్కులు కల్పించేలా అనేక స్ఫూర్తిదాయకమైన చర్యలు తీసుకుంటున్నప్పటికి ఫ్యాక్షనిజం, నక్సలిజం పేర జరిగే అనేక ఆనారోగ్య, దౌర్జన్య కార్యకలాపాల నుంచి ప్రజలను పూర్తి స్థాయిలో అటు ప్రభుత్వాలు గాని, ఇటు న్యాయవ్యవస్థ వారు గాని విముక్తులు గావించలేకపోతున్నారు అనేది ఎవరు కాదనలేని చేదు నిజం. ఏమైనా మానవజాతి మనుగడను కొంతమేర ప్రశ్నార్ధకం చేస్తున్న, అశాంతిపాలు చేస్తున్న ఫ్యాక్షనిజం, నక్సలిజం అనే ఈ రెండూ వికృాఎత దోరణులు మానవ జాతికి పట్టిన రెండు పెనుభూతాలు, శాపాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కాబట్టి ప్రభుత్వాలు, పోలీసు, న్యాయ శాఖ వారు గట్టి చర్యలు తీసుకోని ఈ రెండూ పైశాచిక కార్యకలాపాలను క్రుక్కటి వ్రేళ్ళతో సహా పేకలించి ప్రజలంతా వారి మానాన వారు సుఖ, సంతోషాలతో జీవించే వాతావరణం కల్పించాలి. ఏమైనా మానవత్వం వికసించాలి, పశుత్వం, దౌర్జన్యం, దోపిడి వాతావరణం నశించాలి. జయహో భారత్!మేరా భారత్ మహాన్!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# జనం సొమ్ముతో జగన్ జల్సాలు!

- గద్దె నెక్కిన రోజు నుంచి ప్రకృతి వనరుల విధ్వంసం
- వ్యక్తి గత ప్రయోజనాల కోసం వందల కోట్ల అడ్డగోలు ఖర్చు
- అటవీ,పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు
- ఇంటీరియర్,ఫర్నిచర్,మౌలిక సదుపాయాల కోసమే రూ150కోట్లు ఖర్చు
- హైకోర్టు,సుప్రీంకోర్టులు ఇచ్చిన విస్పష్ట ఆదేశాలకు దిక్కులేదు

నీరుకొండ ప్రసాద్
9849625610

ఆంధ్రప్రదేశ్ ను తన సొంత జాగీరుగా మార్చుకొని జనం సొమ్ముతో విశాఖ లోని రుషికొండ పై మాజీ సియం జగన్ రెడ్డి నిర్మించు కొన్న అత్యంత విలాసవంతంగా నిర్మించుకున్నభవనాల పై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. మూర్ఖుడు,నియంత గద్దె నెక్కి ప్రకృాఎతి వనరుల విధ్వంసం,ప్రజాధనం ఎలా దుర్వినియోగం చేశారో చెప్పడానికి జగన్ రెడ్డే ఉదాహరణ. తన వ్యక్తి గత ప్రయోజనాల కోసం వందల కోట్ల ప్రజాధనాన్ని జగన్ అడ్డగోలుగా ఖర్చుచేశారు. రుషికొండ పై పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ జగన్ రెడ్డి సాగించిన అరాచకం వర్ణించలేనిది.విశాఖలో రుషికొండ పర్యాటకులకు అత్యంత ఆకర్షణీయమైన ప్రాంతం. రుషి కొండ మీద టూరిజం డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో హరితాహిల్ రిసార్టు పేరుతొ ఆధునిక భవనాలు ఉండేవి. పచ్చని ప్రకృాఎతి నిలయాలుగా ఉన్న ఈ రిసార్టులు దేశ, విదేశాల నుంచి వచ్చిన పర్యాటకులకు ఎంతో ఆహ్లాదాన్ని అందించేవి. జగన్ రెడ్డి ఈ పచ్చని కొండలను తవ్విపారేసి పర్యావరణ విధ్వంసం చేసి, ఏటా రూ 15 కోట్ల వరకు ఆదాయం వచ్చే భవనాలను నిలువునా కూల్చేసి జగన్ రెడ్డి జల్సా భవనాలు కట్టుకున్నారు.ప్రభుత్వ ప్రాజెక్టు పేరుతొ జగన్ ప్రభుత్వం ఇష్టా రాజ్యంగా వ్యవహరించింది. అటవీ,పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధనలకు విరుద్ధంగా రుషికొండ పై 9.88 ఎకరాల్లో 13,140 చదరవు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలు చేసి విజయనగర,కళింగ,వేంగి,గజపతి బ్లాకుల్లో ఏడు భవనాలు నిర్మించారు. ఇందులో విజయనగర బ్లాక్ -1-2-3 పేరుతొ అత్యంత ఖరీదు అయిన విల్లాలు నిర్మించి మూడు విలాసవంతమైన భవనాలను తన కుటుంబానికి కట్టించుకొన్నారు. ఈ భవనాల నిర్మాణాలు పూర్తి సెంట్రల్ ఏసి కలిగి పూర్తి గ్రానైటెడ్ ఫినిషింగ్తో అత్యాధునిక ఎలక్ట్రిక్ టెక్నాలజీ, భారీ స్క్రీన్లు, విలాసవంతమైన బెడ్రూంలు, బాత్రూంలు కలిగి ఉన్నాయి.ఈ ప్రాజెక్టు కు మొత్తం రూ 450 కోట్లు ఖర్చు చేశారు. ఇంటీరియర్,ఫర్నిచర్,మౌలిక సదుపాయాల కోసమే రూ150కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. లోపల వినియోగించిన ప్రతి వస్తువు విదేశాల నుంచే తెప్పించారు. జగన్ బెడ్ రూమ్,మరుగు దొడ్డి లోని వస్తువులను కూడా లక్షల రూపాయలు ఖర్చు చేసి విదేశాల్లో కొనుగోలు చేసి తెప్పించారు.

వేల ఏళ్ల నాటి రుషి కొండ ప్రాశ స్త్యం ఎనలేనిది.దాన్ని నుగ్గు,నుగ్గు చేసేలా జగన్ కనుసన్న ల్లో సాగిన పర్యావరణ విధ్వంసం పై హైకోర్టు,సుప్రీంకోర్టులు ఇచ్చిన విస్పష్ట ఆదేశాలకు దిక్కులేదు. ఉత్తరాంధ్రను ఉద్దరించడానికి విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించామని ఊదర గొట్టిన జగన్ ప్రభుత్వం రుషికొండనే కాదు,పర్యావరణానికి అత్యంత కీలక మైన తూర్పు కనుమలన్నీ తవ్వేసింది. తీరప్రాంత క్రమబద్దీ కరణ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి రుషి కొండ చుట్టూ వెలసిన జగన్ బందుగణం స్థిరాస్తి వెంచర్ల విలువ పెంచడమే లక్ష్యగా ప్రజాధనంతో పర్యావరణానికి తూట్లు పొడిచిన ఈ భారీ కుట్రకు కర్త,కర్మ,క్రియ అన్నీ జగన్ రెడ్డే అని చెప్పాలి. పర్యావరణ వినాశనానికి,వందల కోట్ల ప్రజాధనం నష్టానికి జవాబుదారీ మాజీ సియం జగన్ రెడ్డే. కోర్టుల కళ్ళకు గంతలు కట్టి రూ 500 కోట్లు ఖర్చుపెట్టి సీఎం క్యావు కార్యాలయం పేరిట రాజప్రాసాదం నిర్మించడం జగన్ మితిమీరిన అహంకారానికి పరాకాష్ట.కాకినాడ-విశాఖ పట్నం పెట్రో కారిడార్ కలసాకారం చేసివుంటే లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చి భారీ సంఖ్యలో ఉపాధి అవకాశాలు పెరిగి ఉత్తరాంధ్ర ఆర్థికంగా అభివృాఎద్ధికి దోహద పడేది.అది వదిలేసి సీఎం కార్యాలయం అట్టహాసం గా కడితే రాష్ట్రానికి ఒరిగే ప్రయోజనం ఏమిటి? ఈ పర్యావరణ విధ్వంసానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ భాధ్యత వహించాల్సి వుంటుంది.జాతీయ హరిత ట్రిబ్యునల్ బాధ్యతగా వ్యవహరించి ఈ విధమైన పర్యావరణ విధ్వంసం జరిగేది కాదు. రుషికొండను అక్రమంగా తవ్వి పారేసిన తీరును పర్యావరణ వేత్తలు ప్రశ్నిస్తున్నారు. విధ్వంస పాలకుడు అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా సర్వ నాశనం చేశారు. విశాఖ రుషికొండపై నిర్మాణాలు జగన్ రెడ్డి రాజభోగాలు అనుభవించడాని నిర్మించుకొన్నట్లు కనిపిస్తుంది.పచ్చటి టూరిజం రిసార్ట్ను అన్యాయంగా కూల్చివేసి, తనకోసం విలాసవంతంగా పెద్ద ప్యాలెస్ కట్టించారు. ప్రజలకు ఉపయోగపడే కట్టడాలను తీసేసి మళ్లీ టూరిజం ప్రాజెక్టు కడతాం అని జనానికి అబద్ధం చెప్పి గుట్టుచప్పుడు కూడా అక్కడ ప్యాలెస్ ను కట్టుకున్నారు ఇవుడు జనం జగన్ ను తరిమేయడంతో అసలు అక్కడ ఏమి నిర్మించారో బయట పడింది . అదో రాజభనం అని, అలాంటిది దేశ ప్రధానికి కూడా లేదని తేలింది. జనం డబ్బుతో జల్సా చేయడానికి ప్యాలెస్ కట్టుకున్నారని ప్రపంచానికి అర్థం అయింది. రుషికొండపై పర్యాటక భవనం పేరుతో నిర్మించిన నిర్మాణం, దానికి వెచ్చించిన ఖర్చు చూసి పెద్ద,పెద్ద బిల్డర్లు ముక్కున వేలు వేసుకొంటున్నారు. కేవలం ఏడు భవనాలలో 1,48,413 చదరవు అడుగుల బిల్డప్ ఏరియాకు రూ.450 కోట్ల ఖర్చు ఎలాచేసారు అంటున్నారు. విశాఖలో ఇటీవల కాలంలో నిర్మించిన స్టార్ హోటళ్లు చాలా ఉన్నాయి. రుషికొండలో జగన్ ప్యాలెస్కు కేవలం కిలో మీటరు ముందు రాడీసన్ బ్లూ హోటల్ ఉంది. అక్కడ ఒక్కో సూట్ రూమ్ నిర్మాణం పర్నిచార్ తో సహా రూ.కోటి వ్యయం. పదేళ్ల క్రితం ఆర్కే బీచ్ రోడ్డులో నిర్మించిన నోవాటెల్కు అప్పట్లో రూమ్కి రూ.60 లక్షల వ్యయం అయింది. స్టార్ హోటళ్లలో సగటున ఒక్కో రూమ్ వేయి చదరవు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. అంటే కామన్ ఏరియా, రెస్టారెంట్, బాంకెట్ హాళ్లు, జిమ్లు, స్విమ్మింగ్పూల్స్ అన్నీ కలువుకొని రూమ్కు వేయి చదరవు అడుగుల విస్తీర్ణం వస్తుంది. అలా ఒక్కో రూమ్కు బెడ్, బాత్ రూమ్ టబ్, సోఫాలు, టీవీ, ఫర్నీచర్తో కలిపి రూ.కోటి ఖర్చు అవుతుందని వారు చెబుతున్నారు. ఆ లెక్కన చూస్తే చదనవు అడుగు రూ.10 వేలు ఖర్చు అవుతుంది. ఇలా చూస్తే, రుషికొండపై వెచ్చించిన రూ.450 కోట్లకు 450 రూమ్లు అన్ని హంగులతో రావాలి. కానీ అక్కడ జగన్ కుటుంబం కోసం నిర్మించుకున్న 12 బెడ్రూమ్లు తప్ప మరేమి లేవు. మిగిలినవన్నీ సమావేశ మందిరాలు. అలాంటి వాటికి చదరవు అడుగు ఒక్కటికి రూ. 30 వేలు ఖర్చు చేశారు. ఆ వ్యయానికి తగిన ఆనవాళ్లు మాత్రం రూమ్ల రూపంలో అక్కడ లేవు. చదరవు అడుగుకు రూ.10 వేలు ఖర్చు అవ్వాల్సినచోట 2 రెట్లు అధికంగా అంటే రూ.30 వేలు ఎక్కువ



ఖర్చు చేశారు. ఇదంతా ప్రజాధనం. బిల్డర్ల లెక్కల ప్రకారం 1,48,315 చదనవు అడుగుల బిల్డప్ ఏరియాకు రూ.150 కోట్లు మాత్రమే ఖర్చు అవుతుంది. కానీ లెక్కలు చూపిస్తున్నది రూ.450 కోట్లకు.

దేశ పార్లమెంటు భవన నిర్మాణానికి అయిన ఖర్చు రూ.700 కోట్లు మాత్రమే. కానీ, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన సొమ్ముతో సొంత అవసరాల కోసం రూ.500 కోట్లతో భారీ ప్యాలెస్ నిర్మించుకోవడం పెత్తందారీ తనానికి నిదర్శనం. తాడేపల్లి ప్యాలెస్ లో ఇప్పటికే వందల కోట్ల ప్రజా ధనాన్ని దారపోశారు. చట్టాన్ని తుంగలో తొక్కి,అన్ని వ్యవస్థల కళ్ళకు గంతలు కట్టి అన్ని అనుమతులు తెచ్చుకున్నారు. ప్రెసిడెన్షియల్ సూట్ రూమ్స్, విల్లా సూట్ రూమ్స్ నిర్మించింది పర్యాటక అవసరాల కోసమా? ఇప్పుడు తన బండారం బయట పడడంతో ప్రధానులు,రాష్ట్ర పతులు వస్తే ఉండడానికి నిర్మాణాలు చేసినట్లు కొత్త కథలు చెబుతున్నారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఎన్నిసార్లు ప్రధానులు, రాష్ట్రపతులు విశాఖకు వచ్చారు? నిజంగా ప్రధాని, రాష్ట్రపతి లాంటి వారి కోసమే అయితే ఇన్నాళ్లూ వివరాలు గుట్టుగా ఎందుకుంచారు? తన రాజ భోగాన్ని కప్పి పెట్టేందుకు ప్రధాని, రాష్ట్రపతిపైకి నెపాన్ని నెడుతున్నారు.నిజంగా ప్రధానుల కోసమే అయితే నిర్మాణానికి అనుమతులు తీసుకునే సమయంలో ఆ విషయం ఎందుకు చెప్పలేదు? దేశంలో ఏ రాష్ట్రంలో కూడా వారి కోసం ప్రత్యేకంగా ఈ స్థాయి లో రాజభవనాలు నిర్మించారా?. ఇక్కడ మాత్రమే అది కూడా గుట్టుగా ఇంత స్థాయి భవనాలు నిర్మాణాలు చేపట్టడంలో ఆంతర్యమేంటి?ప్రజలపై చెత్త పన్ను పేరుతో వంద రకాల పన్నులేసి, ఆర్టీసీ, విద్యుత్, పెట్రోల్ డీజిల్ ధరల భాదుడుతో వారి రక్తాన్ని పీల్చి పిప్పి చేసి.ఇలాంటి భారీ ప్యాలెస్లు నిర్మించుకున్న వ్యక్తికి పేదలు-పెత్తం దారులు అంటూ సుద్దులు చెప్పే అర్హత వున్నదా? ఈ స్థాయి భవనాలు నిర్మాణంతో పెత్తందారుడు ఎవరో ప్రజలకు అర్థం అయింది. విలాసవంతంగా ఉండేందుకు ప్రజల సొమ్మును దారబోసిన జగన్ రెడ్డి పేదల మనిషి ఎలా అవుతాడు.? సొంత విలాసాల కోసం, సొంత ఆడంబరాల కోసం ప్రజల రక్తాన్ని జుర్రుకున్న జలగ ఈ జగన్ రెడ్డి. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించిన మంగళగిరిలోని ఎయిమ్స్ ఆస్పత్రికి రూ.5 కోట్లు ఖర్చు చేసి తాగునీరు ఇవ్వడానికి చేతులు రాలేదు. కానీ రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించక పేదలకు వైద్య సేవలు నిలిపివెయ్యడం,పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను రద్దు చేసిన జగన్ రెడ్డి తన కోసం మాత్రం ప్యాలెస్ కట్టుకోవడం సిగ్గుచేటు.

# మోడీ 3.0 ముందున్న సవాళ్ళను అధిగమించగలడా?

- టీడీపీ, జెడియూల సహాయంతో ఏర్పడిన మోదీ 3.0 ప్రభుత్వం
- ఆశ్చర్యకర ఫలితాలను సాధించిన ఇండియా కూటమి
- ఉత్తర భారత హిందీ బెల్ట్ తిరస్కరించిన మోడీ కీ గ్యారంటీ, జై శ్రీరామ్ నినాదాలు
- 2047 నాటికి వికసిత్ భారత్గా ఆవిర్భవించడం సాధ్యమేనా?
- అవసర సమయాల్లో దూకుడుగా వ్యవహరించడం ఇక కష్టమే

బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఇటీవల 543- దిగువ సభ స్థానాలకు జరిగిన సాధారణ ఎన్నికల్లో ప్రీపోల్ సర్వేలను నివ్వెరపరుస్తూ భాజపా స్వతంత్రంగా సాధారణ 272 మెజారిటీ సాధించడంలో (240 మాత్రమే గెలవడం) విఫలం కావడం, ఎన్డిఏ పక్షాల 53 సీట్లను కలువుకొని 290కి పైగా సీట్లతో నరేంద్ర మోదీ 3.0 సంకీర్ణ ప్రభుత్వం (72 మంత్రులతో) ఏర్పాటు కావడం, ఇండియా కూటమి ఆశ్చర్యకర ఫలితాలను సాధించడం చూసాం. 2019లో భాజపా మాత్రమే 303 సీట్లు గెలిచి మోదీ 2.0 కొలువు తీరడం గత చరిత్రగా మిగిలి పోయింది. మోదీ కీ గ్యారంటీ, జై శ్రీరామ్ నినాదాలను ఉత్తర భారత హిందీ బెల్టు చెందిన నిరుపేదలు, నిరుద్యోగ యువత పెడచెవిన పెట్టడంతో మోదీ ఆశించిన 400 సీట్ల లక్ష్యం నెరవేరలేదు. నేడు కొలువు తీరిన మోదీ 3.0 ప్రభుత్వాన్ని నిరుద్యోగం, పేదరిక నిర్మూలన, 5 ట్రిలియన్ల ఆర్థిక వృాఎద్ధి లక్ష్యం, బహుముఖీన అభివృాఎద్ధితో 2047 నాటికి వికసిత్ భారత్గా ఆవిర్భవించి అభివృాఎద్ధి చెందిన దేశాల సరసన సగర్వంగా నిలవడం లాంటి పలు సవాళ్ళు ఆహ్వానిస్తున్నాయి. నేడు మోదీ 3.0 ప్రభుత్వం ముందు ఆర్థిక అసమానతలు, నిరుద్యోగ యువభారతం, పెరుగుతున్న పేదరికం, గ్రామీణాభివృాఎద్ధి పాట్లు, వ్యవసాయ సమస్యలు, ఆహార అభద్రత, తనదైన విదేశాంగ విధానం, దేశ రక్షణ విధానం, నిరు పేదలకు గృాఎహ నిర్మాణాలు, మధ్య తరగతి మనో వేదనలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, సరైన పన్నుల విధానం, ల్యాండ్/లేబర్ ఇక్కట్లు, పారిశ్రామిక వృాఎద్ధి లాంటి పలు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. టీడీపీ, జెడియూల సహాయంతో ఏర్పడిన మోదీ 3.0 ప్రభుత్వం అవసర సమయాల్లో దూకుడుగా వ్యవహరించడం కొంత కష్టంగానే ఉంటుందని గమనించాలి.

యువభారతం – నిరుద్యోగ సమస్య: నేడు అధికారంలోకి వచ్చిన మోదీ 3.0 ప్రభుత్వం ముందు నిరుద్యోగ సమస్య అగ్రభాగాన నిలిచి సవాలును విసురుతున్నది. కోవిడ్-19 విపత్తుకు పూర్వం 6.0 శాతంగా నమోదైన నిరుద్యోగ రేటు(అన్ఎంప్లాయ్మెంట్ రేటు) మార్చి 2024లో నిరుద్యోగ రేటు 7.4 శాతం ఉండగా ఏప్రిల్-2024లో 8.1 శాతానికి పెరగడం గమనించాలి. 2014లో తెలిసాయి. కొలువు తీరిన మోదీ 1.0 ప్రభుత్వం ప్రతి ఏట కనీసం 20 మిలియన్ల ఉద్యోగాలకు నియామకాలు చేపడతామని వాగ్దానం చేసిన విషయం మనకు తెలుసు. 2024 తొలి క్వార్టర్లో 15-29 ఏండ్ల లోపు పట్టణ యువత నిరుద్యోగ రేటు 16.5 శాతం నుంచి 17 శాతానికి చేరిందని అంచనా వేస్తున్నారు. మహిళల నిరుద్యోగ రేటు 22.7 శాతంగా నమోదు కావడం కొంత కలవరానికి కారణం అవుతున్నది. నేడు నిర్దిష్ట జాబ్ క్యాలెండర్తో నేటి భాజపా నేతృాఎత్వ మోదీ ప్రభుత్వం సత్వరమే విస్పష్ట నేషనల్ ఎంప్లాయ్మెంట్ పాలసీ తీసుకురాలవసిన తక్షణ అవసరం ఉన్నది. నేడు యువభారతానికే స్వంతమైన అపారమైన వర్క్ఫోర్స్ లేదా శ్రామిక శక్తిని సద్వినియోగం చేసుకుంటూ అర్హతకు తగిన ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ, అనధికారిక అసంఘటిత రంగంలో (ఇన్ఫార్మల్ సెక్టార్) మగ్గుతున్న 90 శాతం శ్రామికులకు మెరుగైన, గౌరవమైన పనిని (డీసెంట్ వర్క్) లేదా ఉద్యోగ ఉపాధులను చూవుతూ ఆహార భద్రతను సాధించాల్సి ఉంది. ప్రైవేట్ రంగానికి ఉద్యోగ కల్పన షరతులతో కూడిన ఆర్థిక చేయూత కూడా చేయాలని నివుణులు సూచిస్తున్నారు. భారతీయ యువతకు అర్హతకు తగిన నైవుణ్యాలను పెంపొందించడానికి స్కిల్లింగ్, అప్స్కిల్లింగ్ శిక్షణలు వెంటనే ప్రారంభించాలి. యువభారతాన్ని నైవుణ్య భారతంగా సకాలం లో మార్చని యెడల మన యువశక్తి దేశానికి శాపంగా, అతి భారంగా మారడం తో సమాజ శాంతి/అస్థిరత్వానికి ఊతం ఇవ్వడం ఖాయంగా తోస్తున్నది.

పేదరిక నిర్మూలన – ద్రవ్యోల్బణం – వ్యవసాయం: ఆర్థికంగా భారతం 8 శాతం అభివృాఎద్ధిని నమోదు చేసినప్పటికీ ఆహార ధాన్యాలు, కూరగాయల ధరల పెరుగుదలతో గ్రామీణ ప్రజల సమస్యలకు ఉపశమనం లభించలేదు. 2022-23 వివరాల ప్రకారం దేశ జనాభాలో 65 శాతం గ్రామీణ జనాభా ఉండడం, 47 శాతం జనాభా జీవనోపాధులు వ్యవసాయ రంగంపై ఆధారపడడం జరుగుతోంది. వ్యవసాయం, సాగు అనుబంధ రంగాలకు పెద్ద పీట వేస్తూ జాతీయ వ్యవసాయ పాలసీతో సమస్యల వలయంలో చిక్కిన దేశ రైతాంగ ఆర్థిక/ఆహార అభద్రత సంక్షోభంలోంచి బయట పడేయాల్సి ఉన్నది. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ఆర్థిక చేయూతను 93 మిలియన్ల రైతులకు కొనసాగిస్తూనే అభివృాఎద్ధి చెందిన యూఎస్, యూరోప్ దేశాలు అమలు



పరుస్తున్న వారి వారి జాతీయ వ్యవసాయ పాలసీలను అధ్యయనం చేసి భారతీయ రైతుల ఉన్నతికి ఆచరణలు చేపట్టాల్సి ఉంది. పేదరిక నిర్మూలనలో లింగ సమానత్వ సాధన కూడా అత్యంత ప్రధానమైనదని నేటి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాల్సి ఉన్నది. అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే దీర్ఘకాలిక సుస్థిరాభివృాఎద్ధి కార్యాచరణను సమాంతరంగా అమలు చేయాల్సి ఉన్నది. దేశంలోని 800 మిలియన్ల అభాగ్యులకు (దేశ 60 శాతం పేద జనాభాకు) ఉచిత రేషన్ కొనసాగిస్తూ ఆహార అభద్రతను అధిగనమించాల్సి ఉన్నది. ఉద్యోగ ఉపాధులు ఓ వైవు, అర్హతలు/నైవుణ్యాల కొరత కలిగిన యువత మరో వైవు నేటి కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన సవాళుగా నిలుస్తున్నాయి. ప్రజల ఆశలు, ఆకాంక్షలు కొండంత ఉండగా ప్రభుత్వ పరిమితుల కంచెలు దాటి సామాన్యుల ముఖాల్లో సంతోషాలను చూడడానికి మోదీ 3.0 రథం వేగాన్ని వుంజుకోవాల్సిన అగత్యం ఏర్పడింది. యూపీలో 50,000 కానిస్టబుల్ పోస్టులకు 50 లక్షల అప్లికేషన్లు రాయడమనే అంశం నేటి దేశ నిరుద్యోగ సమస్య తీవ్రతను వివరిస్తున్నది. నరేంద్రుడి నేతృాఎత్వంలో కొలువు తీరిన కేంద్ర ప్రభుత్వం రాబోయే రెండు దశాబ్దాల్లో సరైన సంస్కరణలతో కూడిన పరిపాలన కొనసాగిస్తూ 5 ట్రిలియన్ల ఎకానమీ స్థాయికి చేరి 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రేపటి భారతాన్ని రూపొందించాలని కోరుకుందాం.

# మోడీ సర్కార్పై వేలాడుతున్న కత్తి ప్రత్యేక హెూదా

- హెూదా, ప్యాకేజీల విషయంపై మోడీతో విభేదించిన చంద్రబాబు
- ఏనాడు ప్రత్యేక హెూదా ప్రస్థావన చేయని జగన్ ప్రభుత్వం
- అమరావతిని ఏపి రాజధానిగా శంఖుస్థాపన చేసిన మోడీ
- రాజధాని నిర్మాణానికి నిధుల మంజూరు అంతంతమాత్రం
- బాబు రాకతో రాజధానిగా అమరావతి మళ్లీ కళకళ

జంగిటి వెంకటేష్
9052889696

టీడీపీ, జేడీయూ పక్షాల మద్దతుతో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ పదవికి.. ఆయన ప్రభుత్వానికి దినదినగండం తప్పెట్టు లేదు. ఏదో ఒకరోజు మిత్రపక్షాల కాస్త చేజారితో మోదీ పదవిని కోల్పోవడం ఖాయం. ఈ గండం ఏపీ సీఎం చంద్రబాబు..బిహార్ సీఎం నితీష్ కుమార్ ల నుండే అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే దీనికి మూలమేంటి అనేది ప్రధానమైన అంశం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను రెండు రాష్ట్రాలుగా విభజించిన సమయంలో ఏపికి ప్రత్యేక హోదా కల్పిస్తూ అప్పటి యూపీఏ ప్రభుత్వం బిల్లులో పొందుపరిచింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ప్రత్యేక హోదా అంశాన్ని పట్టించుకోలేదు. అమరావతిలో ఏపి రాజధానిగా శంఖుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రధాని రాజధాని నిర్మాణానికి నిధులు ప్రకటిస్తారని అంతా ఆశించారు. కానీ... ప్రధాని ఒక్క రూపాయి కూడా విదిలించలేదు. ఆ తరువాత ఏపీలో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం కూడా ప్రత్యేక హోదా ప్రస్తావన తేలేదు. కానీ చంద్రబాబు.. జగన్ ప్రభుత్వాలు ప్రత్యేక హోదా కోసం అసెంబ్లీలో తీర్మాణాలు చేశాయి. ప్రస్తుతం ఏపీలో చంద్రబాబు తిరిగి అధికారంలోకి రావడంతో రాజధానిగా అమరావతి కళకళలాడుతోంది. ఇంకా పూర్తిస్థాయిలో నిర్మాణాలు జరగాల్సి ఉంది. దానికి నిధులు అవసరం. అట్లాగే ప్రత్యేక హోదా అంశం కూడా తాజాగా తెరపైకి వచ్చింది. ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో పాటు వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరై హోదా కోసం తిరిగి పోరాటాలు సాగించాలని నిర్ణయించారు. గతంలో ప్రత్యేకహోదా కోసం ధర్మ దీక్ష చేసిన చంద్రబాబు కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి అండగా నిలిచినందున ఈసారి తప్పకుండా హోదా లభిస్తుందని ఆశాభావంతో ఉన్నారు. ప్రత్యేక హోదా వల్ల రాజధాని.. పోలవరం వంటి ప్రాజెక్టుల నిర్మాణానికి లక్ష కోట్ల వరకు నిధులు... అట్లాగే నిర్ణీత కాలం పాటు పన్నుల మినహాయింపు దక్కుతాయి. చంద్రబాబు మద్దతు ఉపసంహరిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పడిపోతుంది. ప్రభుత్వం నిలవాలంటే చంద్రబాబు డిమాండ్లను పరిష్కరించాల్సిందే. ఏపీకి ప్రత్యేకహోదా ఇస్తే సరిపోయేదానికి కేంద్ర ప్రభుత్వానికి ఇంకేరకంగా గండం ఉండదనుకోవడం సరికాదు. అసలు చిక్కంతా ఇక్కడి నుండే మొదలవుతుంది. వెనుకబాటుకు గురైన బిహార్ కు కూడా ప్రత్యేక హోదా కల్పించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం చాన్నాళ్ల నుండి కోరుతోంది. ప్రస్తుతం బిహార్ సీఎం చంద్రబాబు మాదిరిగా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. సో... తమ రాష్టానికి ప్రత్యేక హోదా కల్పించాలని ఆయన డిమాండ్ చేసే అవకాశం ఉంది. ఒకవేళ ఇటు చంద్రబాబు.. అటు నితీష్ కుమార్ ప్రత్యేక హోదా అంశాన్ని పట్టించుకోకుంటే ఆ రెండు రాష్ట్రాలకు చెందిన ప్రతిపక్షాలు.. ప్రజా సంఘాలు ఈ అంశంపై పోరాటాలు మొదలు పెట్టనున్నాయి. ఇప్పటికే ఏపీలో ఉభయ కమ్యునిస్టు పార్టీలతోపాటు ప్రజా సంఘాలు ప్రత్యేక హోదా సాధన సమితి ద్వారా పోరాటానికి సిద్ధమయ్యాయి. చంద్రబాబు ప్రత్యేకహోదా అంశాన్న నిర్లక్ష్యం చేస్తే ఏపీలో ఆయనకే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉంటుంది.కాబట్టి బాబు కూడా హోదా కోసం మోదీపై వత్తిడి తెచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ఏపీతోపాటు..బిహార్ కు ప్రత్యేక హోదా కల్పించాలంటే తిరిగి వసూలు చేయడానికి వీలులేని రెండు లక్షల కోట్లకు పైగా నిధులను కేటాయించాల్సిందే. ఇది అంత ఈజీ ఏమీ కాదు. ఒకవేళ ఇచ్చినా... తెలంగాణతోపాటు మరికొన్ని రాష్ట్రాలు కూడా ప్రత్యేక హోదా కోసం నినదించే అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర అన్యాయానికి గురైనందున తెలంగాణకు కూడా ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే అనే డిమాండ్ కూడా ఉంది. రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బలమైన శక్తిగా బీజేపీని తీర్చిదిద్దాలని భావిస్తున్న కేంద్రంలోని పెద్దలకు ఈ అంశం కంట్లో నలుసుగా మారనుంది. ఇప్పటికే వ్యాగన్ ఫ్యాక్టరీ.. బయ్యారంలో ఉక్కు పరిశ్రమతోపాటు పలు ప్రాజెక్టులను తెలంగాణకు దక్కకుండా చేసిన బీజేపీపై అధికార కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఇక ప్రత్యేక హోదా అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం పక్కనపెడితే కేంద్రంలోని మోదీ సర్కార్ తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందనే ప్రచారం ప్రజల్లోకి చేరే ప్రమాదం ఉంది. మరి తెలంగాణకు ప్రత్యేక హోదా ఇవ్వాలంటే లక్ష కోట్లను కేటాయించడం పెద్ద ఇబ్బంది కానప్పటికీ ఈ డిమాండ్ ఇతర రాష్ట్రాలపై ప్రభావం చూపనుంది. దాంతో వెనుకబడిన రాష్ట్రాలన్నీ ఓ కూటమిగా ఏర్పడి కలిసికట్టుగా ప్రత్యేక హోదా పోరు సాగిస్తే.. ఏం జరుగుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

## ఎర్న్ ప్రో షోకేస్ ఎకో-ఫ్రెండ్లీ బేకరీ సొల్యూషన్స్



హైదరాబాద్ : వేగవంతమైన పట్టణీకరణ, పెరుగుతున్న డిస్పోజబుల్ ఆదాయాలు, వృాఎద్ధి చెందుతున్న రిటైల్ రంగం, నిరంతరం మారుతున్న భారతీయ ఉత్పత్తుల ప్రాధాన్యతలతో బేకరీ పరిశ్రమ అసాధారణ వృాఎద్ధిని చవిచూస్తోంది. మార్కెట్ రీసెర్చ్ సంస్థ ఐఎంఆర్ సీ నివేదిక ప్రకారం 2022లో 11.3 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ పరిశ్రమ 2028 నాటికి 21.2 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేసింది. బేక్ షాపుల కోసం సృాఎజనాత్మక మరియు పర్యావరణ-స్నేహపూర్వక శీతలీకరణ పరిష్కారాల యొక్క కీలకమైన అవసరాన్ని కలిగి ఉంది, భారతదేశంలోని ప్రముఖ వాణిజ్య శీతలీకరణ సంస్థ ఎర్న్ ప్రో, బేకరీ బిజినెస్ ట్రేడ్ ఫెయిర్, 2024 లో పరిశుభ్రత మరియు శక్తి సామర్థ్యంపై దృాఎష్టి సారించే తన విప్లవాత్మక శ్రేణిని ప్రదర్శిస్తుంది. ఈ నెల 19 నుంచి 21 వరకు హైదరాబాద్లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో ఈ ఎగ్జిబిషన్ జరగనుంది. ఆహార భద్రతకు ప్రాధాన్యత లేని బేకరీలలో ఆహార పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. ఆహార పదార్ధ వ్యాధులు మరియు క్రాస్-కాలుష్యాన్ని నివారించడంలో ఆహార పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తుంది. ఆహార భద్రత, నాణ్యత పట్ల మా నిబద్ధతకు ఇది ప్రాథమిక అంశం" అని ఎర్న్ ప్రో డైరెక్టర్ సంజయ్ జైన్ పేర్కొన్నారు.



## రామ్‌కీ వన్ హార్మోనీకి
## ఆక్యుపేషన్ సర్టిఫికెట్

హైదరాబాద్ : నాణ్యత , సకాలంలో డెలివరీ లలో నిబద్ధతతో ముందుకు సాగుతున్న ప్రముఖ డెవలపర్ రామ్కీ ఎస్టేట్స్, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్, రామ్కీ వన్ హార్మోనీ (ఫేజ్ 1) కోసం ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ (ఓసి) అందుకుంది. వెల్లడించింది. కూకట్పల్లిలోని ప్రగతి నగర్లోని అతి ముఖ్యమైన నివాస సముదాయ కేంద్రం లో 8.1 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ రామ్కీ వన్ హార్మోనీ, ఈ ప్రాంతంలో మొదటి గేటెడ్ కమ్యూనిటీ గా గా చెప్పవచ్చు. గృాహ కొనుగోలుదారులు ఇప్పుడు జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం లేకుండా తమ కలల గృాఎహాలను కొనుగోలు చేయవచ్చు. రామ్కీ వన్ హార్మోనీ ప్రాజెక్ట్ లో 7 టవర్లు మరియు విలాసవంతమైన 2, 2.5, 3, మరియు 3.5 బిహెచ్కె ఫ్లాట్లతో మొత్తం 803 యూనిట్లను కలిగి ఉంది, ఈ విషయంపై రామ్కీ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ నంద కిషోర్ మాట్లాడుతూ మా రామ్కీ వన్ హార్మోనీ యొక్క ఫేజ్ 1 కోసం ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ అందుకున్నందుకు సంతోషిస్తున్నాము, ఇది మా అంకితభావానికి నిదర్శనం. లొకేషన్, కనెక్టివిటీ, సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు లైఫ్ స్టైల్ సౌకర్యాల యొక్క సరైన సమ్మేళనంగా , బాగా అభివృాఎద్ధి చెందిన ప్రదేశంలో ఈ ప్రాజెక్ట్ వుంది. రామ్కీ వన్ హార్మోనీ మా కస్టమర్లకు ఇంటి యాజమాన్యపు అసలైన సంతోషాన్ని అందిస్తుంది అని అన్నారు. త్వరలోనే మేము ఫేజ్ 2 ఓసి ని కూడా అందుకుంటామని భావిస్తున్నాము మరియు మా ఇంటి కొనుగోలుదారులకు సాఫీగా వాటిని అందజేసేందుకు ఎదురుచూస్తున్నాము అని ఆయన తెలిపారు.

## అధిక వృద్ధి పథంలో ఐటీసీ హెూటల్స్



న్యూఢిల్లీ, : బ్రాండ్ స్టోరీ ఉనికిని బలోపేతం చేస్తూ, రాజస్థాన్లో రెండు స్టోరీ రిసార్ట్లపై సంతకాలు చేస్తున్నట్లు యొక్క హోటల్ గ్రూప్ ప్రకటించింది. ఈ సంతకాలతో చైన్ యొక్క మేనేజ్డ్ ప్రాపర్టీల పోర్ట్ఫోలియో అసెట్ రైట్ స్ట్రాటజీ ద్వారా దాని అధిక వృాఎద్ధి పథాన్ని కొనసాగిస్తుంది. బ్రాండ్ స్టోరీ విస్తరణపై ఐటిసి హోటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అనిల్ చద్దా మాట్లాడుతూ, బ్రాండ్ స్టోరీ అనేది వారి స్వంత ప్రత్యేక కథను చెప్పే విభిన్నమైన ఆస్తుల సేకరణ. పోర్చుగీస్ నివాసాల నుండి, వెల్నెస్ రిట్రీట్లు మరియు పూర్వపు కోట! బ్రాండ్ యొక్క స్వభావానికి అనుగుణంగా ఉంటూ, స్టోరీ జైపూర్ మరియు స్టోరీ జవై తమ సమర్పణల ద్వారా మా అతిథుల కోసం వారి స్వంత కథలను నేయడానికి సిద్ధంగా ఉన్నారు.

అద్భుతమైన వారసత్వాన్ని గుర్తుకు తెచ్చే సంస్కృాఎతిని అన్వేషించేటప్పుడు గమ్యాన్ని అనుభవించాలని చూస్తున్న ప్రయాణికులకు ఈ రెండు రిసార్ట్ల ప్రదేశం సరైనది.ఠాకూర్ శ్రీ మాన్సింగ్ కనోటా, కాజిల్ కనోటా యజమాని, 1872లో నిర్మించబడిన కాజిల్ కనోటా కనోటా కుటుంబానికి ఉద్దేశించిన అధికారిక కుటుంబ నివాసం. మేము అప్పటి నుండి చాలా మంది ప్రముఖులకు ఆతిథ్యం ఇచ్చాము మరియు ఇప్పుడు ఆస్తిని హెరిటేజ్ రిసార్ట్గా విస్తరించే ప్రక్రియలో ఉన్నాము. సాధారణ ప్రయాణీకుల అవసరాలు అనుభవపూర్వకంగా మారుతున్నందున, స్టోరీ బ్రాండ్తో ఈ ప్రాపర్టీకి హోటల్స్ దాని నైపుణ్యం మరియు సూక్ష్మమైన ఆతిథ్యాన్ని తీసుకువస్తుందని మేము విశ్వసిస్తామన్నారు.స్టోరీ జైపూర్, అందమైన 150 ఏళ్ల కోట-శైలి రిసార్ట్ 52 గదులు మరియు సూట్లను అందిస్తుంది, ఇది వారసత్వం మరియు ఆధునిక వింగ్ను ప్రదర్శిస్తుంది, రోజంతా డైనింగ్ రెస్టారెంట్ మరియు బార్తో పాటు 5000 చదరపు అడుగుల విందు స్థలాలు.

## ఇండియా లైట్ ఫెస్టివల్ 2024లో
## సిగ్నిఫై షనేచర్ కనెక్ట్ లైటింగ్




ఢిల్లీ : లైటింగ్లో ప్రపంచ అగ్రగామి అయిన సిగ్నిఫై పరిశ్రమలో మొట్టమొదటి విప్లవాత్మక ఉత్పత్తి, ఇంటి లోపల సహజ కాంతి ప్రయోజనాలను తీసుకురావడం ద్వారా శ్రేయస్సును మెరుగుపరచడానికి రూపొందించిన షనేచర్ కనెక్ట్ ( )ను ప్రారంభించినట్లు ప్రకటించింది. బయోఫిలిక్ డిజైన్ సూత్రాల ద్వారా ప్రేరణ పొందిన నేచర్ కనెక్ట్ సూర్యరశ్మి సహజ లయను అనుకరిస్తుంది. అలాగే ఆరోగ్యకరమైన సిర్కాడియన్ రిథమ్, మెరుగైన మానసిక స్థితి, దృాఎష్టి పెంపుదల, మెరుగైన నిద్ర నాణ్యతను ప్రోత్సహిస్తుంది. లాంచ్ గురించి సిగ్నిఫై, గ్రేటర్ ఇండియా సిఇఒ, ఎండి సుమిత్ జోషి మాట్లాడుతూ, వభారతదేశం వ్యాప్తంగా మా కస్టమర్ల కోసం ఈ పరిశ్రమలోనే మొదటి ఆవిష్కరణను తీసుకువచ్చినందుకు మేము గర్విస్తున్నాము. నేచర్ కనెక్ట్ అనేది సహజ కాంతిని ఇంటి లోపలకు తీసుకురావడానికి రూపొందించబడింది. దాని విప్లవాత్మక లైటింగ్ సిస్టమ్ , విస్తృాఎతమైన పరిశోధనల ద్వారా అభివృాఎద్ధి చేశారు. ఇంధన-సమర్థవంతమైన ఎల్ఇడిలు, స్మార్ట్ కంట్రోల్స్ ను ఉపయోగించడం ద్వారా వృాఎత్తిపరమైన ప్రదేశాలు, ఆతిథ్యం మరియు ఆరోగ్య సంరక్షణ పరిశ్రమ కోసం ఇంటి లోపల సహజ కాంతి సానుకూల ప్రభావాలను పునఃసృాఎష్టిస్తుంది, నేచర్ కనెక్ట్ రోజంతా మారుతున్న కాంతి నమూనాలను సజావుగా సర్దుబాటు చేస్తుంది. మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడం మరియు ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది. సిగ్నిఫై వద్ద ఉత్పత్తుల సృాఎష్టి మా వినియోగదారుల అంచనాలను అందుకోవడమే కాదు, ఈ లాంచ్ తో ఇండోర్ లైటింగ్ కోసం మేము ప్రమాణాలను పునర్నిర్వచించగలమని విశ్వసిస్తున్నాం అని అన్నారు.

## తెలంగాణలో ఫార్మా సర్వీసెస్ సెక్టార్
## ఇండస్ట్రియల్ పార్క్ అవసరం




21 జూన్ 2024న హైదరాబాద్లో సీఓ రౌండ్ టేబుల్ - ఫార్మా సేవలపై పాలసీ మరియు న్యాయవాద చర్చని నిర్వహించింది. తెలంగాణ రాష్ట్రంలో ఫార్మా మరియు లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అవసరాలను అర్థం చేసుకోవడం మరియు విజన్ రోడ్మ్యాప్ను రూపొందించడం సెషన్ యొక్క లక్ష్యం. రౌండ్టేబుల్ సమావేశం ప్రారంభ సెషన్లో ప్రసంగిస్తూ, సిఐఐ తెలంగాణ ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ప్యానెల్ కన్వీనర్ మేనేజింగ్ డైరెక్టర్ - సప్తగిర్ గ్రూప్ శ్రీమతి శిల్పా రెడ్డి మాట్లాడుతూ,్రా 50 కంటే ఎక్కువ విలువ కలిగిన 800 కంటే ఎక్కువ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు తెలంగాణ ఆధారమని అన్నారు. భారతదేశం యొక్క ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో 40% కంటే ఎక్కువ బిలియన్ల వాటా ఉంది.

ఫార్మా సేవలు కాంట్రాక్ట్ రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ మరియు కాంట్రాక్ట్ డెవలప్మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్స్ తో కూడిన ఫార్మా ఎకోసిస్టమ్లో ఒక ప్రకాశవంతమైన ప్రదేశం. ఇది అధిక పెరుగుదల; అధిక సంభావ్య పరిశ్రమ 1000 మంది మా అత్యుత్తమ మరియు తెలివైన శాస్త్రవేత్తలు మరియు పరిశోధకులకు ఉపాధిని అందిస్తుంది మరియు తెలంగాణ నుండి సేవలను ఎగుమతి చేయడంలో గణనీయంగా దోహదపడుతుంది. సిఐఐ తెలంగాణ ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ప్యానెల్ సిఇఒ, అరజెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ కో-కన్వీనర్ శ్రీ మన్ని కంటిపూడి, ఫార్మా సర్వీసెస్ సెక్టార్ భవిష్యత్ వృాఎద్ధికి చోదకమని పేర్కొన్నారు.

సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనాథన్ హంట్, శిక్షణా కార్యక్రమాలను రూపొందించడానికి మరియు పరిశ్రమకు ప్రతిభను పెంపొందించడానికి ఫార్మా సేవల కంపెనీలు ప్రభుత్వం మరియు విద్యా సంస్థలతో కలిసి పని చేయాలని పేర్కొన్నారు.

పరిశ్రమలో శిక్షణ మరియు ప్రతిభను పెంపొందించడానికి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి విశ్వవిద్యాలయాలు మరియు ఇన్స్టిట్యూట్లతో భాగస్వామ్యాన్ని అన్వేషించడానికి ఫార్మా సేవల కంపెనీలు. ఫార్మా సేవల కంపెనీలు తమ క్లయింట్లకు కేవలం సర్వీస్ ప్రొవైడర్లు కాకుండా తమను తాము శాస్త్రీయ భాగస్వాములుగా మరియు సమానులుగా ఉంచుతాయి.

## రియల్ మీ ఏ ఐ ఫ్లాగ్‌షిప్ కిల్లర్ రియల్ మీ జిటి 6



న్యూ డిల్లీ : రియల్ మీ అనేది భారత యువత కి ఒక పేరుగాంచిన బ్రాండ్. ఇది ఈరోజు రెండు మంచి ఉత్పత్తులని గ్లోబల్ గా లాంచ్ చేసింది. దీని ఫ్లాగ్ షిప్ జి టి సిరీస్ కి మరియు ఏ ఐ వ టి విభాగానికి రియల్ మీ జి టి 6 , ఏ ఐ ఫ్లాగ్ షిప్ కిల్లర్ మరియు రియల్ మీ బడ్స్ ఎయిర్ 6 ప్రో అనేవి కొత్త జోడింపులు. రెండు పరికరాలు ఎన్నడూ చూడని ఫీచర్లతో మరియు తెలివైన డిజైన్ తో ఉంటాయి. ఇవి వినియోగదారుని అనుభవాన్ని క్రమంగా మెరుగుపరచడానికి సెట్ చేయబడ్డాయి. దాన్ని విడుదల చేసినప్పటి నుంచి రియల్ మీ జి టి సిరీస్ అనేది కటింగ్ ఎడ్జ్ ఫ్లాగ్షిప్ టెక్నాలజీ యొక్క ఆవిష్కరణ మరియు ఇది రియల్ మీ యొక్క టెక్నాలజికల్ మెరుగుదల కి విశ్రాంతి లేని కృాఎషిని అందిస్తుంది.

రియల్ మీ ఏ ఐ ఈ ఎస్ ఈ సి నిపుణుల తో కూడా భాగస్వామి అయ్యి యువత యొక్క ఏ ఐ : డిజిటల్ జీవన విధానాలను విప్లవాత్మకంగా మార్చే పని కోసం టెక్ ఇన్ఫ్లూయన్సర్లను ఎంచుకోవడానికి రౌండ్ టేబుల్ కార్యక్రమం. ఈ కార్యక్రమం జరుగుతూ ఉండగా వచ్చినవారు విభిన్న అంశాల గురించి మరియు ఏ ఐ మొబైల్ టెక్నాలజీ మీద ఉండే లాభాల ప్రభావం గురించి మరియు దాని వల్ల ప్రభావితం అయ్యే యువత డిజిటల్ జీవన విధామనం గురించి మరియు భవిష్యత్తు సామర్థ్యం గురించి ఏ ఐ టెక్నాలజీ స్మార్ట్ఫోన్ అనుభవాన్ని ఎలా కేంద్రీకృాఎతం చేసింది అనే విషయం గురించి చర్చించారు. రియల్ మీ రియల్ మీ జి టి సిరీస్ తో రియల్ మీ జి టి 6 ని జోడించినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది ఒక ఫ్లాగ్ షిప్ స్మార్ట్ఫోన్. ఇది మొబైల్ టెక్నాలజీ యొక్క పరుదులను పెంచుతుంది మరియు రియల్ మీ బడ్స్ ఎయిర్ 6 ప్రో అనేది ఎన్నడూ చూడని ఆడియో యాక్సిసరీ. రియల్ మీ జి టి 6 మన ప్రొప్రైటరీ నెక్స్ట ఏ ఐ టెక్నాలజీ ని వినియోగదారులకి అసమానమైన తెలివి ని మరియు పనితీరు ని అందిస్తుంది.

నెక్స్ట ఏ ఐ ల్యాబ్ యొక్క స్థాపన ద్వారా మేము స్మార్ట్ఫోన్ విప్లవాన్ని ముందుకు నడపాలనే నిబద్దత తో మరియు మెరుగైన ఏ ఐ పరిష్కారాలను యువత కి చేరువ చేయాలనే నిబద్దత తో ఉన్నాము. అలాగే రియల్ మీ బడ్స్ ఏ ఎయిర్ 6 ఆధునీకరణ మీద మనకి ఉన్న నిబద్దత ని చూపిస్తుంది మరియు విప్లవాత్మక నోయిస్ క్యాన్సిలేషన్ టెక్నలాజీ ని ఫీచర్ చేస్తుంది మరియు నిజంగా మెరుగైన ఆడియో అనుభవాన్ని అందిస్తుంది. ఈ కొత్త జోడింపులు మా లైన్ అప్ ని బలంగా మన వినియోగదారులని మెరుగు పరుస్తాయి మరియు ముందు ఉంది నడిపే వారిగా మనల్ని మారుస్తాయి అని ఏ ఐ నడిపే స్మార్ట్ఫోన్ టెక్నాలజీ మరియు ప్రీమియం ఆడియో యాక్సిసరీస్తో ఇది సాధ్యం అవుతుంది అని మేము నమ్ముతున్నాం.అని లాంచ్ గురించి మాట్లాడుతూ రియల్ మీ ప్రతినిధి అన్నారు.

## బోల్డ్ కిచెన్ విప్లవంపై ఫిలిప్స్ తాజా క్యాంపెయిన్

సాధారణంగా పలు భారతీయ నివాసాలలో పాత, శబ్దం చేసే మిక్సర్ గ్రైండర్లు పాడయ్యే వరకు వాటిని వినియోగిస్తూ ఉంటారు. ఈ అంతర్లీన సమస్యను గుర్తిస్తూ, నివాసాలు, వంటగది ఉపకరణాల పరిశ్రమలో ప్రపంచంలో అగ్రగామిగా కొనసాగుతున్న, లెగసీ బ్రాండ్ ఫిలిప్స్ డొమెస్టిక్ అప్లయెన్సెస్ను వినియోగదారులకు అందిస్తున్న వెర్సుని, పాత తుప్పుపట్టిన మురికి మిక్సర్ను ఉపయోగించే అలవాటుకు వీడ్కోలు పలికేందుకు ప్రతి భారతీయుని ఇంటికి కొత్త రూపు తీసుకువచ్చేలా గ్రైండర్లను కొత్త వినూత్న ఎంపికకు అప్గ్రేడ్ చేయండి అనే నినాదంతో నూతన వినియోగదారు క్యాంపెయిన్ను ప్రారంభించింది. ఒక ఆహ్లాదకరమైన మరియు సాపేక్షమైన వీడియో ద్వారా, ఫిలిప్స్ తన విస్తృాఎత శ్రేణి మిక్సర్ గ్రైండర్లను ప్రదర్శించింది. వాటి తక్కువ శబ్దం, శక్తివంతమైన పనితీరుతో గణనీయమైన అప్గ్రేడ్ను అందిస్తుండగా, ఆధునిక, సౌందర్యపరంగా ఆహ్లాదకరమైన డిజైన్లకు మద్దతు ఇస్తుంది. దీనితో పాటు, బ్రాండ్ కొత్త మిక్సర్ గ్రైండర్ సిరీస్ హెచ్ఎల్ 7713ని విడుదల చేసింది. ఆధునిక భారతీయ గృాఎహాల అభివృాఎద్ధి చెందుతున్న అవసరాలను తీర్చేలా తయారు చేసిన తన శ్రేణిని ఇది విస్తరిస్తోంది.

ప్రతి ఇంట్లో వంటగది అనేది వంట కలలను చిత్రించే కాన్వాస్. వెర్సునిలో మేము ఉపయోగించే సాధనాలు ఈ సృాఎజనాత్మక ప్రక్రియను మెరుగుపరుస్తాయని లేదా అడ్డుకోవచ్చని మేము అర్థం చేసుకున్నాము. ఆధునిక ఆవిష్కరణలు తమ వంట అనుభవాలను ఎలా మెరుగుపరుస్తాయో తెలియక కుటుంబాలు తమ విశ్వసనీయమైన, ఇంకా కాలం చెల్లిన ఉపకరణాలనే వినియోగించడం మనం తరచుగా చూస్తుంటాం. మా తాజా టీవీసీ నేటి అవసరాల కోసం రూపొందించిన ఉపకరణాలతో వంట చేయడంలోని ఆనందాన్ని మళ్లీ కనుగొనడానికి హృాఎదయపూర్వక ఆహ్వానం.

ఇది వంటగదిలో గణనీయమైన వ్యత్యాసాన్ని కలిగించే చిన్న, తరచుగా పట్టించుకోని సూక్ష్మ నైపుణ్యాలను గుర్తించడం. వెర్సుని కేవలం క్రియాత్మకంగా మాత్రమే కాకుండా, మా వినియోగదారుల అభివృాఎద్ధి చెందుతున్న ఆకాంక్షలతో ప్రతిధ్వనించే ఉత్పత్తులను తీసుకువచ్చేందుకు కట్టుబడి ఉంది.

వారి అవసరాలకు అనుగుణంగా ఉండటం ద్వారా, మేము ప్రవేశపెట్టే ప్రతి కొత్త ఆవిష్కరణ వారి వంటల ప్రయాణాన్ని మరింత ఆహ్లాదకరంగా మరియు తక్కువ గజిబిజిగా మార్చడానికి ఒక అడుగు అని మేము నిర్ధారిస్తాము అని వెర్సుని ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పూజా బైడ్ అన్నారు.

## ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్‌కు
## గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్

హైదరాబాద్ గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇన్ ఇండియా ద్వారా ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ 2024లో ఎనర్జీ, ఆయిల్ గ్యాస్ సెక్టార్లో పరిశ్రమలో అత్యుత్తమమైనదిగా గుర్తించబడింది. హై-ట్రస్ట్, హై-పెర్ఫార్మెన్స్ సంస్కృాఎతిని సృాఎష్టించడం మరియు నిలబెట్టుకోవడం కోసం కంపెనీకి ఈ గుర్తింపు లభించింది. ప్రీమియర్ ఎనర్జీస్ మూడు వరుస కాలాలు మార్చి 2022 నుండి మార్చి 2023 వరకు, ఫిబ్రవరి 2023 నుండి ఫిబ్రవరి 2024 వరకు మరియు ఫిబ్రవరి 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ను కూడా సాధించింది: ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవ్ సింగ్ సలుజా మాట్లాడుతూ, 'ఇండియాలో వరుసగా మూడో సంవత్సరం పని చేయడానికి గొప్ప ప్రదేశంగా మరియు ఇంధనం, చమురు మరియు గ్యాస్ రంగంలో పరిశ్రమలో అత్యుత్తమంగా గుర్తించబడినందుకు మేము ఎంతో గర్విస్తున్నాము. ఈ గుర్తింపు ఉద్యోగి శ్రేయస్సు పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. కంపెనీ అంతటా పెరుగుతున్న మహిళా ప్రాతినిధ్యంతో వైవిధ్యం మరియు చేరికలో మా పురోగతికి కూడా మేము గర్విస్తున్నాము. ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కార్యక్రమాలను ప్రారంభించేందుకు మేము అంకితభావంతో ఉన్నాము. అని అన్నారు.

## వాణిజ్య వాహనాల కోసం
## కొత్త తరం టైర్లను ఆవిష్కరించిన జేకే టైర్




హైదరాబాద్ దేశ టైర్ల తయారీ దిగ్గజం, ట్రక్ బస్ రేడియల్ టైర్ల తయారీలో అగ్రగామి, జేకే టైర్ ఇండస్ట్రీస్ సంస్థ మారుతున్న రవాణా రంగ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అధునాతన టైర్ల శ్రేణిని నేడు ఆవిష్కరించింది. జెట్వే జేయూఎం ఎక్స్ఎం, జెట్వే జేయూసీ ఎక్స్ఎం, జెట్స్టీల్ జేడీసీ ఎక్స్ఎ మరియు ఎలక్ట్రిక్ బస్సుల కోసం విప్లవాత్మకమైన జెట్వే జేయూఎక్స్ఈ అనే నాలుగు కొత్త వేరియంట్లతో తమ ట్రక్ బస్ రేడియల్ శ్రేణిని మరింత పటిష్టం చేసుకోవాలని జేకే టైర్ భావిస్తోంది. పర్యావరణ పరిరక్షణపరంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, అత్యుత్తమ పనితీరు, ఆర్థిక ప్రయోజనాల మేళవింపుతో అధునాతనమైన, అత్యధిక సామర్థ్యంతో పనిచేసే సొల్యూషన్లను అందించాలన్న జేకే టైర్ నిబద్ధతకు ప్రొడక్టు పోర్ట్ఫోలియో విస్తరణ నిదర్శనంగా నిలుస్తుంది. ఈ కేటగిరీలో అగ్రగామిగా ఉన్న మాకు ఈ సెగ్మెంట్పై అపార అవగాహన ఉంది.

అధునాతన సాంకేతికతతో సస్టెయినబుల్ సొల్యూషన్లను ఆవిష్కరించడమనేది మా బాధ్యతని మేము భావిస్తున్నాం. అత్యుత్తమ పనితీరు గల, ఆర్థికంగా లాభసాటైన, పర్యావరణహితమైన సొల్యూషన్లను అందించాలన్న మా నిబద్ధతకు ఈ తాజా ఉత్పత్తులు నిదర్శనంగా నిలుస్తాయి. సురక్షితమైన ప్రయాణాలకు విశ్వసనీయమైన నేస్తంగా ఫ్లీట్ ఆపరేటర్లకు ఈ టైర్లు తోడ్పడగలవని మేము విశ్వసిస్తున్నాం అని ఉత్పత్తుల ఆవిష్కరణ సందర్భంగా జేకే టైర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రెసిడెంట్ (ఇండియా) అనుజ్ కథూరియా తెలిపారు.

## గోద్రెజ్ ఇంటీరియో హెూమ్‌స్కేప్స్ అధ్యయనం

గోద్రెజ్ ఇంటీరియో, ప్రముఖ హోమ్ మరియు ఆఫీస్ ఫర్నిచర్ వ్యాపార సంస్థ, గోద్రెజ్ బోయ్స్ భారతదేశంలోని ప్రధాన నగరాల్లోని నివాసితులు ఇంట్లో ఎలా విశ్రాంతి తీసుకుంటారనే దానిపై ఆసక్తికరమైన అంతర్దృాఎష్టులను ఆవిష్కరించింది. హోమ్స్కేప్స్ పేరుతో జరిగిన ఈ సర్వేలో కొన్ని ఆకర్షణీయమైన నగర-నిర్దిష్ట పోకడలు వెల్లడయ్యాయి, చెన్నై తిరుగులేని అతిగా చూసే ఛాంపియన్గా అవతరించింది. గోద్రెజ్ ఇంటీరియో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ స్వప్నిల్ నాగర్కర్ ట్రెండ్ గురించి వ్యాఖ్యానిస్తూ, 'హోమ్స్కేప్స్' పరిశోధన వ్యక్తులు తమ కుటుంబాలు మరియు ఇళ్లతో పంచుకునే గాఢమైన భావోద్వేగ బంధాన్ని హైలైట్ చేస్తుంది. మేము మా 'హోమ్స్కేప్స్' సర్వే నుండి అంతర్దృాఎష్టులను పరిశీలిస్తున్నప్పుడు, మనం విశ్రాంతి తీసుకునే విధానం సంవత్సరాలుగా అభివృాఎద్ధి చెందిందని గమనించవచ్చు. భారతదేశంలోని వివిధ నగరాల్లో అతిగా వీక్షించే వ్యక్తుల నమూనాను సర్వే హైలైట్ చేస్తుంది. మా వినియోగదారుల యొక్క మారుతున్న ఈ ప్రవర్తనను గమనిస్తూ, గోద్రెజ్ ఇంటీరియోలో మేము ఈ అభివృాఎద్ధి చెందుతున్న అలవాట్లకు అనుగుణంగా సౌకర్యవంతమైన మరియు ఫంక్షనల్ స్పేస్లను సృాఎష్టించడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించాము, గృాఎహాలు వినోదం మరియు విశ్రాంతి యొక్క హృాఎదయంగా ఉండేలా చూస్తాము.

కార్యాచరణ పట్ల ఈ నిబద్ధత సౌందర్యానికి మించినది. గోద్రెజ్ ఇంటీరియోలో, ఆధునిక భారతీయ జీవనశైలికి అనుగుణంగా ఫీచర్లను అందించే ఫర్నిచర్ను రూపొందించడంలో మేము గర్విస్తున్నాము. మా ఫర్నిచర్ ఒకరి ఇల్లు మరియు జీవనశైలిలో అంతర్భాగంగా మారుతుంది, శైలి మరియు ఆచరణాత్మకత రెండింటినీ కలిగి ఉంటుంది. ఈ జ్ఞానం మా కస్టమర్ల ఆధునిక జీవనశైలిని సంపూర్ణంగా పూర్తి చేసే ఫర్నిచర్ను రూపొందించడానికి అనుమతిస్తుంది. బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కోల్కతా, ముంబై మరియు లక్నో సహా 7 నగరాల్లో నివసిస్తున్న 2822 మంది భారతీయులతో ఈ సర్వే నిర్వహించబడింది.

## మహిళలకు ఐసిఐసిఐ
## ప్రుడెన్షియల్ లైఫ్ ఐప్రొటెక్ట్ ప్రత్యేకం

ముంబై : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తన అత్యధికంగా అమ్ముడవుతున్న టర్మ్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ ఐప్రొటెక్ట్ స్మార్ట్ కోసం చెల్లించాల్సిన అన్ని ప్రీమియంలపై మహిళలకు ప్రత్యేకంగా 15% జీవితకాల తగ్గింపును ప్రకటించింది. అదనంగా, జీతం పొందే మహిళలు మొదటి సంవత్సరం ప్రీమియంపై అదనపు 15% తగ్గింపుకు అర్హులు, వారికి మరియు వారి ప్రియమైన వారికి ఆర్థిక భద్రతను అందించడానికి వారికి అధికారం ఉంటుంది. ఐప్రొటెక్ట్ స్మార్ట్ క్రిటికల్ ఇల్నెల్ బెనిఫిట్తో కలిపి, రొమ్ము, అండాశయం, గర్భాశయం మరియు గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులతో సహా 34 క్లిష్టమైన అనారోగ్యాలకు రక్షణ కల్పిస్తుంది. ఈ కలయిక ఆరోగ్య మరియు జీవిత బీమా రెండింటి ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా, కుటుంబ పొదుపుకు అంతరాయం కలగకుండా, తక్షణ వైద్య చికిత్స కోసం అవసరమైన ఆర్థిక వనరులను అందించడం ద్వారా, క్రిటికల్ ఇల్నెల్ కవర్ మొత్తాన్ని రోగ నిర్ధారణపై చెల్లిస్తారు. ఈ ప్రకటనపై ఐసిఐసిఐప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ మిస్టర్ అమిత్ పాల్టా మాట్లాడుతూ, మహిళలు తమ కుటుంబాల శ్రేయస్సు కోసం సంరక్షకులుగా మరియు సంరక్షకులుగా చేసే త్యాగాలను మేము గుర్తించాము.

మహిళల అలుపెరగని స్ఫూర్తిని పురస్కరించుకుని మా అత్యంత ప్రజాదరణ పొందిన టర్మ్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ ఐప్రొజెక్ట్ కోసం చెల్లించాల్సిన అన్ని ప్రీమియంలపై 15% జీవితకాల తగ్గింపును అందించడానికి మేము గర్విస్తున్నాము. శ్రామిక మహిళలు కుటుంబ ఆర్థిక వ్యవహారాలకు సమాన సహకారాన్ని అందిస్తారు, వారు 'రక్షకులు' మరియు 'ప్రదాతలు'గా కీలక పాత్రలు పోషిస్తారు. ఆర్థికంగా సురక్షితంగా ఉండేలా వారిని శక్తివంతం చేయాలనే మా నిబద్ధతలో భాగంగా మేము జీతం పొందే మహిళలకు ముందుగా 15% అదనపు తగ్గింపును అందిస్తున్నామన్నారు.

## క్రిప్టో పై 42 పౌరులకు
## అవగాహన కల్పించాలని లక్ష్యం

హైదరాబాద్ ... మొట్టమొదటి క్రిప్టో- ఐఎన్ఆర్ శాశ్వత ఫ్యూచర్స్ ఎక్స్ఛేంజ్, ఆర్థిక సంవత్సరం 2025లో హైదరాబాద్లోని 150,000 మంది పౌరులలో క్రిప్టో ట్రేడింగ్ మరియు పెట్టుబడి గురించి అవగాహన పెంచడానికి కట్టుబడి ఉంది. నగరం అంతటా క్రిప్టోకరెన్సీ పెట్టుబడులపై పెరుగుతున్న ఆసక్తితో, కంపెనీ క్రిప్టో డెరివేటివ్స్ ట్రేడింగ్ మరియు దానికి సంబంధించిన ఉత్తమ పద్ధతుల గురించి నూతన తరపు పెట్టుబడిదారులకు అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తుంది. అదనంగా, 42 తన ప్లాట్ఫారమ్లో ఈ వినియోగదారులలో గణనీయమైన భాగాన్ని చేర్చుకోవడం మరియు ఆర్థిక సంవత్సరం 2025 చివరి నాటికి హైదరాబాద్ నుండి అర బిలియన్ డాలర్ల లావాదేవీని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాదులో క్రిప్టో పెట్టుబడిదారుల వృాఎద్ధిపై పై42 సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అవినాష్ శేఖర్ మాట్లాడుతూ హైదరాబాద్లో క్రిప్టో స్వీకరణ పెరుగుతున్నందున, క్రిప్టో డెరివేటివ్ల యొక్క సంభావ్య ప్రయోజనాల గురించి పెట్టుబడిదారులలో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని 42 గుర్తిస్తుంది మరియు క్రిప్టో ఫ్యూచర్స్ ట్రేడింగ్ కోసం అవసరమైన జ్ఞానం మరియు ఉత్తమ పద్ధతులు గురించి తెలువుతుంది. మా లక్ష్యం లావాదేవీలను సులభతరం చేయడమే కాకుండా ఈ అభివృాఎద్ధి చెందుతున్న మార్కెట్ ల్యాండ్స్కేప్ను సమర్థవంతంగా నావిగేట్ చేయడానికి అవసరమైన సాధనాలు మరియు పరిజ్ఞానంతో పెట్టుబడిదారులను శక్తివంతం చేయడం. క్రిప్టో డెరివేటివ్స్ ట్రేడింగ్ యొక్క సంక్లిష్టతలను వెల్లడించటం మరియు అవి అందించే అవకాశాలను హైలైట్ చేయడం ద్వారా, పై42 పెట్టుబడిదారులలో తగిన సమాచారం తో నిర్ణయం తీసుకునే సంస్కృాఎతిని పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది అని అన్నారు.

# హజ్ యాత్రలో 98 మంది భారతీయులు మృతి

● మొత్తం 1000కి పైగా మరణాలు
● 98 మంది భారతీయులు ఉన్నట్లు కేంద్రం వెల్లడి
● సహజ కారణాల వల్లనే మరణాలు
● విదేశాంగ మంత్రిత్వశాఖ వెల్లడి

న్యూఢిల్లీ : ఈ ఏడాది హజ్ యాత్రలో యాత్రికులు పిట్టల్లా రాలిపోతున్నారు. విపరీతమైన వేడి కారణంగా వీరింతా ప్రాణాలు వదులుతున్నారు. సౌదీ అరేబియా ప్రభుత్వం ప్రకారం.. ఇప్పటి వరకు మరణాల సంఖ్య 1000ని దాటింది. ఎక్కువగా ఈజిప్ట్ దేశానికి చెందిన వారే ఉన్నారు. ఈ దేశానికి చెందిన వారు 600కి పైగా ఉన్నారు.

ఇదిలా ఉంటే హజ్ యాత్రలో 98 మంది భారతీయులు మరణించినట్లు శుక్రవారం కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అన్ని మరణాలు కూడా సహజ కారణాల వల్లనే చోటు చేసుకున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది ఇప్పటి వరకు 1,75,000 మంది భారతీయులు హజ్ యాత్ర కోసం సౌదీకి వెళ్లినట్లు ప్రభుత్వం తెలిపింది. అక్కడికి వెళ్లిన భారతీయుల కోసం చేయగలిగిందంతా చేస్తున్నామని చెప్పింది. ఇస్లాం 5 నియమాల్లో ఒకటైన హజ్ యాత్ర కోసం యాత్రికులు సౌదీకి వెళ్తుంటారు.

ఇస్లాం ప్రకారం, ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలి. ఈ ఏడాది సౌదీలో వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నాయి. ఈ వారం అక్కడ ఉష్ణోగ్రత ఏకంగా 51.8 డిగ్రీలకు చేరుకుంది. తీర్థయాత్ర కోసం గంటల తరబడి ఎండలో నడవడం, ప్రార్థనలు చేయడంతో చాలా మంది అస్వస్థతకు గురై ప్రాణాలు వదిలినట్లు తెలుస్తోంది.

# విదేశాల్లోనూ యోగా

## 2015 తర్వాతే ఈ మార్పు వచ్చింది

● ఏటా ప్రతి దేశంలోనూ యోగా దినోత్సవాలు ● శ్రీనగర్‌లోని డాల్ సరస్సు సమీపాన 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ● పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ ● ప్రాముఖ్యతను తెలుసుకున్న అనేక దేశాధినేతలు ● ఫ్రాన్స్‌కు చెందిన 101 ఏళ్ల మహిళా యోగా గురు పద్మశ్రీ ఇచ్చాం ● విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో యోగాపై నేడు అధ్యయనాలు





శ్రీనగర్: విదేశాల్లోనూ యోగా చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. పదేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా యోగా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని గుర్తుచేశారు. 2015లో తొలిసారి యోగా గురించి ప్రస్తావించాక మార్పు మొదలైందని తెలిపారు. యోగా నేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయన్నారు. శ్రీనగర్లోని డాల్ సరస్సు సమీపాన నిర్వహించిన 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఫ్రాన్స్కు చెందిన 101 ఏళ్ల మహిళా యోగా గురును ఈ ఏడాది పద్మశ్రీతో సత్కరించినట్లు మోదీ గుర్తుచేశారు. ఆమె ఎప్పుడూ భారత్కు రాకపోయినప్పటికీ.. యోగాపై అవగాహన కల్పించడం కోసం తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో యోగాపై నేడు అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు.

ఇప్పటికే అనేక పరిశోధనా పత్రాలు ప్రచురితమయ్యాయని తెలిపారు. యోగా ఇప్పుడొక దైనందిన కార్యక్రమమైందన్నారు. దీని ప్రాముఖ్యతను అనేక దేశాధినేతలు తనని అడిగి తెలుసుకున్నారని వెల్లడించారు. ప్రధాని మోదీ రాక నేపథ్యంలో కశ్మీర్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రఖ్యాత దాల్ సరస్సు ఒడ్డున దాదాపు ఏడు వేల మందితో కలసి ప్రధాని ఆసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. కానీ, భారీ వర్షం కారణంగా బహిరంగ ప్రదేశంలో కార్యక్రమం నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో అప్పటికప్పుడు వేదికను షేర్-ఏ-కశ్మీర్ సమావేశ కేంద్రానికి మార్చారు. ఫలితంగా కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభమైంది. యోగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగానూ ఘనంగా నిర్వహించుకున్నారు. పలు ప్రాంతాల్లో కేంద్రమంత్రులు సహా సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొని యోగాసనాలు వేశారు. కేంద్ర మంత్రులు జైశంకర్, బీఎల్ వర్మ, కిషన్ రెడ్డి, ప్రహ్లాద్ జోషి, హెచ్డీ కుమారస్వామి, కిరణ్ రిజిజు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని అవగాహన కల్పించారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా దిల్లీలోని యమునా కాంప్లెక్స్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వందలాది మందితో కలిసి యోగసనాలు వేస్తూ అవగాహన కల్పించారు. మరో మంత్రి అశ్వినీ వైష్ణవ్ సైతం దిల్లీలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. సరిహద్దుల్లో సైనికుల దగ్గరి నుంచి ఐఎన్ఎస్ విక్రమాదిత్య యుద్ధనౌక వరకు అనేక చోట్ల యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. న్యూయార్క్లోని ప్రఖ్యాత టైమ్ స్క్వేర్ కూడలిలో వేలాది మంది ఆసనాలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.



# రూ. 2 లక్షల రుణమాఫీకి కేబినెట్ ఆమోదం

● ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతాం ● రుణమాఫీ కోసం ప్రత్యేక కార్పొరేషన్ పై చర్చ ● నిధులకు అవసరమైన రుణాలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది ● లోక్ సభ ఎన్నికల కోడ్ రావడంతోనే రుణమాఫీకి ఆలస్యం ● సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రూ. 2 లక్షల రుణ మాఫీ చేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 2023 డిసెంబర్ 9కి ముందు రైతులు తీసుకున్న రుణాలపై మాఫీ వర్తింప చేస్తారు. . పార్లమెంట్ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతామని ప్రకటించారు. ఆరు గ్యారంటీల్లో రుణమాఫీ కూడా కీలకమైన హామీగా ఉంది. రుణమాఫీకి సంబంధించి రూ. 39 వేల కోట్లు అవసరమని అంచనా వేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి మహారాష్ట్ర, రాజస్థాన్ లో పలువురు అధికారులు పర్యటించి అధ్యయనం చేశారు. రుణమాఫీకి ఎలాంటి నియమ నిబంధనలు పెట్టాలన్నదానిపై విస్తృతంగా చర్చలు జరిపారు. కేంద్రం అమలుచేస్తున్న పీఎం కిసాన్ పథకం నిబంధనలను రుణమాఫీకి వర్తింపచేయాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. రుణమాఫీ విధివిధానాలను కేబినెట్ భేటీ తర్వాత ప్రకటించే అవకాశం ఉంది. పీఎం కిసాన్ యోజన నిబంధనలను వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తే సీఎం మొదలు ఎమ్మెల్యే వరకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపు పన్ను కడుతున్నవారికి రుణమాఫీ అందదు. ఇలాంటి ఆంక్షలతో ఎంత మంది ఫిల్టర్ అవుతారు, ప్రభుత్వానికి ఏ మేరకు భారం తగ్గుతుందన్న లెక్కలపై కూడా అసెంబ్లీలో చర్చించారు. అవసరమైన పేద రైతులకు మాత్రమే రుణమాఫీ చేయలని ధనవంతులకు చేయడం వల్ల ఉపయోగం ఉండదని అంచనా వేసినట్లుగా తెలుస్తోంది. రుణమాఫీకి అవసరమైన నిధులపైనా కేబినెట్లో చర్చించినట్లుగా తెలుస్తోంది. రుణమాఫీ కోసం కార్పొరేషన్ను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం పరిశీలన జరిపింది. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే వచ్చే రుణం, ఎఫ్ఆర్బీఎం పరిధిలోకి రాకుండా ఉండాలంటే అనుసరించిన విధానం తదితర అంశాలపై ఇప్పటికే పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వాటిపైనా కేబినెట్లో చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో అతి ముఖ్యమైన హామీ రూ. 2 లక్షల రుణమాఫీ. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇస్తామని కాంగ్రెస్ తెలిపింది. అయితే అధికారం చేపట్టిన తర్వాత సరిపడా నిధులు లేక రుణమాఫీ అమలు ప్రక్రియను ప్రారంభించలేదు. అలాగే లోక్ సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇది మరింత ఆలస్యమైంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ మాటను నిలబెట్టుకునే దిశగా కార్యచరణ చేపడుతున్నారు.

# నీట్ కౌన్సెలింగ్ వాయిదాకు సుప్రీం నో



డిల్లీ: వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్-యూజీ ప్రవేశ పరీక్ష 2024 పేపర్ లీక్ అయ్యిందని తేలడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ క్రమంలో పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి తాజాగా దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీం ధర్మాసనం.. కౌన్సెలింగ్ ప్రక్రియను వాయిదా వేసేందుకు నిరాకరించింది. జులై మొదటి వారంలో నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియ మొదలు కానున్న సంగతి తెలిసిందే.

నీట్ పరీక్ష వ్యవహారంపై దర్యాప్తు జరిపించడంతోపాటు ఆ పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కోరుతూ దాఖలైన కొత్త పిటిషన్లపై జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ విచారించింది. వీటిపై దాఖలైన పిటిషన్లను జులై 8 నుంచి విచారించనున్నందున.. జులై మొదటి వారంలో మొదలు కా నున్న కౌన్సెలింగ్ను వాయిదా వేయాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరారు. అందుకు నిరాకరించిన సుప్రీం ధర్మాసనం.. తాజాగా దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలని ఎన్టీఏకు నోటీసులు జారీ చేసింది. వీటిని పెండింగ్ పిటిషన్లతో కలిపి జులై 8న విచారిస్తామని పేర్కొంది. మరోవైపు మేఘాలయలోని ఓ పరీక్ష కేంద్రంలో నీట్కు హాజరైన అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్పై కేంద్రంతోపాటు ఎన్టీఏకు సుప్రీం కోర్టు నోటీసులు జారీచేసింది.

పరీక్ష సమయంలో తాము 45 నిమిషాలు నష్ట పోయామని, గ్రేస్ మార్కులు పొందిన 1563 అభ్యర్థుల జాబితాలో త మను చేర్చి.. జూన్ 23న నిర్వహిస్తోన్న పరీక్షకు అవకాశం కల్పించాలని కోరారు.

# టీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి 300 కోట్ల అక్రమ ఆస్తులు

## ప్రకటించిన ఈ డి అధికారులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మైనింగ్ పేరుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ స్పష్టం చేసింది. గత రెండు రోజులుగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఉన్న ఎమ్మెల్యే ఇల్లు, ఆఫీసులపై మనీలాండరింగ్, హవాలా అనుమానాల నేపథ్యంలో ఈడీ ఏకకాలంలో సోదాలు జరిపిన విషయం విదితమే. సోదాలు పూర్తి కావడంతో ఈడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మైనింగ్ పేరుతో ఎమ్మెల్యే పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. రూ.300 కోట్లమేర అక్రమాలు జరిగాయి. ప్రభుత్వానికి రూ.39 కోట్లు నష్టం చేకూర్చారు. బ్యాంక్ అకౌంట్లలో అక్రమ లావాదేవీలను గుర్తించాం. అక్రమ మార్గంలో కూడబెట్టిన డబ్బుతో రియల్ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టారు. సోదాల సందర్భంగా రూ.19 లక్షలు స్వాధీనం చేసుకున్నాం. బినామీల పేర్లతో లావాదేవీలను గుర్తించాం. కొన్ని బ్యాంక్ లాకర్స్ని ఇంకా తెరవాల్సి ఉంది. మధుసూదన్ రెడ్డి, మహిపాల్రెడ్డికి పలువురు బినామీలుగా ఉన్నారు అని ఈడీ తన ప్రకటనలో పేర్కొంది.

# జమ్మూకశ్మీర్ సహా 3 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

● ఆగస్టు 20 నాటికి ఓటర్ల సవరణ ప్రక్రియను పూర్తి
● తుది జాబితాను ప్రకటించాలని ఈసీ నిర్ణయం
● ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులతో ఈసీ త్వరలో సమావేశం

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్తోపాటు మరో మూడు రాష్ట్రాలు.. ఝార్ఖండ్, హరియాణా, మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. ఆగస్టు 20 నాటికి ఓటర్ల సవరణ ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితాను ప్రకటించాలని ఈసీ నిర్ణయించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంత ప్రధాన ఎన్నికల అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసింది. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా అవసరమైన చోట కొత్తగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ జూన్ 25 నుంచి ప్రారంభమవుతుందని ఎన్నికల సంఘం పేర్కొన్నది. జులై 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పిస్తామని ఈసీ స్పష్టం చేసింది. జులై 25న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటిస్తామని, ఆగస్టు 9 వరకు అభ్యంతరాలను స్వీకరించిన తరువాత షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 20న తుది జాబితాను విడుదల చేస్తామని తెలిపింది. కాగా, 2018లో జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ రద్దు అయిన తరువాత నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ జరిగిన విషయం తెలిసిందే. ఆ తరువాత అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఇదే మొదటిసారి. ఇటీవల నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో జమ్మూకాశ్మీర్ ఓటర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ క్రమంలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం భావించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను ఈసీ ఆదేశించింది. మరోవైపు హరియాణా అసెంబ్లీ గడువు నవంబర్ 11తో ముగియనున్నది. మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26, ఝార్ఖండ్ అసెంబ్లీ గడువు కూడా జనవరి, 2025తో ముగియనున్నది. ఈ నేపథ్యంలో వీటన్నిటికీ కూడా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులతో వారంరోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం సమావేశం కానున్నట్లు సమాచారం.

# రాజ్యాంగాన్ని సవరించాలని నితీష్ కుమార్‌కు లేఖ

● బీహార్ హైకోర్టు 50శాతం మించవద్దని రిజర్వేషన్లపై తీర్పు చెప్పడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం: ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రిజర్వేషన్లు 65 శాతంకు పెంచడాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీహార్ హైకోర్టు రిజర్వేషన్ల పెంపును కొట్టివేయడం అన్యాయం. ఇది రిజర్వేషన్ల సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకం. కు 10 శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు సుప్రీంకోర్టు 50 శాతం కు ఉండడం సభటి నని 50శాతంకు మించి యుండవచ్చునని తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన తీర్పు విరుద్ధంగా పాట్నా హైకోర్టు ఇలా తీర్పు ఇవ్వడం అన్యాయం. జనాభా లెక్కలు వివరాలు శాస్త్రీయంగా ఉంటి దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చని, ఉత్తరప్రదేశ్ లోని ఒక కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అన్ని అంశాలను దృఎష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టాలని కోరారు. బీహార్ ముఖ్యమంత్రి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామి. ఆయన మద్దతుతోనే కేంద్ర ప్రభుత్వం కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరించి బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేయకపోతే కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ మేరకు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కు లేఖ రాశారు. రిజర్వేషన్లు బిక్షం కాదు. ఇది ప్రజస్వామ్య దేశం. ఎవరి జనాభా వారికి వాటా ఇవ్వడం ప్రజా స్వామ్య లక్షణం 76 సంవత్సరాలు బి.సి.ల వాటా బి.సి.లకు ఇవ్వకుండా అన్యాయం చేస్తారా?. ఇంకా అన్యాయం చేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

### బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

కేంద్రం - రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు ఆర్. కృఎష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ రోజు లో జరిగిన బి.సి ఉద్యోగుల రాష్ట్ర సమావేశాన్ని ఉద్దేశించి జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్. కృఎష్ణయ్య ప్రసంగిస్తూ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెడతామన్నారు. ఈ సమావేశానికి కుమార స్వామి, వెంకన్న గౌడ్ అధ్యక్షతన జరిగింది. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీలేవు. గతంలో పాలించిన కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బి సి వ్యతిరేక వైకరి అవలంబించడం మూలంగానే ప్రమోషన్లలో రిజర్వేషను పెట్టలేదు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే // లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయి. ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ బీసీ వర్గానికి చెందినవారు. బీసీలంతా నరేంద్ర మోడీ పై ఆశలు పెట్టుకున్నారు. నరేంద్ర మోడీ హయాంలో బీసీ లో బిల్లు పెట్టకపోతే చరిత్ర కమించదని హెచ్చరించారు. లోక్ సభలో 94 మంది బీసీ లోక్ సభ సభ్యులు ఉన్నారు. 8 బీసీల పార్టీలు ఉన్నవి. పార్టీలకతీతంగా వీరు బీసీల బిల్లుకు మద్దతు ఇవ్వాలి. లేకపోతే బీసీ వర్గానికి చెందిన లోక్ సభ సభ్యుల కు ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. బీసీలకు ఇచ్చేది బిక్షం కాదు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కు స్వాతంత్రం వచ్చినప్పుడు బీసీలకు అసెంబ్లీ - పార్లమ్మెటుల్లో రిజర్వేషన్లు పెట్టకుండా అన్యాయం చేశారు. ఈ 75 సంవత్సరాలు బీసీలకు దక్కవాల్సిన రాజకీయ పధవులు ఉద్యోగాలు దక్కకుండ పోయాయి. ఉద్దేశపూర్వకంగా ఈ కులాలను అణిచివేస్తునారని విమర్శించారు.

# దక్షిణ కొరియాకు పుతిన్ వార్నింగ్



మాస్కో : రష్యా అధ్యక్షుడు పుతిన్ దక్షిణ కొరియాకు వార్నింగ్ ఇచ్చాడు. రష్యాతో జరుగుతున్న యుద్ధంలో ఒకవేళ ఉక్రెయిన్కు దక్షిణ కొరియా మద్దతు ఇస్తే.. అది అతి పెద్ద తప్పు అవుతుందని అన్నారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్తో జరిగిన పరస్పర ఒప్పందంపై సంతకం చేసిన పుతిన్ ఆ తర్వాత వియత్నాంలో ప్రసంగించారు. రష్యా, ఉత్తర కొరియా మధ్య స్నేహం కుదరడంతో దక్షిణ కొరియా అంశం గురించి మాట్లాడినట్లు తెలుస్తోంది. అయితే ఈ నేపథ్యంలోనే ఉక్రెయిన్కు ఆయుధాలు సరఫరా చేయాలని దక్షిణ కొరియా నిర్ణయిస్తే, అప్పుడు తాము తీసుకునే నిర్ణయాలు దక్షిణ కొరియాకు ఇబ్బందిని కలిగిస్తాయని పుతిన్ తెలిపారు. అమెరికాతో పాటు అమెరికా మిత్ర దేశాలు ఒక వేళ ఉక్రెయిన్కు ఆయుధాల సరఫరా కొనసాగిస్తే అప్పుడు ఉత్తర కొరియాకు తాము ఆయుధాలు సరఫరా చేస్తామని చెప్పారు. రష్యాపై యుద్ధంలో ఉక్రెయిన్కు ఆయుధాలు అందిస్తే అది దక్షిణ కొరియా తప్పుచేసినట్లు అవుతుందని పుతిన్ హెచ్చరించారు. దక్షిణ కొరియా ఉక్రెయిన్కు మానవ సహాయం, సైనిక సామాగ్రిని అందించినప్పటికీ యుద్ధంలో దేశాలకు ఆయుధాలను ఇవ్వకూడదనే అధికార విధానాన్ని కలిగి ఉండటం వల్ల ఇప్పటివరకు మారణాయుధాలను అందించడానికి నిరాకరించింది. శుక్రవారం యూఎస్ జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ రష్యా- ఉత్తర కొరియా ఒప్పందాన్ని తులనాడారు. చాలా రోజులుగా ఈ రెండు దేశాల మధ్య పెరుగుతున్న రక్షణ సంబంధాల గురించి అమెరికా హెచ్చరిస్తూనే ఉందని తెలిపారు. ఉత్తర కొరియాతో సైనిక సహకారాన్ని అధ్యక్షుడు పుతిన్ తోసివుచ్చుకోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఉత్తర కొరియా- రష్యా ఒప్పందంపై జపాన్ కూడా స్పందించింది. వీరి ఒప్పందం ఆందోళన కలిగిస్తుందని ఆ దేశ ప్రభుత్వ ప్రతినిధి యోషిమాసా హయాషి అన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, అతని కుమారుడు


## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు కుమారుడు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోచారం నివాసానికి వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి పిలువు మేరకు పోచారం అతని కుమారుడు పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి రేవంత్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసాం. పెద్దలుగా అండగా నిలబడాలని వారిని కోరాం.. తెలంగాణ రైతుల సంక్షేమం కోసం పోచారం కాంగ్రెస్ లో చేరారు. రైతుల సంక్షేమంపై వారి సలహాలు సూచనలు తీసుకుని ముందుకెళతాం. రైతు రుణమాఫీ విధివిధానాలపై మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నాం. భవిష్యత్ లో పోచారం శ్రీనివాస్ రెడ్డికి సముచిత గౌరవం ఇస్తాం. నిజామాబాద్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు ఆయన సహకారం తీసుకుంటాం. ఇది రైతు రాజ్యం.. రైతు సంక్షేమ రాజ్యం. రైతు సంక్షేమం కోసం అవసరమైన అందరినీ కలువుకుని పోతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రధాని మోడీకి మమత లేఖ

● 3 క్రిమినల్ చట్టాలు వాయిదా వేయాలని వినతి ● జులై 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త చట్టాలు



ప్రధాని మోడీకి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లేఖ రాశారు. రాష్ట్రపతి ఆమోదం పొందిన మూడు క్రిమినల్ చట్టాల అమలును వాయిదా వేయాలని కోరుతూ మమతా బెనర్జీ శుక్రవారం లేఖ రాశారు. సభలో ఎలాంటి చర్చ లేకుండానే వీటిని ఆమోదించారని.. చట్టాలపై మరోసారి సమీక్ష జరపాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. బ్రిటీష్ కాలం నాటి నేర న్యాయ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా కొత్తగా రూపొందించిన మూడు నేర న్యాయ చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో చట్టాల అమలు వాయిదా వేయాలని కోరుతూ లేఖలో పేర్కొన్నారు. డిసెంబర్, 2023లో ఈ మూడు బిల్లులు ఆమోదించినప్పుడు లోక్సభ, రాజ్యసభలో 146 మంది సభ్యులను సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. నిరంకుశ పద్ధతిలో బిల్లులు ఆమోదించబడ్డాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న భారతీయ శిక్షాస్మృఎతి-1860, నేర శిక్షాస్మృఎతి-1898, భారతీయ సాక్ష్యాధార చట్టం-1872 స్థానంలో.. కొత్తగా భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరిక సురక్షా సంహిత-2023, భారతీయ సాక్ష్య-2023 చట్టాలు జులై 1 నుంచి దేశమంతా అమలవుతాయని కేంద్రం పేర్కొంది.



# తెలంగాణ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది

● రూ.8.40 కోట్లతో నిర్మించిన తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ప్రారంభం ● రూ .రెండు కోట్లతో నిర్మించనున్న గద్దర్ ఆడిటోరియానికి శంకుస్థాపన ● మంత్రి దామోదర్ రాజనర్సింహ

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; తెలంగాణ ప్రభుత్వం అభివృాఎద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు లతో కలిసి రూ. 8.40 కోట్లతో నిర్మించిన తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం భవనానికి ప్రారంభత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు అభివృాఎద్ధి సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. తెల్లాపూర్ లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను 15 రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. చెరువులో కుంటలు కాలువలు తెలంగాణ బలం అన్నారు. వాటి ఆక్రమణకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. చెరువులు కుంటలు కాపాడుకోకపోతే పక్కృాఎతి ప్రకృాఎతి వైపరీత్యాలు కు దారితీస్తుందని తెలిపారు. చెరువుల కుంటలు ఆక్రమణకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఈదుల నాగులపల్లి సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు కృాఎషి చేయనున్నట్లు తెలిపారు. తెల్లాపూర్ లో రూ రెండు కోట్లతో నిర్మించనున్న గద్దర్ మల్టీపర్పస్ ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి, స్థానిక సంస్థల అదనవుకలెక్టర్ చంద్రశేఖర్ ,మున్సిపల్ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములుగౌడ్, మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్ , కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దుతాం



● రాబోయే రెండేళ్లలో 151 మహిళా శక్తి క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తాం ● సీఎం సంకల్పం నెరవేర్చేందుకు ముందుకు సాగుతాం ● మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృాఎద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి శుక్రవారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రెండు మహిళా శక్తి క్యాంటిన్లను ప్రారంభించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్ గా ఎదగాలని, దేశానికే ఆదర్శంగా నిలవాలని మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారి ఆకాంక్షించారు. ప్రతి ఇంటి అమ్మచేతి వంటలా మహిళా శక్తి క్యాంటిన్లు నాణ్యతకు మారుపేరుగా నిలవాలని పల్లె రుచులు, ఇప్ప వువ్వు లడ్డులు, నన్నారి వంటి సాంప్రదాయ ఆహార పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని అన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో 151 మహిళా శక్తి క్యాంటిన్లు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. స్థానికంగా లభ్యమయ్యే వనరులు, వస్తువుల ఆధారంగా, ప్రజల అవసరాలకు తగ్గట్టుగా మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ రూపొందించి రానున్న అయిదేళ్లలో మహిళ సంఘాలకు బ్యాంకు రుణాలు అందిస్తామని సీతక్క పేర్కొన్నారు.
రాష్ట్రంలో మహిళా స్వయంసహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం పలు బిజినెస్ మోడల్స్ ను గుర్తించిందని అన్నారు. వాటిలో ప్రధానమైన ఆధార్ కేంద్రాలు, మీ సేవ సెంటర్లు, పౌల్ట్రీ, డెయిరీ వ్యాపారాలు, క్యాంటీన్లు, స్టార్టప్ కంపెనీలకు ప్రభుత్వం అన్నిరకాల ప్రోత్సాహకాలు అందించడంతో పాటు, వడ్డీలేని రుణ సౌకర్యం కూడా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ సి తీన్మార్ మల్లన్న, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ముఖ్యమంత్రి కార్యదర్శులు మానిక్ రాజ్ , చంద్రశేఖర్ రెడ్డి, సెర్ప్ డైరెక్టర్ గోపాల్ రావు, సెర్ప్ అధికారులు నర్సింహారెడ్డి, సునిత రెడ్డి,రజిత తదితరులు పాల్గొన్నారు.

# పోచారంపై షాకింగ్ కామెంట్స్ చేసిన మాజీ మంత్రి..



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ను వీడటంపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆయన ఎందుకు పార్టీ మారాల్సి వచ్చిందో తెలియదని అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన జగదీష్ రెడ్డి.. పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడం దురదృాఎష్టకరం అన్నారు. పార్లమెంట్ ఫలితాలు వచ్చిన రోజు కూడా ఆయన కేసీఆర్తో సాయంత్రం వరకు ఉన్నారని.. రెండు కూటముల మధ్య ఎన్నికలు జరిగాయని అన్నారని గుర్తు చేశారు. ధైర్యంగా నిలబడాలని కేసీఆర్కు పోచారం చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు జగదీష్ రెడ్డి. ఏం బలహీనతల వల్ల పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరారో తెలియదన్నారు. ఈ వయస్సులో పోచారం పార్టీ మారుతారని తాము అనుకోలేదని.. ఆయనకు ఏం వస్తుందో తెలియదు కానీ.. అప్రతిష్ట మూట కట్టుకున్నారని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీ మారే ప్రక్రియ ఒక్క బీఆర్ఎస్ పార్టీతోనే ప్రారంభం కాలేదన్నారు జగదీష్ రెడ్డి. దేశంలో కేసీఆర్కు ఎక్కువ మంది శత్రువులు ఉన్నారని అన్నారు. ఆయన కనుమరుగు కావాలని చాలామంది కోరుకుంటున్నారని అన్నారు. ఎవరు పార్టీని వీడినా.. తట్టుకుని నిలబడతామని చెప్పారు బీఆర్ఎస్ నేత. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటి వద్ద బాల్క సుమన్, బీఆర్ఎస్ను నేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు జగదీష్ రెడ్డి. వారు ఏ నేరం చేయలేదని.. వారిని వెంటనే వదిలిపెట్టాలని డిమాండ్ చేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి తమ సహచరుడిగా ఆయన ఇంటికి వెళ్లారని.. మన ఇల్లు, మన నాయకుడు అనే భావనతోనే వెళ్లారన్నారు. సీఎంను ఎవరూ ఏమీ చేయలేదన్నారు. ఆ క్షణం వరకు ఆయన తమ నేత ఇల్లు అని అనుకుని వెళ్లారని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాంటి కేసులు పెట్టకుండా బాల్క సుమన్ సహా అరెస్ట్ చేసిన నేతలను వదిలిపెట్టాలని జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రయోజనాల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఆ సోయి లేదని విమర్శించారు జగదీష్ రెడ్డి. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించొద్దని తాము పోరాటం చేస్తే.. అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. సింగరేణి పరిధిలో బొగ్గు గనులు వేలం వేయడాన్ని తాము ప్రశ్నిస్తే భట్టి తమపై ఎదురుదాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే నిర్ణయం జరిగిందని భట్టి పచ్చి అబద్ధాలు మాట్లాడారని.. బొగ్గు గనులను కొట్టేసే పెద్దలు ఎవరో కాంగ్రెస్, బీజేపీని ఏకం చేస్తున్నారని ఆరోపించారాయన. **బొగ్గు గనుల వేలం పై జగదీష్ రెడ్డి స్పందన :** బొగ్గు గనులను వేలం వెయ్యనివ్వమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం నాడు అన్నారని.. ఇవాళ ఆ మాటను మార్చేశారని జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. చెప్పిన దానికి.. చేసిన దానికి పొంతనే లేదన్నారు. శ్రావణి బ్లాక్ను వేలం పాట నుంచి తీసేశారో లేదో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి. కిషన్ రెడ్డి, భట్టి విక్రమార్క మొసలి కన్నీరు తమకు అవసరం లేదన్నారు. వెస్ట్ ఇన్ బ్లాక్ హోటల్కు వెళ్లిన భట్టి.. శ్రావణి బ్లాక్ను వేలం నుంచి తీయించారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి అయిన మొదటి రోజే తెలంగాణకు ద్రోహం చేసే పనులు మొదలు పెట్టారంటూ మండిపడ్డారు.

# మానసిక ప్రశాంతత కోసం యోగ



● స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు
● పాల్గొన్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రతీఒక్కరిలోనూ మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహదపడుతుందని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ గారు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం కూకట్పల్లి ఎన్ కే.ఎన్.ఆర్ గార్డెన్స్ నందు కూకట్పల్లి స్వఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో పతాంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతిఒక్కరూ ఒత్తిళ్ళకు గురవు తున్నారని, అటువంటి ఒత్తిళ్ల నుంచి బయటకు వచ్చేందుకు యోగా దోహదప డుతుందన్నారు. మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయిందని, యోగాసనాల ప్రాధాన్యతని బట్టి మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21న ప్రకటించారని అన్నారు. అప్పట్నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దేని సెల్రబ్రేట్ చేసుకుంటున్నారని అన్నారు, అదేవిధంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగ దినోత్సవం యోగ ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ అనే థీమ్ తో 2024 లో మోడీ గారి నేతృాఎత్వంలో కొనసాగుతుందని అన్నారు. శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సు యొక్క సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం చక్కటి వేదికగా పని చేస్తుందని అన్నారు. అనంతరం చైర్మన్ కాంతారావు మాట్లాడుతూ యోగా ద్వారా మన భారతీయ సంస్కృాఎతి, సాంప్రదాయాలను, భారతీయుల జీవిన విధానాన్ని ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చింది మన భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన స్ఫూర్తితో ప్రతి సంవత్సరం కూకట్పల్లి స్వఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. మా సంస్థ ఆహ్వానాన్ని మన్నించి ఈ వేడుకలకు విచ్చేసిన మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ కి కృాఎతజ్ఞతలు ఈ సందర్భంగా కాంతారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డెపల్లి రాజేశ్వరరావు, మేడ్చల్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కో కన్వీనర్ యంజాల పద్మయ్య, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి,యోగా మాస్టర్ శివుడు, బిజెపి నాయకులు, స్వచ్ భారత్ అభియాన్ప తాంజలి సంస్థ వారు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లింగ్ పరిశ్రమలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి

## హైటెక్స్‌లో 16వ అంతర్జాతీయ రైస్ అండ్ గ్రెయిన్స్ టెక్ ఎక్స్‌పో 2024ను ప్రారంభించిన పౌర సరఫరాల మంత్రి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రైస్ మిల్లింగ్ పరిశ్రమలో దేశంలోనే నంబర్ వన్ రైస్ మిల్లింగ్ పరిశ్రమగా ఎదగాలంటే అత్యాధునిక సాంకేతికత, యంత్రాలను అందిపుచ్చుకోవాలని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో 16వ అంతర్జాతీయ రైస్ అండ్ గ్రెయిన్స్ టెక్ ఎక్స్పో 2024ను ప్రారంభించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి రైస్ మిల్లింగ్ మరియు నాణ్యమైన బియ్యం ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా మార్చడానికి రైస్ మిల్లర్లకు పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. రైస్ మిల్లింగ్ పరిశ్రమను ప్రోత్సహించడానికి ప్రభుత్వ వ్యూహాన్ని ఆయన వివరించారు, మెరుగైన ఇంధన సామర్థ్యం మరియు అధిక-నాణ్యత గల బియ్యం ఉత్పత్తి కోసం సాంకేతికత అప్గ్రేడ్లపై దృాఎష్టి సారించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి కోదాడ, హుజూర్నగర్లకు ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి నల్గొండ నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన రైస్మిల్లింగ్ సంఘంతో తనకున్న లోతైన అనుబంధాన్ని నొక్కి చెప్పారు. మీ సమస్యలు నాకు తెలుసు, వాటిని పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానని అన్నారు తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో రైస్ మిల్లింగ్ను ప్రధాన పరిశ్రమగా గుర్తించి, 2-3 లక్షల మంది నైవుణ్యం, నైవుణ్యం లేని కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నామని, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ ప్రోత్సాహం, పారదర్శకత ఉంటుందని హామీ ఇచ్చారు. రైస్ మిల్లులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించడంలో ఈ ఎక్స్పో యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. మెరుగైన సాంకేతికత మరియు తక్కువ శక్తి వినియోగంతో ఉత్పత్తి చేయబడిన బియ్యం నాణ్యతను గణనీయంగా మెరుగుపరచవచ్చు అని ఆయన పేర్కొన్నారు. హుజూర్నగర్, కోదాడ, మిర్యాలగూడ, సూర్యాపేట వంటి కీలక రైస్ మిల్లింగ్ కేంద్రాలతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ప్రజా ప్రతినిధిగా, మంత్రిగా తన కర్తవ్యాన్ని వునరుద్ఘాటించారు. మిల్లింగ్ ఛార్జీలు, రవాణా ఛార్జీలు వంటి సమస్యలను చురుగ్గా పరిష్కరిస్తామని, వాటాదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ వరి కేటాయింవులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం సూచించిన వ్యవస్థలకు కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. తెలంగాణలో ఉత్పత్తి చేసే వరి వంగడాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎగుమతి అనుమతులు పొందేందుకు మిల్లర్లకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వినియోగదారులకు సరసమైన ధరలకు బియ్యం అందేలా చేయడంలో రైతులకు మరియు మిల్లర్లకు ప్రయోజనం చేకూర్చడంలో ప్రభుత్వ పాత్రను ఆయన ఎత్తిచూపారు. దాన్యం సేకరణలో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. ఇది 141 లక్షల టన్నుల వరి సేకరణకు సహకరించింది. తదుపరి వానకాలం సందర్భంగా సుమారు 1.7 కోట్ల టన్నుల అవూర్వమైన ఉత్పత్తితో 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా తెలంగాణ తన బిరుదును నిలువుకునే అవకాశం ఉంది. గత వానకాలం నాటి 1.48 కోట్ల టన్నుల నుంచి తెలంగాణ దాదావు 22 లక్షల టన్నులకు చేరుకుందని అంచనా. రైస్ మిల్లింగ్ కెపాసిటీలో తెలంగాణ ఇప్పటికే మొదటి స్థానంలో ఉంది. రైస్ మిల్లింగ్ పరిశ్రమను లాభదాయకంగా ఆర్థిక వ్యవస్థకు, రైతులకు మరియు వినియోగదారులకు ప్రయోజనకరంగా మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం అంకితభావంతో ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అయితే నిబంధనలను ఉల్లంఘించి ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని దారి మళ్లించడంపై రైస్ మిల్లర్లను హెచ్చరించారు. అధిక ధరలకు ఎగుమతి చేసేందుకు కొందరు మిల్లర్లు పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి రీసైక్లింగ్ చేస్తున్నారన్నారు. ప్రజారోగ్యం కోసం పీడీఎస్ బియ్యాన్ని వినియోగించడం ప్రాధాన్యతను నొక్కి చెబుతూ, పీడీఎస్ ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించేందుకు ప్రభుత్వం చేపట్టిన చొరవను ఆయన ప్రకటించారు. కిలో రూ. 40కి బియ్యాన్ని కొనుగోలు చేసి పేదలకు ఉచితంగా అందజేస్తున్నామని, ఈ బియ్యాన్ని పక్కదారి పట్టించవద్దని హెచ్చరించారు. 90-95% రైస్ మిల్లర్లు నిబంధనలను పాటిస్తున్నప్పటికీ, కొంతమంది ఇప్పటికీ వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన అంగీకరించారు.

## బీహార్ హైకోర్టు 50శాతం మించవద్దని రిజర్వేషన్లపై తీర్పు చెప్పడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం

# రాజ్యాంగాన్ని సవరించాలని నితీష్ కుమార్‌కు లేఖ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రిజర్వేషన్లు 65 శాతంకు పెంచడాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీహార్ హైకోర్టు రిజర్వేషన్ల పెంవును కొట్టివేయడం అన్యాయం. ఇది రిజర్వేషన్ల సందర్భంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకం. కు 10 శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు సుప్రీంకోర్టు 50 శాతం కు ఉండడం సభటి నని 50శాతంకు మించి యుండవచ్చునని తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన తీర్పు విరుద్ధంగా పాట్నా హైకోర్టు ఇలా తీర్పు ఇవ్వడం అన్యాయం. జనాభా లెక్కలు వివరాలు శాస్త్రీయంగా ఉంటి దాని ప్రకా రం రిజర్వేషన్లు పెంచవచ్చని, ఉత్తరప్రదేశ్ లోని ఒక కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అన్ని అంశాలను దృాఎష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యాం గ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టాలని కోరారు. బీహార్ ముఖ్యమంత్రి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామి. ఆయన మద్దతుతోనే కేంద్ర ప్రభుత్వం కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరించి బీసీలకు రిజర్వే షన్లు పెంచుతూ రాజ్యాంగ సవరణ చేయకపోతే కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించు కోవాలని కోరారు. ఈ మేరకు బీహార్ ముఖ్య మంత్రి నితీశ్‌కు లేఖ రాశారు. రిజర్వేషన్లు బిక్షం కాదు. ఇది ప్రజాస్వామ్య దేశం. ఎవరి జనాభా వారికి వాటా ఇవ్వడం ప్రజా స్వామ్య లక్షణం 76 సంవత్సరాలు బి.సి.ల వాటా బి.సి.లకు ఇవ్వ కుండా అన్యాయం చేస్తారా?. ఇంకా అన్యాయం చేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

## 7రోజులు.. 8 మంది ఎమ్మెల్యేలు

# 'గులాబీ'లను ఆకర్షిస్తున్న హస్తం



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః తెలంగాణ రాజకీయాల్లో వచ్చే వారం రోజుల్లో కీలక పరిణామాలు జరగనున్నాయా? పది రోజుల కిందట వచ్చిన ఊహాగానాలు నిజం అవుతున్నాయా..? గుంవుగుంవుగా గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు గుడ్ బై చెప్పనున్నారా? పరిణామాలను బట్టి చూస్తుంటే ఇదే నిజం అనిపిస్తోంది. ఉరుము లేని పిడుగులా శుక్రవారం అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కారు పార్టీని వీడి హస్తం గూటికి చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా, స్పీకర్ గా కీలక బాధ్యతల్లో పనిచేసిన పోచారం.. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు సన్నిహితులు. అయితే, పనిచేసే నాయకుడిని ప్రోత్సహించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిపోయారు. ఆ 21 మంది ఎవరు..? పది రోజుల కిందట బీఆర్ఎస్ కు చెందిన 21 మంది ఎమ్మెల్యేలు అందులో ఎక్కువ శాతం జీహెచ్ఎంసీకి చెందిన వారు కాంగ్రెస్ లో చేరతారనే కథనాలు వచ్చాయి. అయితే, అనూహ్యంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్స్ వాడకు చెందిన పోచారం కాంగ్రెస్ గూటికి చేరారు. కాగా, మరో 7-8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సైతం కాంగ్రెస్ బాటలో ఉన్నారనే ఫీలర్లు వస్తున్నాయి. వీరిలో ఎవరెవరు ఎక్కడివారు అనేది తెలియకున్నా.. కచ్చితంగా వచ్చే వారంలో కీలక పరిణామాలు జరగడం ఖాయమని తెలుస్తోంది. ఓవైవు పోచారం ఇచ్చిన షాక్ నుంచి తేరుకోకముందే.. గ్రేటర్ హైదరాబాద్ లోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని కలిశారు. దీంతో లక్ష్మారెడ్డి కూడా హస్తం గూటిలో చేరుతారనే ప్రచారం జరిగింది. కాంగ్రెస్ కండువా కప్పుకొనే గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేల్లో ఆయననే ముందుంజలో ఉన్నారనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతానికి దీనిపై లక్ష్మారెడ్డి స్పందన వేరేగా ఉంది. గురువారం జానారెడ్డి జన్మదినం కావడంతో.. వుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పినట్లు తెలిపారు. గురువారం జన్మదినం అయితే మరుసటి రోజు శుభాకాంక్షలు చెప్పడం ఏమిటో కానీ, లక్ష్మారెడ్డి మాత్రం తాను పార్టీ మారడం లేదని చెబుతున్నారు. కాగా, కాంగ్రెస్ లో చేరకముందు మాజీ మంత్రి దానం నాగేందర్ సైతం ఇదే విధంగా స్పందించిన సంగతి గమనార్హం.

## సింగరేణికి కొత్త

# గనులు కేటాయించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిదిః సింగరేణికి కొత్త గనులను కేటాయించాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సింగరేణి తెలంగాణ కొంగు బంగారం అన్నారు. సింగరేణి బొగ్గుతోనే ఇక్కడ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు నడుస్తున్నాయన్నారు. సింగరేణికి మరిన్ని గనులు కేటాయించాలన్నారు. ఎన్ఎండీఆర్ యాక్టు ముందు బొగ్గు గనులపై సింగరేణికి పూర్తి అధికారం ఉండేదన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక ఎన్ఎండీఆర్లో కొత్త సవరణను చేపట్టిందన్నారు. 2015లోని ఎన్ఎండీఆర్ సవరణ ప్రకారం సింగరేణి తన హక్కులను కోల్పోయిందన్నారు. అదే సమయంలో బొగ్గు గనుల వేలంలో పాల్గొనడానికి గల కారణాన్ని చెప్పారు. బొగ్గు గనుల వేలాన్ని ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో వేలంలో పాల్గొన్నట్లు చెప్పారు.

# అప్పుడు కేంద్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ నేత బోయినపల్లి సూటి ప్రశ్న



తెలంగాణ బ్యూరో ప్రతినిదిః తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బొగ్గు గనుల వేలం బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందనడాన్ని ఖండిస్తున్నానని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భట్టి అవగాహన ఉండి కూడా అబద్ధాలు మాట్లాడుతున్నారా? లేక అవగాహన లేక మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ భవన్లో ఈరోజు (శుక్రవారం) వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... 2011లో ఆ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టింది కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఆ తర్వాత కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోవు ఆర్డినెన్సు రూపంలో చట్టం చేసిందన్నారు. బిల్లు పెట్టింది కాంగ్రెస్, ఆర్డినెన్సు తెచ్చింది బీజేపీ అని తేల్చిచెప్పారు. భట్టి విక్రమార్క వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. సెక్షన్ 17కింద యాక్షన్ లేకుండా బొగ్గు గనులు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వొచ్చని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి, భట్టి కేంద్రం వద్దకు వెళ్లాలి..బొగ్గుగని వేలంను ఆపాలని హితవు పలికారు. తాము మద్దతు ఇచ్చాయనే మాటను విక్రమార్క ఉపసంహరించుకోవాలని కోరారు. సింగరేణిని చంపేయడానికి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి సంబంధించిన 8మంది ఎంపీలను గెలిపించారా అని ప్రశ్నించారు.

## తెలంగాణ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య సూసైడ్

# ఇంట్లో ఉరి వేసుకుని బలవన్మరణం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఆత్మహత్య చేసుకున్నారు. అల్వాల్ పంచశీల కాలనీలోని ఇంట్లో గురువారం రాత్ర ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. గత 12 సంవత్సరాల క్రితం రూపదేవిని ప్రేమించి వివాహం చేసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.. భార్య రూపాదేవి మధ్య మనస్పర్థలు ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతుంది. రూపాదేవి మేడ్చల్ మునిరాబాద్లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. గత సంవత్సర కాలంగా కొంపల్లిలో పేట్ బషీరాబాద్ లోని దవేరియా విల్లాస్ లోని నివాసం ఉండేవారు. అయితే గత నెల రోజుల క్రితమే హైదరాబాద్, అల్వాల్ లోని పంచశీల కాలనీ రోడ్ నెంబర్ 12కి షిఫ్ట్ అయ్యారు. ఎమ్మెల్యే సత్యం- రూపదేవికి ఇద్దరు పిల్లలు. కుమారుడు యోజిత్ (11 ), కుమార్తె రిషిక శ్రీ (9). గత కొంతకాలంగా ఎమ్మెల్యే దంపతుల మధ్య విభేదాలు ఉన్నట్లు సమాచారం. రూపాదేవి తాను చనిపోతున్నట్లు వీడియో కాల్ చేసి ఎమ్మెల్యే సత్యంకు చెప్పగా.. ఆయన వెంటనే చొప్పదండి నుంచి కారులో హైదరాబాద్ కు బయలుదేరారు. అయితే ఆల్వాల్ చేరుకునేలోగానే రూపాదేవి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇంటి సమీపంలో ఉన్న లేనివో ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె చనిపోయారని వైద్యులు తెలిపారు. భార్య మృాఎతిని తట్టుకోలేక ఎమ్మెల్యే సత్యం హాస్పటల్లో స్పృాఎహ తప్పి పడిపోయారు. కొంపెల్లిలోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో ఉన్న ఎమ్మెల్యేని మేడిపల్లి సత్యాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు.

# నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః 24లక్షల మంది నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ తెలిపారు. శుక్రవారం ఆయన గాందీభవన్లో మీడియాతో మాట్లాడారు. నీట్ ఎగ్జామ్ ని బాధ్యతగా నిర్వహించడం లో కేంద్ర ప్రభుత్వం , ఎన్టీఏ విఫలమైయ్యాయి. జూన్ 14 నా విడుదల కావాల్సిన నీట్ రిజల్ట్ ని 10 రోజుల ముందే విడుదల చేశారంటేనే అర్థం చేసుకోవచ్చు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల రోజు రిజల్ట్ ఇస్తే ఎవరు పట్టించుకోరని నీట్ ఫలితాలు ఇచ్చారు. బీజేపీ పాలితరాష్ట్రలో ని పేపర్ లీకేజీ జరిగిన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. బీహార్,గుజరాత్,హర్యాణ లో పేపర్ లీకేజీ జరిగిందని ఆధారాలతో సహా బయటికి వచ్చాయి. ఎక్కడైనా ఎగ్జామ్ 1 లేదా 2 లేదా 5 నిమిషాలు లేట్ అవుతుంది కానీ సుమారు 30 నిమిషాలు లేట్ అయిందని గ్రేస్ మార్క్స్ పేరుతో 60,70,100 మార్కులు ఇచ్చారు. గురువారం కూడా అరెస్ట్ చేసిన వారిలో కొందరు స్పష్టంగా చెప్పారు 40 లక్షలకు అమేసిన్నట్లు చెప్పారు. రాహుల్ గాంధీ 15 మంది నీట్ విద్యార్థులను కలిశారు అందులో ఇద్దరు తెలంగాణ విద్యార్థులు కూడా వెళ్లి వారి బాధ చెప్పుకున్నారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి తోటి ఎంక్వయిరీ జరిపించాలి. నీట్ పరీక్షను రద్దు చేయలి. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి. నీట్ పరీక్ష నిర్వహించడం లోఎన్టీఏ విఫలమైంది కాబట్టి ఆ ఎజెన్సీని బ్యాన్ చేయాలి. నీట్ విద్యార్థులకు అ పిల్లలతల్లితండ్రులకు కేంద్రప్రభుత్వం ,మోడీ క్షమాపణ చెప్పాలని బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు.

# బాల్క సుమన్ అరెస్ట్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటిముందు ఆందోళన చేసిన కారణంగా, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ను హైదరాబాద్లోని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పోచారం, ఆయన తనయుడు కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. పోచారం తన ఇంట్లో కాంగ్రెస్ కండువా కప్పుకున్న సమయంలో బాల్క సుమన్, మరికొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం చేశారు. మాజీ మంత్రిని కలవాలంటూ గేట్లు తోసుకుంటూ లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు. బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ ప్రలోభాలకు గురి చేస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా లోనికి వెళ్లే ప్రయత్నం చేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. ఆయనను కోర్టుకు తరలిస్తున్న సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు.

సూర్య
features@suryaa.com



కలర్స్
LIFE IS A RAINBOW



# ఏపీ శాసనసభలో మహిళా ఎమ్మెల్యేలు




• కొత్త చట్ట సభలో నారీశక్తి • అంగన్ వాడీ కార్యకర్త నుంచి శాసనసభ్యురాలిగా ఎన్నిక

• సాధారణ ఉపాధ్యాయురాలి నుంచి హెూమ్ మంత్రిగా నియామకం

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మహిళా అభ్యర్థులు ఈ సారి 21 మంది ఆశీనులయ్యారు, వీరిలో సాధారణ అంగన్ వాడీ టీచర్ నుంచి శాసనసభలో అడుగు పెట్టిన మహిళ ఒకరైతే కోట్లకు పడగలెత్తి ఎమ్మెల్యే టిక్కెట్ దక్కించుకున్న వారూ ఉన్నారు. ఇక మాజీ సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి సొంత జిల్లా కడపలోనూ గెలిచి చూపించి ఆ కోటను పగుల కొట్టిన వీర వనితే కాదు వైద్యులుగా పేరుతెచ్చుకుని ,వారసులుగా బరిలోకి దిగి సత్తా చాటిన వారూ ఉన్నారు. ఇక సాధారణ ఉపాధ్యాయురాలిగా జీవితం ఆరంభించి... రాజకీయాల్లో చేరి రాటు దేలి... తాజాగా మంత్రి వర్గంలో హెూం మంత్రిగా పదవందుకున్న అనిత ఈ సారి సభలో పత్యేకం కావటం గమనార్హం.

### పలాస గౌతు శిరీష :టిడిపి



గౌతు శిరీష ఆంధ్ర ప్రదేశ్కు చెందిన రాజకీయ నాయకురాలు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస నియోజక వర్గానికి తెలుగుదేశం నేత. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాట నాయకుడైనా సర్దార్ గౌతు లచ్చన్న మనవరాలు. గౌతు శ్యాం సుందర్ శివాజీ, విజయలక్ష్మి దంపతులకు జన్మించింది.

ఈమె 1996వ సంవత్సరంలో ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలోని అడ్మినిస్ట్రేషన్ పైడా కాలేజ్లో మాస్టర్స్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసింది. ఈమె 2019లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో తెలుగుదేశం తరఫున పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన సిదిరి అప్పలరాజు, శిరిషపై 16,247 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

### పాయకరావుపేట వంగలపూడి అనిత



ఉపాధ్యాయు రాలిగా పని చేస్తూ రాజకీయాల్లోకి వచ్చారు వంగలపూడి అనిత. 2014కు ముందు టీడీపీతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన అనిత... 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీచేసి విజయం సాధించారు. 2014 నుంచి 2019 వరకు పాయకరావుపేట ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అధిష్టానం ఆమెను.. పాయకరావుపేట నుంచి కొవ్వూరుకు పంపింది. అయితే 2019 ఎన్నికల్లో ఓడిపోయినా.. కూడా టీడీపీ కోసం వంగలపూడి అనిత పనిచేశారు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేస్తూ వైసీపీ విధానాలను ఎండగడుతూ వచ్చారు 2024 ఎన్నికల్లో పాయకరావుపేట అసెంబ్లీ స్థానం నుంచి 43,727 ఓట్ల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి మంత్రివర్గంలో చోటు దక్కించుకోవటమే కాకుండా.. హోం మంత్రిగా నియమితులయ్యారు.

### సాలూరు గుమ్మడి సంధ్యా రాణి



సంధ్యారాణి కాంగ్రెస్ పార్టీ ద్వారా 1999లో రాజకీయాల్లోకి వచ్చి వివిధ హోదాల్లో పని చేసింది. 2024లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో సాలూరు నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి వైఎస్ఆర్సీపీ అభ్యర్థి పీడిక రాజన్న దొరపై 13733 ఓట్ల మెజారిటీ గెలిచి తొలి సారి శాసనసభకు ఎన్నికై జులై 12న మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా భాద్యతలు చేపట్టింది.

### శింగనమల బండారు శ్రావణి శ్రీ



2013లో తెలంగాణలోని హైదరాబాద్లోని ఎస్టీ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్ నుండి మాస్ కమ్యూనికేషన్స్ లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన బండారు శ్రావణి 2019 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో సింగనమల శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ పద్మావతి చేతిలో ఓడిపోయినా 2024 ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ తరవున పోటీచేసి వైసిపి అభ్యర్థి ఎం. వీరాంజనేయులును 8,788 ఓట్ల మెజారిటీతో ఓడించారు.

### శృంగవరపుకోట కోళ్ల లలిత కుమారి



కోళ్ల లలిత కుమారి తన తాత మాజీ మంత్రి కోళ్ల అప్పలనాయుడు స్పూర్తితో 2006లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి లక్కవరపుకోట మండలం ఖాసాపేట ఎంపీటీసీగా ఎన్నికైంది. ఆమె 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో శృంగవరపుకోట నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అల్లు కేశవ వెంకట జోగినాయుడు పై 3,440 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికైంది.

### ఆళ్లగడ్డ భూమా అఖిలప్రియ



దివంగత భూమా శోభా నాగిరెడ్డి, - ముగ్గురు సంతానంలో పెద్ద కుమార్తె అఖిల ప్రియ. తల్లి మరణంతో ఖాళీ అయిన ఆళ్ళగడ్డ శాసనసభా స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ తరవున పోటిలో నిలిచి ఏకగ్రీవంగా ఎన్నికైనది. గెలిచి 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలో పర్యాటక, తెలుగు భాష, సంస్కృతి శాఖల మంత్రిగా పని చేసింది. తదుపరి తెలుగుదేశంలో చేరిన ఆమె 2019 ఎన్నికలలో ఓడిపోగా తాజా ఎన్నికలలో విజయం అందుకుని తిరిగి శాసనసభలో అడుగు పెట్టింది.

### పాణ్యం గౌరు చరితా రెడ్డి



గౌరు చరిత రెడ్డి పాణ్యం నుంచి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు 3 సార్లు ఎన్నికయ్యారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ రాక పోవటంతో టిడిపిలో చేరి ఓటమి. వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండి పోటీ చేసిన కాటసాని రామభూపాల్ రెడ్డి చేతిలో ఓడిపోయిన ఆమె 2024లో ఆమె మళ్లీ పాణ్యం నుంచి కాటసాని రాంభూపాల్ రెడ్డిపై దాదావు 40,000 ఓట్ల భారీ మెజారిటీతో ఎన్నికయ్యారు.

### కురుపాం తోయక జగదీశ్వరి



జగదీశ్వరి తోయక ఆంధ్ర ప్రదేశ్కు చెందిన భారతీయ రాజకీయవేత్త . ఆమె తెలుగుదేశం పార్టీ సభ్యురాలు . ఆమె 2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో కురుపాం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ శాసనసభ సభ్యురాలుగాఎన్నికయ్యారు.

### ప్రత్తిపాడు వరుపుల సత్యప్రభ



వరుపుల సత్యప్రభ భర్త వరుపుల రాజా మండలాధ్యక్షుడి నుంచి అప్కాబ్ వైస్ చైర్మన్ వరకూ ఎదిగిన ఆయన వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించి 2019 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయింది. 2024లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనససభ ఎన్నికలలో ప్రత్తిపాడు నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి వైఎస్ఆర్సీపీ అభ్యర్థి వరుపుల సుబ్బారావుపై 38,768 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికైంది.

### తుని యనమల దివ్య



యనమల దివ్య 2012లో హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పూర్తి చేసింది. అంతకుముందు, ఆమె 2006 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. . యనమల దివ్య ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు కూతురు 2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో తూర్పు గోదావరి జిల్లా తుని శాసనసభ నియోజకవర్గం నుంచి తెలుగు దేశం పార్టీ తరవున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

### విజయనగరం అదితి గజపతి రాజు



పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకు రాలు. తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు తనయ. ఆమె 2019 ఎన్నికలలో ఓటమి పాలు చెందినా... 2024లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనససభ ఎన్నికలలో విజయనగరం నియోజకవర్గం నుండి తొలిసారిగా ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు.

### రాప్తాడు పరిటాల సునీత



పెనుకొండ దివంగత శాసనసభ్యులు పరిటాల రవీంద్ర హత్యానంతరం తప్పనిసరి పరిస్థితులలో రాజకీయ రంగప్రవేశం చేసిన ఆమె 2005 ఆమె 2014లో ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళా సాధికారత, శిశు సంక్షేమం, వికలాంగ, వృద్ధుల సంక్షేమం శాఖల మంత్రిగా పని చేసిన ఆమె 2019 ఎన్నికలలో ఓటమి పాలైనా 2024 ఎన్నికలలో విజయం అందుకున్నారు.

### పిడుగురాళ్ల మాధవి




గుంటూరు వెస్ట్ నుంచి టీడీపీ- జనసేన-బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచి న పిడుగురాళ్ల మాధవి మంత్రి విడుదల రజనీపై అద్భుత విజయం అందుకున్నారు.

### తంగిరాల సౌమ్య



ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకరరావు కుమార్తె. తంగిరాల ప్రభాకర్ రావు 2014 సార్వత్రిక ఎన్నికల్లో నందిగామ నుండి ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆయన ఆకస్మిక మరణంతో ఈ స్థానానికి ఉపఎన్నిక జరిగింది. తంగిరాల సౌమ్య 2014లో నందిగామ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరవున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి బోడపాటి బాబురావు పై 74,827 ఓట్ల మెజారిటీతో 16 సెప్టెంబర్ 2014న ఎమ్మెల్యేగా గెలిచింది.ఆమె నందిగామ నియోజకవర్గ తొలి మహిళ శాసనసభ్యురాలుగా గెలిచి రికార్డు సృష్టించింది. తంగిరాల సౌమ్య 2019 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ తరవున పోటీ చేసి ఓడిపోయింది. 2014లో నందిగామ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచింది.

### పెనుకొండ కురుబ సవిత



సంజీవ రెడ్డి గారి సవిత మాజీ మంత్రి ఎస్. రామ చంద్రరెడ్డి కుమార్తె. 2024లో పెనుకొండ నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి వైఎస్ఆర్సీపీ అభ్యర్థి ఉష్రశీ చరణ్ పై ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికై జులై 12న నారా చంద్రబాబు నాయుడు నాలుగో మంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసింది.

### రంపచోడవరం మిర్యాల శిరీష



అల్లూరి సీతారామరాజు రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అంగన్వాడీ కార్యకర్త మిరి యాల శిరీషాదేవి ఎమ్మెల్యేగా గెలిచారు. రాజవొమ్మంగి మండలం అనంత గిరికి చెందిన శిరీష 9189 ఓట్లతో.. వైఎస్సార్సీపీ అభ్యర్థి నాగుల పల్లి ధనలక్ష్మిపై విజయాన్ని అందుకున్నారు. 2014, 2019 ఎన్నికల్లో గెలిచిన వైఎస్సార్సీపీని ఈసారి ఓడించారు. శిరీషాదేవికి 90,087 ఓట్లు వస్తే.. వైఎస్సార్సీపీ అభ్యర్థిని నాగులపల్లి ధనలక్ష్మికి 80,948 ఓట్లు వచ్చాయి.

### పుట్టపర్తి పల్లె సింధూరా రెడ్డి



మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోడలైన సింధూరా రెడ్డి కేరళలోని అమృత యూనివర్సిటీలో నానో టెక్నాలజీలో గోల్డ్ మెడలిస్ట్ సాధించారు తాజా ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు.

### కోవూరు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



నెల్లూరు లోక్సభ స్థానం నుండి గెలిచిన పారిశ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భార్య ప్రశాంతి రెడ్డి శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నుంచి కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం లో పోటీ చేసి 1,30,623 ఓట్లు సాధించి 54,583 ఓట్ల తేడాతో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని ఓడించారు.

### కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ



వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ టికెట్ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కుమార్తె కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియకు కేటాయించడంతో అందరి అనుమానాలు పటాపంచలు చేస్తూ విజయం అందుకున్నారు.

### బద్వేలు డాక్టర్ దాసరి సుధ



దాసరి సుధ 2014 ఎన్నికల్లో గెలుపొందిన తన భర్త దివంగత ఎమ్మెల్యే డా. జి.వెంకటసుబ్బయ్య మరణించడంతో జరిగిన ఉప ఎన్నికల్లో పోటీకి దిగిన ఆమె సెప్టెంబరు 28న వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందారు 2024లో ఎన్నికలలో బద్వేలు నుండి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైంది.

### కడప మాధవి రెడ్డి



రెడ్డప్పగారి మాధవి రెడ్డి కడప జిల్లా కడప అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తొలిసారి 2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అంజాత్ బాషా షేక్ బేపారిపై 18860 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

### నెలవేల విజయశ్రీ



విజయశ్రీ నెల్లూరులో నారాయణ మెడికల్ కాలేజీ నుండి ఆమె 2022లో ఎంబిబిఎస్ చేసిన ఆమె 2024 శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి ఆమె 1,11,048 ఓట్లు సాధించి 29,115 ఓట్ల తేడాతో వైఎస్సార్కాంగ్రెస్ పార్టీకి చెందిన కిలివేటి సంజీవయ్యను ఓడించారు.

### నెల్లిమర్ల లోకం మాధవి (జనసేన)



విజయనగరం జిల్లా నెల్లిమర్ల నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా బొత్స రాజకీయ కటుంబ సభ్యుడిని ఓడించి శాసన సభలో జనసేన సభ్యురాలిగా అడుగు పెట్టారు లోకం మాధవి.

సూర్య
విజయవాడ
శనివారం
22 జూన్ 2024



## చరిత్ర సృష్టించిన సూరీడు.. వరల్డ్ రికార్డ్!



టీమిండియా స్టార్ బ్యాటర్, మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్లు అందుకున్న రెండో ప్లేయర్గా నిలిచాడు. ఈ క్రమంలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వరల్డ్ రికార్డును సూరీడు సమం చేశాడు.
టీ20 ప్రపంచకప్ 2024లో అఫ్గానిస్థాన్తో గురువారం జరిగిన గ్రూప్-1 సూపర్-8 మ్యాచ్లో సూర్యకుమార్ యాదవ్(28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 53) హాఫ్ సెంచరీతో సత్తా చాటడంతో భారత్ 43 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన సూర్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ టోర్నీలో ఓ టీమిండియా బ్యాటర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోవడం ఇదే తొలిసారి. గ్రూప్ దశలో జరిగిన మూడు మ్యాచ్లో బౌలర్లే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నారు. టీ20 కెరీర్లో ఇది సూర్యకు 15వ అవార్డ్. 64 టీ20 మ్యాచ్లో సూర్య ఈ ఫీట్ సాధించడం విశేషం. విరాట్ కోహ్లీ మాత్రం 121 మ్యాచ్లో 15 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్లు అందుకున్నాడు. ఈ జాబితాలో సూర్య, కోహ్లీ తర్వాత విరందీప్ సింగ్(78 మ్యాచ్లు), సికిందర్ రాజా(86 మ్యాచ్లు), మహమ్మద్ నబీ(126 మ్యాచ్లు) 14 సార్లు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్లు స్వీకరించారు. గత రెండేళ్లుగా సూర్య వరల్డ్ నెంబర్ 1 టీ20 బ్యాటర్గా కొనసాగుతున్నాడు. 2021లో అంతర్జాతీయ టీ20 క్రికెట్లోకి అడుగుపెట్టిన సూర్య.. ఇప్పటి వరకు 64 టీ20 మ్యాచ్లు ఆడాడు. 45.06 సగటుతో 2253 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు శతకాలు ఉన్నాయి. రోహిత్ శర్మ, గ్లేన్ మ్యాక్స్వెల్ తర్వాత టీ20ల్లో అత్యధిక శతకాలు నమోదు చేసిన బ్యాటర్గా సూరీడు కొనసాగుతున్నాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 181 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. హార్దిక్ పాండ్యా(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 32) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.

## సెమీస్, ఫైనల్లో వర్షం పడితే

# విజేతను ఎలా నిర్ణయిస్తారు?




టీ20 ప్రపంచకప్ 2024 తుది దశకు చేరింది. మరో వారం రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరపడనుంది. ఇప్పటికే విజయవంతంగా గ్రూప్ దశ ముగిసి కీలకమైన సూపర్ 8 దశ ప్రారంభమైంది. మొత్తం 20 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో సూపర్-8కు 8 జట్లు అర్హత సాధించాయి. ఈ 8 జట్లు గ్రూప్-1, గ్రూప్-2గా విడిపోయి సూపర్-8 మ్యాచ్లు ఆడనున్నాయి. ప్రతీ జట్టు తమ గ్రూప్లోని ఇతర జట్లతో మూడేసి మ్యాచ్లు ఆడుతాయి.
ఈ మూడు మ్యాచ్ పూర్తయిన అనంతరం ప్రతీ గ్రూప్లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్కు అర్హత సాధిస్తాయి. గ్రూప్-1 టాపర్, గ్రూప్-2 రన్నరప్తో తొలి సెమీఫైనల్, గ్రూప్-2 టాపర్, గ్రూప్-1 రన్నరప్తో రెండో సెమీఫైనల్ మ్యాచ్ ఆడుతోంది. అయితే ఈ సూపర్-8 మ్యాచ్లకు వెస్టిండీస్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ సూపర్ మ్యాచ్లకు వర్షం ముప్పు ఉంది.

పొంచి ఉన్న వర్షం ముప్పు..
ఇప్పటికే ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్ మ్యాచ్కు వర్షం అంతరాయం కలిగించగా.. డక్ వర్త్ లూయిస్ పద్దతిన ఆసీస్ను విజేతగా ప్రకటించారు. రూల్స్ ప్రకారం మ్యాచ్ సమయంలో వర్షం లేదా ప్రతికూల వాతావరణం ఏర్పడితే, ఫలితాన్ని నిర్ణయించడానికి కనీసం 5 ఓవర్ల మ్యాచ్ అయినా జరిగేలా చూస్తారు. మ్యాచ్ టై అయితే సూపర్ ఓవర్ పెడతారు. కటాఫ్ సమయంలో ఫలితం తేలే వరకు సూపర్ ఓవర్ ఆడిస్తారు.
అదేవిధంగా మొదటి సెమీ-ఫైనల్, ఫైనల్కు రిజర్వ్ డే ఉండగా.. రెండో సెమీ-ఫైనల్కు మాత్రం రిజర్వ్ డే లేదు. ఫైనల్, రెండో సెమీ-ఫైనల్ మధ్య కేవలం ఒక రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో రిజర్వ్ డే పెట్టలేదు. కానీ, ఆ రోజు సెమీస్ ఆడటానికి అదనపు సమయం కేటాయించారు.

250 నిమిషాల అదనపు సమయం..
ప్రతి సెమీ-ఫైనల్ మ్యాచ్కు 250 నిమిషాల (4 గంటల 10 నిమిషాలు) అదనపు సమయం కేటాయించారు. 26వ తేదీన తొలి సెమీఫైనల్ జరగనుంది, వర్షం కారణంగా మ్యాచ్ జరగకపోతే ఆ రోజు 60 నిమిషాల అదనపు సమయం ఉంటుంది. ఈ సమయంలోపు కనీసం 5 ఓవర్ల మ్యాచ్ను అయిన నిర్వహించేందుకు ప్రయత్నిస్తారు.
ఒకవేళ అప్పటికీ మ్యాచ్ జరగకపోతే మరుసటి రోజు మ్యాచ్ జరుగుతుంది. రిజర్వ్ డేకు 190 నిమిషాల సమయం అందుబాటులో ఉంటుంది. అమెరికాలో స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. 27న రెండో సెమీఫైనల్ జరగనుంది. అయితే, వర్షం కారణంగా మ్యాచ్కు అంతరాయం ఏర్పడితే ఆ రోజు అదనంగా 250 నిమిషాల సమయం కేటాయించారు. కానీ మరుసటి రోజు మ్యాచ్ నిర్వహించేందుకు రిజర్వ్ డే ఇవ్వలేదు.

ఫైనల్ రద్దయితే..?
ఫైనల్ మ్యాచ్ జూన్ 29న జరుగుతుంది. జూన్ 30 రిజర్వ్ డేగా నిర్ణయించారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ మ్యాచ్ 190 నిమిషాల్లో ముగియాలి. తొలి సెమీఫైనల్, ఫైనల్లో 10 ఓవర్లు మాత్రమే ఆట జరిగి, వర్షం కారణంగా మ్యాచ్ ఆగిపోతే మళ్లీ రిజర్వ్ డేలో కొత్త మ్యాచ్ జరగదు. మ్యాచ్ ఆగిపోయిన ఓవర్ నుంచి ఆట తిరిగి ప్రారంభిస్తారు.
ఒకవేళ సెమీ-ఫైనల్కు వాతావరణం అడ్డంకిగా మారితే, సెకండ్ రౌండ్ గ్రూపు దశలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు ఫైనల్కు అర్హత సాధిస్తుంది. ఫైనల్లో మ్యాచ్కు అంతరాయం ఏర్పడితే మాత్రం ఇరు జట్లను విజేతలను ప్రకటిస్తారు.

## ఇది ఫస్ట్ అవార్డ్.. నేను ఎవ్వరికి ఇవ్వను




టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా మరో అద్భుత విజయాన్ని అందుకుంది. అఫ్గానిస్థాన్తో గురువారం జరిగిన గ్రూప్-1 సూపర్-8 మ్యాచ్లో సమష్టిగా రాణించిన టీమిండియా 43 పరుగుల తేడాతో గెలుపొందింది. వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అసాధారణ బ్యాటింగ్తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు.
హాఫ్ సెంచరీతో సత్తా చాటిన సూర్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ టోర్నీలో ఓ భారత బ్యాటర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోవడం ఇదే తొలిసారి. ఈ క్రమంలోనే సూర్యకుమార్ యాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.
అఫ్గాన్పై భారత బౌలర్లు కూడా అద్భుత ప్రదర్శన చేశారని చెప్పిన సూర్య.. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకునేందుకు వారిలో ఒకరు అర్హులని అభిప్రాయపడ్డాడు. అయితే తన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును మాత్రం ఇచ్చేది లేదని స్పష్టం చేశాడు. ఇది తమ బ్యాటర్లకు దక్కిన తొలి అవార్డ్ అని చెప్పుకొచ్చాడు. సూర్య వ్యాఖ్యలతో అక్కడ నవ్వులు పూసాయి.
'నా ఇన్నింగ్స్ వెనుక ఎంతో కష్టం, నిరంతర సాధన ఉంది. గత కొన్ని రోజులుగా నేను పడ్డ కష్టానికి దక్కని ఫలితం ఈ ఇన్నింగ్స్. ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ను ఎవరికీ ఇవ్వాలనుకోవడం లేదు. ఈ టోర్నీలో మా బ్యాటర్లు గెలుచుకున్న తొలి అవార్డ్ ఇది. రషీద్ ఖాన్ బౌలింగ్ ఆడటం చాలా కష్టం. ప్రపంచంలోనే అతను అత్యుత్తమ స్పిన్నర్. అందుకే అతని బౌలింగ్లో నేను క్రమశిక్షణగా బ్యాటింగ్ చేశాను. ఇక్కడ పిచ్ కండిషన్స్కు తగ్గట్లు ఆడాల్సిన అవసరం ఉంటుంది. హార్దిక్ పాండ్యా క్రీజులోకి వచ్చినప్పుడు ఒకే ఇంటెంట్తో బ్యాటింగ్ కొనసాగిద్దామని చెప్పాను. వికెట్ స్లోగా మారవచ్చని, బాల్ రివర్స్ స్వింగ్ అవుతుందని తెలిపాను. ఈ పరిస్థితుల్లో ఒకే ఇంటెంట్తో బ్యాటింగ్ చేయడం శ్రేయస్కారమని సూచించాను.'అని సూర్య చెప్పుకొచ్చాడు.
ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 181 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. హార్దిక్ పాండ్యా(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 32) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అఫ్గాన్ బౌలర్లలో ఫజలక్ ఫరూఖీ(3/33), రషీద్ ఖాన్(3/26) మూడేసి వికెట్లు తీయగా.. నవీన్ ఉల్ హక్కు ఓ వికెట్ దక్కింది.
అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 134 పరుగులకు కుప్పకూలింది. అజ్మతుల్లా ఒమర్జాయ్(20 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్తో 26) టాప్ స్కోరర్గా నిలిచారు. జస్ప్రీత్ బుమ్రా(3/7), అర్ష్దీప్ సింగ్(3/36) అఫ్గాన్ పతనాన్ని శాసించారు.

**సూర్య రషీద్ ఖాన్ డిష్యూం డిష్యూం**
టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్ మధ్య జరిగిన సూపర్-8 మ్యాచ్లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. టీమిండియా స్టార్ బ్యాటర్, మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్, అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ మధ్య ఫన్నీ ఫైట్ జరిగింది. సూర్యకుమార్ యాదవ్ స్వీప్ షాట్స్కు విసిగిపోయిన రషీద్ ఖాన్.. సూర్య దగ్గరకు వెళ్లి ఆ షాట్స్ ఆడవద్దని హెచ్చరించాడు. స్వీప్ షాట్స్ ఆడితే బాగుండదని చెప్పాడు. దానికి సూర్య 'నీ మాట వినేది ఏందిరా..?'అన్నట్లు బదులిచ్చాడు. రషీద్ వార్నింగ్ తర్వాత సూర్య స్వీప్ షాట్స్తోనే రెండు బౌండరీలు, ఓ సిక్స్ బాదాడు.
ఇందుకు సంబంధించిన వీడియోను ఐసీసీ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ ఘటనకు సంబంధించి కామెంటేటర్ రవిశాస్త్రి చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. స్వీప్ షాట్స్ ఆడవద్దని రషీద్ ఖాన్.. సూర్యని కోరాడని చెప్పిన రవి శాస్త్రి.. అందులో తన తప్పులేదని సూర్య బదులిచ్చాడని తెలిపాడు.

## హిట్ వికెట్, రనౌట్.. కానీ నాటౌట్ ఇచ్చిన అంపైర్!

ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న టీ20 బ్లాస్ట్ క్రికెట్ టోర్నీలో విచిత్రకర ఘటన చోటు చేసుకుంది. ఈ టోర్నీలో బ్యాటర్ హిట్ వికెట్ కావడంతో పాటు రనౌట్ అయినా అంపైర్ నాటౌట్గా ప్రకటించాడు. దాంతో క్రికెటర్లతో పాటు అభిమానులు కూడా గందరగోళానికి గురయ్యారు. అంపైర్ ఘోర తప్పిదం చేశాడని భావించారు. కానీ అంపైర్ మాత్రం నిబంధనల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశాడు. మెరిలిన్ క్రికెట్ బోర్డు(ఎంసీసీ) 31.7 రూల్ ప్రకారం బ్యాట్స్మన్ను నాటౌట్గా ప్రకటించానని వివరణ ఇచ్చాడు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.

అసలేం జరిగిందంటే..?
ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న విటాలిటీ బ్లాస్ట్ టీ20 టోర్నీలో యార్షైర్, లాంక్షైర్ జట్ల మధ్య శుక్రవారం మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్లో యార్షైర్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన పాకిస్థాన్ బ్యాటర్ షాన్ మసూద్.. లాంక్షైర్ బౌలర్ బ్లాథర్విక్ వేసిన 15వ ఓవర్లో హిట్ వికెట్ అయ్యాడు. భారీ షాట్ ఆడే క్రమంలో అదుపు తప్పిన షాన్ మసూద్ కాలితో వికెట్లను తాకాడు. దాంతో బెయిల్స్ కిందపడ్డాయి.
షాన్ మసూద్ కూడా ఔటయ్యానని భావించాడు. కానీ అదే సమయంలో అంపైర్ నోబాల్గా గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. నాన్ స్ట్రైకర్గా ఉన్న జోరూట్ రన్ కోసం వచ్చాడు. కానీ హిట్ వికెట్ అయ్యానని భావించిన షాన్ మసూద్ పరుగెత్తలేదు. అప్పటికే బంతిని అందుకున్న ఫీల్డర్లు వికెట్లను గిరాటేశారు. దాంతో మసూద్ ఔట్ అయ్యాడని అంతా భావించారు. కానీ అంపైర్ మాత్రం నాటౌట్ ఇచ్చి అసలు ట్విస్ట్ ఇచ్చాడు.

ఐసీసీ రూల్స్ ఏం చెబుతున్నాయి..?
ఎంసీసీ రూల్ 31.7 ప్రకారం.. బ్యాటర్ ఔట్ అయినట్లు భావించి.. పరుగు కోసం ప్రయత్నించకుండా రనౌటయ్యాడని అంపైర్ భావిస్తే నాటౌట్ ఇవ్వవచ్చు. మసూద్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించడంతో అంపైర్ సంతృప్తి చెందాడు. దాంతోనే నాటౌట్గా ప్రకటించాడు. బౌలర్ వేసిన బంతి నోబాల్ కావడంతో హిట్ వికెట్ కాకుండా తప్పించుకున్న మసూద్... అంపైర్ నిర్ణయంతో రనౌట్ అయినా.. నాటౌట్గా నిలిచాడు. అయితే ఈ అవకాశాన్ని షాన్ మసూద్ అందివుచ్చుకోలేకపోయాడు. మరో మూడు పరుగుల వ్యవధిలోనే ఔటయ్యాడు. ఈ మ్యాచ్లో యార్షైర్ జట్టు 7 పరుగుల తేడాతో విజయం సాధించింది.




## అది నీ క్యాచ్ రా అయ్యా.. రిషభ్ పంత్ను మందలించిన రోహిత్!




టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా భారత్ వర్సెస్ అఫ్గానిస్థాన్ మధ్య జరిగిన సూపర్-8 మ్యాచ్లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, వికెట్ కీపర్ రిషభ్ పంత్ మధ్య సరదా సంభాషణ జరిగింది. ఓ క్యాచ్ విషయంలో పంత్ను రోహిత్ శర్మ మందలించాడు.
కుల్దీప్ యాదవ్ వేసిన 11వ ఓవర్లో ఈ ఘటన చోటు చేసుకుంది. అఫ్గాన్ ప్లేయర్ గుల్బాదిన్ నైబ్ భారీ షాట్ కొట్టేందుకు ప్రయత్నించాడు. కానీ మిస్ టైమ్ అయిన బంతి గాల్లోకి లేవడంతో వికెట్ కీపర్ రిషభ్ పంత్ పరుగెత్తుకుంటూ వచ్చి క్యాచ్ను అందుకున్నాడు. ఆ సమయంలో పక్కనే ఉన్న రోహిత్ను క్యాచ్కు ప్రయత్నించవద్దని అరిచాడు.
దాంతో రోహిత్'అది నీ క్యాచేరా అయ్యా'అని మందలించాడు. ఈ వ్యాఖ్యలు స్టంప్ మైక్లో వినిపించాయి. క్యాచ్ పట్టిన అనంతరం పంత్.. రోహిత్ శర్మను హగ్ చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది.
ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 181 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(28 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. హార్దిక్ పాండ్యా(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 32) కీలక ఇన్నింగ్స్ ఆడాడు.
అఫ్గాన్ బౌలర్లలో ఫజలక్ ఫరూఖీ(3/33), రషీద్ ఖాన్(3/26) మూడేసి వికెట్లు తీయగా.. నవీన్ ఉల్ హక్కు ఓ వికెట్ దక్కింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 134 పరుగులకు కుప్పకూలింది. అజ్మతుల్లా ఒమర్జాయ్(20 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్తో 26) టాప్ స్కోరర్గా నిలిచారు. జస్ప్రీత్ బుమ్రా(3/7), అర్ష్దీప్ సింగ్(3/36) అఫ్గాన్ పతనాన్ని శాసించారు.

## టీమిండియా హెడ్ కోచ్గా వీవీఎస్ లక్ష్మణ్!




జింబాబ్వే పర్యటనకు వెళ్లనున్న భారత జట్టుకు నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్సీఏ) డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ హెడ్ కోచ్గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. లక్ష్మణ్తో పాటు అతని సపోర్ట్ స్టాఫ్ కూడా టీమిండియాతో జింబాబ్వే పర్యటనకు వెళ్లనున్నట్లు సమాచారం.
టీ20 ప్రపంచకప్ 2024 ముగిసిన వెంటనే టీమిండియా జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. జూలై 6 నుంచి 14 వరకు కొనసాగనున్న ఈ పర్యటనలో టీమిండియా ఆతిథ్య జింబాబ్వేతో 5 టీ20ల సిరీస్ ఆడనుంది. అయితే ఈ పర్యటనకు టీ20 ప్రపంచకప్ ఆడే సీనియర్ ఆటగాళ్లంతా దూరంగా ఉండనున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, అర్ష్దీప్ సింగ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్లకు ఈ పర్యటన నుంచి విశ్రాంతి కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో కుర్రాళ్లకు అవకాశం దక్కనుంది. ముఖ్యంగా ఐపీఎల్లో సత్తా చాటిన ఆటగాళ్లతో కూడిన యువ జట్టును జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేయాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐపీఎల్ 2024 సీజన్లో మెరుగైన ప్రదర్శన చేసిన నితీష్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, మయాంక్ యాదవ్, హర్షిత్ రాణా, విజయ్కుమార్ వైశాఖ్, యశ్ దయాల్లకు టీమిండియా పిలుపు వచ్చినట్లు సమాచారం.
బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్సీఏ)కు రావాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుత టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవి కాలం టీ20 ప్రపంచకప్ 2024తో ముగియన్న విషయం తెలిసిందే. ఇప్పటికే కొత్త కోచ్ ఎంపిక ప్రక్రియను చేపట్టిన బీసీసీఐ.. టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ను ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. కొత్త కోచ్గా గంభీర్ ఎంపికైనా.. అతను జింబాబ్వే పర్యటనకు వెళ్లేందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. శ్రీలంక పర్యటనతోనే అతను హెడ్ కోచ్గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. వీవీఎస్ లక్ష్మణ్ అతని సపోర్ట్ స్టాఫ్.. జింబాబ్వే పర్యటనకు వెళ్లే అవకాశం ఉందని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు. రాహుల్ ద్రవిడ్ విశ్రాంతి తీసుకున్న సమయంలో లక్ష్మణ్, అతని సిబ్బందే టీమిండియాను పర్యవేక్షించారని, మరోసారి వారే ఈ బాధ్యతను చేపట్టనున్నారని సదరు అధికారి వెల్లడించాడు

## హ్యాట్రిక్ వికెట్ తీసిన కమిన్స్

ఆస్ట్రేలియా పేసర్, సన్రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ చరిత్ర సృష్టించాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా బంగ్లాదేశ్తో శుక్రవారం ఉదయం జరిగిన సూపర్-8 మ్యాచ్లో హ్యాట్రిక్ వికెట్ సాధించాడు. కమిన్స్ సూపర్ బౌలింగ్కు బంగ్లాదేశ్ బ్యాటర్లు మహ్మదుల్లా, మెహ్దీ హసన్, టౌహిడ్ హ్రిదయ్ వరుసగా పెవిలియన్ చేరారు. వివియన్ రిచర్డ్స్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్లో టాస్ ఓడిన బంగ్లాదేశ్ బ్యాటింగ్కు దిగగా.. కమిన్స్ నిప్పులు చెరిగాడు. 18వ ఓవర్ చివరి రెండు బంతులకు మహ్మదుల్లా(2), మెహ్దీ హసన్ను ఔట్ చేసిన కమిన్స్.. చివరి ఓవర్ తొలి బంతికి టౌహిడ్ హ్రిదయ్(4)ను పెవిలియన్ చేర్చాడు. మహ్మదుల్లాను క్లీన్ బౌల్డ్ చేసిన కమిన్స్, మెహ్దీ హసన్, టౌహిడ్ హ్రిదయ్లను క్యాచ్ ఔట్ చేశాడు. ప్రస్తుతం కమిన్స్ హ్యాట్రిక్కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో హ్యాట్రిక్ వికెట్ తీసిన రెండో ఆస్ట్రేలియా బౌలర్గా కమిన్స్ అరుదైన ఫీట్ సాధించాడు. ఓవరాల్గా ఈ ఘనతను అందుకున్న ఏడో బౌలర్గా నిలిచాడు. ఆసీస్ తరఫున బ్రెట్ లీ.. 2007 టీ20 ప్రపంచకప్లో హ్యాట్రిక్ వికెట్ తీసాడు.

## రోహిత్ బలహీనత కాదు

### దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ తీరుపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ బ్యాటింగ్ టెక్నిక్లో ఎలాంటి లోపం లేదని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా అఫ్గానిస్థాన్తో గురువారం జరిగిన మ్యాచ్లో రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు.
కేవలం 8 పరుగులే చేసి చెత్త షాట్తో పెవిలియన్ చేరాడు. తొలి ఓవర్ నుంచే అసౌకర్యంగా బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ.. ఆఫ్ సైడ్ పడిన బంతిని లెగ్ సైడ్ ఆడబోయి క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. ఇలా పదే పదే రాంగ్ షాట్స్తో ఔటవ్వడంపై రోహిత్ శర్మను పలువురు మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు.
అయితే సునీల్ గవాస్కర్ మాత్రం రోహిత్ శర్మను వెనుకేసుకొచ్చాడు. 'రోహిత్ శర్మ ఎంతో అనుభవం కలిగిన బ్యాటర్. ఎలా ఆడాలనేది అతనికి తెలుసు. రోహిత్ శర్మ బ్యాటింగ్ శైలిని మార్చుకోవాలని చెప్పడం సరికాదు. ఏ బ్యాటర్ అయినా బౌలర్ను బట్టి ఆడుతారు. కొన్నిసార్లు దూకుడుగా వెళ్లినా వికెట్ ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటుంది.
ఆఫ్సైడ్ వేసిన బంతి లెగ్ సైడ్ ఆడుతున్నాడంటే కారణం ఉండొచ్చు. రోహిత్ శర్మ పరిమిత ఓవర్ల క్రికెట్లో టన్నుల కొద్దీ పరుగులు చేశాడు. ఏదొక సమయంలో బ్యాటర్ ఔట్ కావాల్సిందే. అలాగని ఆఫ్స్టంప్ బయట వేసిన బంతిని ఆడే క్రమంలో పెవిలియన్కు చేరితే దానికి బలహీనతగా భావించనక్కర్లేదు. అంతర్జాతీయ క్రికెట్లో 15 వేల పరుగులు చేసి.. 30 లేదా 40 సార్లు ఆఫ్స్టంప్ బంతులను ఆడుతూ ఔటైనా సరే ఆందోళన అవసరం లేదు.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు.
లెఫ్టార్మ్ పేసర్ బౌలింగ్లో రోహిత్ శర్మ ఇబ్బంది పడుతున్నాడు. ఈ ఏడాది టీ20ల్లో 19 ఇన్నింగ్స్లు ఆడిన రోహిత్ శర్మ 8 సార్లు లెఫ్టార్మ్ పేసర్లకే ఔటయ్యాడు. మొత్తం 98 బంతులు ఎదుర్కొని 128 పరుగులే చేశాడు.

సూర్య cinema@suryaa.com
విజయవాడ
శనివారం
22 జూన్ 2024

సూర్య సినిమా

# ఐశ్వర్య అర్జున్, ఉమాపతిల రిసెప్షన్

యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్, ఉమాపతిల వివాహం రీసెంట్ గా జరిగిన సంగతి విషయం అందరికీ తెలిసిందే. కాగా జూన్ 14న చెన్నై లీలా ప్యాలెస్ లో సినీ, రాజకీయ అతిరథ మహారథుల సమక్షంలో ఐశ్వర్య అర్జున్ దంపతుల రిసెప్షన్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తమిళనాడు సీఎం స్టాలిన్, హీరో రజనీకాంత్,



ఉపేంద్ర, డైరెక్టర్ శంకర్, ప్రభుదేవా, డైరెక్టర్ లోకేష్ కనక రాజ్, సత్యరాజ్ ,కుష్బూ, విజయ్ సేతు పతి, హీరో శివ కార్తికేయన్, తమిళనాడు బిజెపి అధ్యక్షులు అన్నామలై, స్నేహ రోజా, తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# ఎవోల కి ఎ సర్టిఫికెట్




ఈ మధ్య కాలంలో చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా కంటెంట్ కొత్తగా ఉండి, ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటే నెత్తిన పెట్టేసుకుంటున్నారు. అందుకే దర్శక నిర్మాతలు కూడా కొత్తదనం ఉండేలా సినిమాలు ప్లాన్ చేసుకుంటున్నారు. ఇక ఈ క్రమమంలోనే ఒక ఆసక్తికరమైన సినిమా నుంచి ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. సూర్య శ్రీనివాస్, శివ బొడ్డు రాజు హీరోలుగా జెనిఫర్ ఇమ్మానుయేల్ హీరోయిన్లుగా నటించిన సినిమా ఎవోల్. లవ్ ని రివర్లో చూస్తే ఎవోల్ అని ఈ సినిమా కూడా ఒక రివర్స్ లవ్ స్టోరీగా మన ముందుకు రాబోతుందని వెల్లడించారు ప్రొడ్యూ సర్ డైరెక్టర్ రామ్ యోగి వెలగపూడి. రిలీజ్ అయిన ట్రైలర్ కి మంచి స్పందన లభిస్తోంది.

# పద్మవ్యూహంలో చక్రధారి ప్రీ రిలీజ్

వీసీ క్రియేషన్స్ బ్యానర్ పై కే. ఓ. రామరాజు నిర్మాతగా, సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం పద్మహ్యూహంలో చక్రధారి. ప్రవీణ్ రాజ్‌కుమార్ హీరోగా, శశికా టిక్కూ, అషురెడ్డి హీరోయిన్స్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రం తాజాగా ప్రీ రిలీజ్ వేడుక జరుపుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటిలో ప్రముఖులు, ముఖ్య అతిథిలు మధ్య చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ



రిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో మూవీ కాస్ట్ అండ్ క్రూతో పాటు జబర్దస్త్ నటీనటులు వినోదిని, పంచు ప్రసాద్, నాగిరెడ్డి, ఫణి, ఉప్పల్ బాలు, శాన్వి, సత్తి, రేలారే రేలా గోపాల్ పాలుపంచుకున్నారు. వీరితో పాటు రాయచోటిలో ఉన్న ప్రముఖ డాక్టర్లు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. పాటలు, ఫన్నీ స్కిట్స్‌తో వేడుకకు వచ్చిన విశేష ప్రేక్షకులు కేరింతలతో వేడుక ఆద్యంతం ఉరూతలూగింది.

# ‘పొట్టేల్’ నుంచి “బుజ్జి మేక”

సాహిత్ మోతూ?రి డైరెక్ట్ చేస్తున్న'పొట్టేల్' రూరల్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఫ్రెష్ అండ్ హానెస్ట్ నొవల్ కాన్సెప్ట్ మూవీ. ఇప్పటివరకు విడుదలైన కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింతగా పెంచింది. పల్లెటూరి వాతావరణంలో జరిగే సినిమాల్లో ఎమోషన్స్ పండితే అద్భుతాలు సృష్టిస్తాయి. ఈ సినిమాలోని మొదటి 3 పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ గా అలరిస్తున్నాయి. ఇప్పుడు మేకర్స్ ఫోర్త్ సింగిల్‌ను విడుదల చేశారు.



“బుజ్జి మేక” సాంగ్ ఈ సినిమా ఎసెన్స్ ని ప్రజెంట్ చేసే పవర్ ఫుల్ ట్రాక్. శేఖర్ చంద్ర పవర్ ఫుల్ కంపోజిషన్, కాసర్ల శ్యామ్ అందించిన ఎమోషనల్ లిరిక్స్ తో ఈ పాట మోస్ట్ హెూటింగ్ గా ఆకట్టుకుంది. కాల భైరవ వోకల్స్ పాటకు ప్రాణం పోసాయి. ఎమోషన్ ని మరో స్థాయికి తీసుకెళ్ళాయి. పాటలోని విజువల్స్ చాలా నేచురల్‌గా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ బెస్ట్ వర్క్ అందిం చడంతో ‘బుజ్జి మేక’ హార్ట్ టచ్చింగ్ సాంగ్‌గా అలరిచింది. పొట్టెల్ దర్శకుడిగా సాహిత్ మోతూ?రికి మూడో చిత్రం. ఇందులో యువ చంద్ర కృష్ణతో పాటు అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ పోషిస్తున్నారు.
నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగే నిర్మాతలు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ మోనిష్ భూపతి రాజు, ఎడిటింగ్ కార్తీక శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్షన్ నార్ని శ్రీనివాస్. త్వరలోనే ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# పీరియాడిక్ హై యాక్షన్ డ్రామాతో సాయి దుర్గ తేజ్

విరూపాక్ష, బ్రో వంటి బ్లాక్ బస్టర్ విజయాల తరు వాత సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ఇటీవల ప్రారంభమైంది. విరూ పాక్ష, బ్రో చిత్రాలతో 100 కోట్ల క్లబ్‌లో చేరిన కథానా యకుడు సాయి దుర్గ తేజ్ ఈ సారి మరింత ఉత్సా హంతో, అత్యంత ప్రతిష్టాత్మకమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను నిర్మాతలు శుక్రవారం విడుదల చేశారు. ల్యాండ్ మైన్‌లతో చుట్టుముట్టబడిన ఎడారి భూమిలో పచ్చని చెట్టుతో ఉన్న పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ పోస్టర్ చూస్తుంటే ఓ యూనివర్శల్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రం రూపొందుతుతన్నట్లు కనిపిస్తుంది. నిర్మాతలు మాట్లాడుతూ ‘ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌తో, భారీ బడ్జెట్‌తో రూపొందుతుంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హీరో సాయి దుర్గ తేజ్ పాత్ర చాలా శక్తివంతంగా వుంటుంది. ఈ చిత్రం కోసమే నిర్మించిన ఓ భారీ సెట్‌తో ప్రస్తుతం ఈ చిత్రం తొలిషెడ్యూల్ జరుగుతోంది. ఈ చిత్రానికి సం బంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలియ జేస్తాం’ అన్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా ఎస్‌డీటీ 18 రూపొందుతోంది.



# ‘శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్’ టైటిల్ సాంగ్




వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో రైటర్ మోహన్ దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ ‘శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్’. శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్ పై లాస్య రెడ్డి సమర్పణలో వెన్నపూస రమణ రెడ్డి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.
తాజాగా మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేశారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ ఈ సినిమా ఫస్ట్ సింగిల్ ‘మా ఊరు శ్రీకాకుళం’ టైటిల్ సాంగ్ ని లాంచ్ చేశారు. సునీల్ కశ్యప్ ఈ సాంగ్ క్యాచి అండ్ టచ్చింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. శ్రీకాకుళం గురించి సరస్వతీ పుత్ర రామ జోగయ్య శాస్త్రి రాసిన లిరిక్స్ అద్భుతంగా ఆకట్టుకున్నాయి. మంగ్లీ ఎనర్జిటిక్ వోకల్స్ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. విజువల్స్ సూపర్బ్‌గా వున్నాయి.
సాంగ్ లాంచింగ్ సందర్భంగా డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ.. ‘శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్’ టైటిల్ సాంగ్ లాంచ్ చేయడం చాలా అనందంగా వుంది. టైటిల్ చాలా ఫన్నీగా వుంది. మోహన్ నాకు రైటర్ గా ఉన్నప్పటి నుంచి పరిచయం. చాలా మంచి రైటర్. సాంగ్ చూశాను. మంగ్లీ అద్భుతంగా పాడింది. విజువల్స్ కూడా చాలా బావున్నాయి. వెన్నెల కిషోర్ గారి నుంచి ఒక డిఫరెంట్ సినిమా ఎక్సపెక్ట్ చేస్తున్నాం. యూనిట్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్' తెలిపారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నారు. రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని సమకూరుస్తున్నారు.





# తీస్ మాస్ బ్యూటీ

15 ఏళ్ల క్రితం బోణీ సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ కృతి కర్బంద. ఇటీవలే ఈ అమ్మడు తన సినీ కెరీర్ 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమోషనల్ పోస్ట్‌ని షేర్ చేసింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడికి మంచి ఫాలో యింగ్ ఉండటంతో ఆ పోస్ట్ కాస్త వైరల్ అయ్యింది. తన జీవితంలో ఎక్కువ శాతం నటిగానే కొనసాగడం చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. బిజీ బిజీగా సినిమాలు చేయకున్నా కూడా తెలుగు, హిందీ ఇతర భాషల్లో క్రమం తప్పకుండా సినిమాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదాన్ని పంచడం చాలా సంతృప్తిని కలిగించిందని కూడా పేర్కొంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అయ్యాయి. 35 ఏళ్ల వయ సులో ఈ అమ్మడు ఇంకా కూడా 20 ఏళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే ఉందంటూ నిరూపించే విధంగా ఈ ఫోటోలు ఉన్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. విభిన్నమైన ఈ ఔట్ ఫిట్ లో పై బటన్ పెట్టి షర్ట్ మొత్తం కింది బటన్స్ వదిలేయడం ద్వారా భలే క్రేజీగా ఉందంటూ నెటిజన్స్ చర్చించుకుంటున్నారు. ఇలాంటి డిఫరెంట్ స్టైల్ ఔట్ ఫిట్ ను ధరించేందుకు, దాంతో మెప్పించేందుకు ఘట్స్ కావాలని, ఆ ఘట్స్ ఈ అమ్మడికే ఉన్నాయంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు లో రామ్ చరణ్ కి అక్క పాత్ర లో బ్రూస్ లీ సినిమాలో నటించింది. ఆ తర్వాత నుంచి పెద్దగా కనిపించలేదు.

# “తుఫాన్” సెకండ్ సింగిల్



హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ “తుఫాన్”. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌లో “తుఫాన్” సినిమాను రూపొం దిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. “తుఫాన్” సినిమాను త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురానున్నారు. ఈ రోజు “తుఫాన్” సెకండ్ సింగిల్ ‘వెతికా నేనే నా జాడే’ రిలీజ్ చేశారు. ‘వెతికా నేనే నా జాడే’ పాటకు భాష్యశ్రీ లిరిక్స్ అందిం చారు. మాష్మి నేహా పాడారు. హరి దఫూషియా సంగీతాన్ని అందించారు. ‘ వెతికా నేనే నా జాడే నిలిచి దారిలో..నా ఒళ్లే వెతికే నేడు కొత్త పేరునే, నాకు నేనై తప్పి పోయా గాలై సాగుతూ..కాలం కరిగిపోయే తీరం చేరుతూ' అంటూ ఆలోచింపజేసే లిరిక్స్ తో సాగుతుందీ పాట. “తుఫాన్” సినిమాకు ఈ పాట ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

# ఇకపై జోక్స్ లేవు

యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ నట వారసురాలిగా సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శృతి హాసన్. కెరీర్ ఆరంభంలో ఒడిదొడుకులు ఎదుర్కొన్న ముద్దుగుమ్మ శృతి హాసన్ సొంత ఇమేజ్ తో సక్సెస్ లను సొంతం చేసుకుని తెలుగు, హిందీ, తమిళ భాషల్లో హీరోయిన్ గా నటించి మెప్పించింది. ప్రస్తుత జనరేషన్ హీరోయిన్స్ లో మల్టీ టాలెంటెడ్ హీరోయిన్స్ అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. అందులో ముందు వరుసలో ఉంటుంది శృతి హాసన్. సింగర్ గా, మ్యూజిక్ డైరెక్టర్ గా, కాస్ట్యూమ్ డిజైనర్ గా ఇలా ఎన్నో విధాలుగా శృతి హాసన్ వర్క్ చేసిన విషయం తెల్సిందే. అసలు నీల్ ప్లానేంటి..? ఇటీవల ఒక మ్యూజిక్ ఆల్బమ్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చి అందరి దృష్టిని ఆకర్షించింది. సలార్ 2 షూటింగ్ కి రెడీ అవుతున్న శృతి హాసన్ ఒక భారీ యాక్షన్ వెబ్ సిరీస్ లో నటించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇక సోషల్ మీడియాలో రెగ్యులర్ గా శృతి హాసన్ ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటుంది. తాజాగా అభిమానులతో చిట్ చాట్ సందర్భంగా శృతి హాసన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఒక అభిమాని సౌత్ ఇండియన్ యాస లో ఏదైనా చెప్పండి అంటూ విజ్ఞప్తి చేయగా... ఈ రకమైన జాతి వివక్షను నేను అసలు సహించను. మమ్మలను ఇడ్లీ, సాంబర్, దోస అంటూ పిలస్తే ఊరుకునేది లేదు. మీరు మమ్మలను ఎప్పటికి అనుకరించలేరు. మమ్ములను అనుకరించడం మీకు సాధ్యం కాదు కనుక మాలాగా మీరు ఉండాలని ట్రై చేయకండి. ఎలా పడితే అలా పిలిస్తే జోక్ గా తీసుకోము, లైట్ అసలే తీసుకోము.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044